l. II

. 1

15th February, 1979.

(Thursday)

26 Magh, 1900 S. E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates

## OFFICIAL REPORT

## CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions | 1 |
| Short Notice Questions and Answers | 28 |
| Written Answers to Questions (Unstarred) | 41 |
| Point of Information: | |
| re: (i) Statement by the Revenue Minister about kist collections | 63 |
| re: (ii) Placing of records about D.K.W. College, Nellore | [illegible] |
| Papers Laid on the Table | 69 |
| Government Bills: | |
| (1) The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1979 | [illegible] |
| (2) The Andhra Pradesh Excise (Amendment) Bill, 1978 (withdrawn) | [illegible] |
| (3) [illegible] ment) Bill, 1978 [illegible] | [illegible] |
| (4) The Andhra Pradesh [illegible] | [illegible] |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

---

Sixth Day of the Third Session of the

Andhra Pradesh Legislative Assembly

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 15th February, 1979.

The House met at Half past Eight of the Clock.

(Mr. Speaker in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS

(Question No. 61 Postponed)

### Expenditure for Telephone Charges at Osmania General Hospital for the year 1977–78

62—

*2295-Z Q.–Sri N. Yethiraja Rao (Chennur):–Will the Minister for Health and Medical be pleased to state:

(a) the total expenditure for Telephone charges for the year 1977–78 at Osmania General Hospital at Hyderabad:

(b) whether the Legislators are permitted to use the Hospital phone when they are admitted in the Hospital: and

(c) if so, whether any permission from the R.M.O. or Superintendent is required for Legislators to use the Hospital phone for each call?

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్):...(రూ. 1.12. 668.02 పైసలు.

(బి) అవునండి. అత్యవసరమైన సందర్భంలో మాత్రమే టెలిఫోను చేయడానికి అనుమతించడం జరుగుతుంది.

(సి) వారు మాటిమాటికి టెలిఫోను చేయగోరినప్పుడు, డ్యూటీలో ఉన్న ఆర్.ఎం.ఓ.ను గాని, ఆసుపత్రి సూపరింటెండెంటును గాని సంప్రతించవలసిందిగా టెలిఫోను ఆపరేటర్లకు సూచన ఇవ్వబడినాయి.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎన్. యతిరాజారావు:— మాటి మాటికి అంటే ఏమిటి ?

శ్రీ ఎ. మదన్ మోహన్:— టెలిఫోన్ ఒకటే వున్నది కనుక ఎమర్జెన్సీ కేసెస్ ఉన్నప్పుడు వేరే యింటర్ మిటెంట్ కాల్స్ చేసినప్పుడు యివ్వవద్దు అని కాదు గాని ఆర్. ఎం.ఓ.కు యిన్ ఫారమ్ చేసి యివ్వమని. ఆ ప్రశ్న చూసిన తరువాత నాకు కూడ కొద్దిగా బాధ కలిగింది. గౌరవనీయ సభ్యులు అనవసరంగా టెలిఫోను చేయరు. అందుకొరకు ఎం.ఎల్ ఏ.లు, వేరే వి.ఐ.పిస్. చేసినప్పుడు డ్యూటి ఆఫీసరు, ఆర్.ఎం.ఓ. అనుమతి తీసుకోని టెలిఫోను ఆపరేటర్ యిచ్చే బదులు అటువంటి అనుమతి ఏమి లేకుండా యివ్వవలసిందిగా ఆర్డర్స్ వేస్తాను.

శ్రీ బి. ఆర్ముగం (వెపంజరి):— మంత్రిగారు చేసిన సూచన అన్ని హాస్పిటల్స్ కు వర్తింపచేస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్:— లోకల్ హాస్పటల్స్ కు అన్నిటికి వర్తింప చేసే విధంగా ఆర్డర్ వేస్తాను

## Eradication of Malaria

63—

*1353 Q.-Sri K.B. Chennamallappa (Rayadurg):—Will the Minister for Health & Medical be pleased to state:

(a) whether it is a fact that the Government of India is alloting certain amount to each of the State Government for eradication of Malaria:

(b) if so, the amount allotted to our State for the year 1976-77 and the amount spent during that year in Anantapur district; and

(c) the amount allotted for the year 1978-79 in Anantapur district?

శ్రీ ఎ. మదన్ మొహన్:—(ఏ) అవునండి.

(బి) 1976-77 సంవత్సరానికి మన రాష్ట్రానికి కేంద్ర ప్రణాళికా బడ్జెట క్రింద రూ. 84 19 లక్షలు కేటాయించబడింది

1976-77లో కేంద్ర ప్రణాళిక క్రింద అనంతపురం జిల్లాలో రూ. 6,98,961.94 పైసల మొత్తం ఖర్చు చేయబడింది.

(సి) 1978-79 సంవత్సరం మొదటి అర్ధ నెలలకు చేసిన బడ్జెటు కేటాయింపు ఈ క్రింది విధంగా ఉంది:

| | | |
|---|---|---|
| 1. కేంద్ర ప్రణాళిక | 1,58,200 | |
| 2. ప్రణాళికేతరం | 7,25,000 | వేతనాల్లో ఫ్రం ష్యూర్టనే. |
| 3. రాష్ట్ర ప్రణాళిక | 1,17,200 | |

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట్) — మంత్రిగారి సమాధానం వెంబడే ఒక నోట్ కూడ యిచ్చారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలోను ఏజెన్సీ, నాన్ ఏజెన్సీ ఏరియాలతో సహా దోమలు విపరీతంగా పెచ్చుపెరిగి వున్నది. మలేరియా ప్రతి కుటుంబానికి సోకి ఉంటుంది. ఈ విషయంలో నిర్దుష్టమైన చర్యలు ఏమి తీసుకుంటున్నారు ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ — పోయిన నెల 28, 29 తేదీలలో లేక 29, 30 తేదీలలో సదరన్ హెల్త్ మినిష్టర్స్ కాన్ఫరెన్స్ త్రివేంద్రంలో కేంద్రమంత్రి ఆదేశానుసారం నిర్ణయించబడింది. హెల్తు పోర్ట్‌పోలియో మారడం ద్వారా ఆఖరి నిముషంలో పోస్ట్‌పోన్ చేశారు. త్వరలోనే పెడతామని అక్కడ నుంచి వారు చెప్పడం జరిగింది. ఇది కేంద్రానికి సంబంధించి కూడ వున్నది అంతకు ముందే కర్ణాటక హెల్తు మినిష్టర్, తమిళనాడు హెల్తు మినిష్టర్‌తో చర్చలు జరిపారు. ఇది నేషనల్ ప్రోగ్రామ్. వారు పైసలు యివ్వనిదే టేకప్ చేయడం సాధ్యం కాదు.

We have discussed with the Health Ministers of Karnataka and Tamilnadu, It is a National programme,

అంతమటుకు చెప్పగలుగుతాము. పూర్తిగా నిర్మూలనం అయిపోయిందనే సంతృప్తిలేదు. గౌరవ సభ్యులకు ఎంత ఆవేదన వున్నదో నాకు ప్రభుత్వానికి అంతే ఆవేదన వున్నదని చెప్పక తప్పదు.

Sri P. Subbaiah :- The spray with insecticides will reduce the life span of Anopheline Mosquitoes and they will not be able to transmit malaria,

అంటున్నారు గాని redoubled energy చాల పెద్ద ఎత్తున మలేరియా సోకి వున్నది. వీరి మందులోనే డిఫెక్టు వున్నది. అందుచేత దానికి సంబంధించిన చర్యలు తీసుకుంటారా ? హరిజన, పేద పేటలలో చాల పెద్ద ఎత్తున దోమలు ఉన్నాయి. అక్కడ ఎక్కువ హై పవర్ డి. డి. టి. కొట్టించే దానికి మంత్రి వర్యులు చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— మలేరియా స్ప్రెడ్ అవుతున్నదనే మాట వాస్తవం కాదు. దోమలు స్ప్రెడ్ అవుతున్నాయనే మాట వాస్తవం. లైఫ్ స్పాన్ తగ్గించడంలో ఉద్దేశ్యం డిఎనర్జి అయిపోయి,

it will not have he enough potentiality to carry the malaria,
దోమలు చేసుకున్నాయి అని చెప్పడం లేదు Anopheline

Mosquitoes అయితే మలేరియా స్ప్రెడ్ చేయదు. ఫైలేరియా కారీ చేస్తుంది. శ్రీకాకుళంలో ఉన్నది. ఎక్కడెక్కడ మలేరియా స్ప్రెడ్ అవుతున్నదో అక్కడ సర్వే యూనిట్స్ పెట్టి కాన్‌సెన్‌ట్రేటు చేయడం జరుగుతున్నది. పేదలు అక్కడ ఉండే వాతావరణంలో మలేరియా ఎక్కువ స్ప్రెడ్ అయ్యే విషయంలో పూల సుబ్బయ్యగారితో ఏకీభవిస్తున్నాను. వారికి పేదలు అంటే ఎంత గౌరవం అభిమానం ఉన్నదో నాకు అంతే వున్నది. డి. డి టి. కూడ రెసిస్టెన్స్ పెరిగింది. వాతావరణంలో పొల్యూషన్ పెరిగి దోమలు చావడం లేదు. ఇంటర్‌నేషనల్‌గా ఈ సబ్జక్టు టేకప్ చేయవలసి వున్నది. వరల్డు ఆర్గనైజేషన్ కూడ ఈ విషయం చూస్తున్నారు. క్రొత్తగా కనిపెట్టాలని రిసర్చి జరుగుతున్నది. అంతవరకు ఉన్న వాటితో శ్రద్ధ తీసుకోక తప్పదు.

శ్రీ ఖాట్రం శ్రీరామమూర్తి (పరవాడ) :—అధ్యక్షా, పేదలపట్ల ప్రేమ పంచడం కాదు, వారికి మందులు పెంచి, జబ్బు రాకుండా చేయాలి. అంతేగాని ఆయన గౌరవాన్ని, ప్రేమను ప్రదర్శిస్తే ఏమిటి ప్రయోజనం ? దోమలు పెరుగుతున్నాయి అని చెబుతుంటే కర్ణాటక మంత్రితో మాట్లాడాము, ఢిల్లీలో మాట్లాడాము అంటారేమిటి? దీనికి సంబంధించి ఏమి చేస్తున్నారో చెప్పవలసిందిగా నేను కోరుతున్నాను

శ్రీ ఎ. మదన్ మోహన్ :—చేసిన ఏర్పాట్లు ఏమిటో మీ ముందు వున్నది. అదనంగా ఏమి చేయాలన్నా కేంద్రం సహాయం లేనిదే చేయడానికి వీలు కాదు. కేంద్రం దృష్టికి తీసుకురావడం కొరకు సదరన్ హెల్త్ మినిష్టర్సు కాన్ఫరెన్సులో అందరం కలిసికట్టుగా మాట్లాడుకోవడం జరిగింది.

8-40 a.m శ్రీ ఖాట్రం శ్రీరామమూర్తి :—ఇక్కడ నుంచి ఏమిచేయడానికి ఇవాళ ఇక్కడ వారికి వున్న బలం చాలదా ? దోమలదగ్గర మీ బలం సరిపోవడం లేదా? దోమల గురించి ఆరోగ్యశాఖా మంత్రులందరూ అఖిలభారతస్థాయిలో సమావేశం కాబోతున్నామంటున్నారు, ఇందులో అంతర్జాతీయ సమావేశం ప్రసక్తి కూడా తీసుకువస్తున్నారు. కాబట్టి, దోమల సమస్యను జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పరిశీలించే సందర్భంలో ఈగల సమస్య కూడా పరిశీలిస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—నేను దీనిని జాతీయ స్థాయికి, అంతర్జాతీయ స్థాయికి తీసుకొనిపోవాలని చెప్పలేదు. ఉన్న వాస్తవం గౌరవసభ్యులను కాన్ఫిడెన్సులోకి తీసుకుని చెప్పాను. కేంద్రప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడం

విషయం మనవిచేశాను. ఇప్పుడు వున్న పద్ధతులలో వాటి రెసిస్టెన్స్ పెరిగినదనే విషయం గమనించి, ఇంకా ఏదయినా కొత్త స్ప్రే రిసెర్చి చేయాలనే ఆలోచన కూడా వుంది. ఉన్న ఫాక్ట్స్ ఇవి. దోమలకోరకు, ఈగల కొరకు అంతర్జాతీయ స్థాయి సమావేశాలు జరగవని నాకు తెలుసు, గౌరవసభ్యులకు తెలుసు.

శ్రీ కె. సత్యనారాయణ :—76-77 లో 80 లక్షల పైచిల్లర కేంద్ర ప్రభుత్వం ఇస్తే 78-79 లో మొదటి ఆరు మాసాలకు లక్ష రూపాయిల పై చిల్లర మాత్రమే ఇచ్చినట్లు మంత్రిగారు చెబుతున్నారు. ఇంతతక్కువ ఇవ్వడానికి కారణ మేమిటి ? రాష్ట్రంలో దోమల బెడద విపరీతంగా పెరిగిపోతూవుంటే, వారు ఇంత తక్కువ ఇవ్వారంటే ఇక్కడ వున్నపరిస్థితిని ప్రాపర్ గా రిప్రజెంట్ చేయకపోవడం వల్ల యీవిధంగా జరుగుతున్నదా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—76-77 లో సెంట్రల్ గవర్నమెంటు పాలసీ అంతటా మొత్తం స్ప్రే చెయ్యాలని, తరువాత వారు రివైజ్ చేశారు. రెసిస్టెన్స్ పెరిగిపోతున్నది కాబట్టి హై ఇన్సిడెన్స్ ఆఫ్ మలేరియా వున్నచోట చెయ్యాలన్నారు. కాబట్టి, ఇక్కడ వున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రేపు వచ్చే సమావేశంలో తప్పకుండా మనతరపునుండి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

Mosquito menace in the cities and rural areas

64—

*1703 Q.-Sri P. Sriramamurthy (Amadalavalasa);—Will the Minister for Health & Medical be pleased to state:

(a) whether it is a fact that mosquito menace is rampant in the cities and rural areas;

(b) whether it is not resulting in the spread of Malaria and Filaria and elephantiasis: and

(c) the steps proposed to bo taken to prevent the spreading of such diseases by eradicating the mosquito menace?

Sri A. Madan Mohan:—

(a) Yes Sir, The increase is common during raining season due to water stagnation.

(b) Most of the Mosquito population is of culicine variety. Though the bites are painful, these mosquitoes are not carriers of malaria. The Anophelis mosquito is the carrier of malaria. Some culicine mosquitoes do carry filaria infection.

(c) Various steps taken to arrest the spreading of diseases referred to are laid on the Table of the House. Actual incidence of malaria has come down from 2 17 Lakhs in 1976-77 to 1.14 Lakhs in 1977-78.

Statement Laid in Answer to Clause (C).

National Malaria Programme has been implemented in this State under revised strategy from 1-5-1977 in the entire state. Spray operations are carried out in all areas where the annual parasite incidence per thousand population was two or more per year A total of 104.5 Lakhs of Population was brought under spray operations in 1977 as against 25.6 Lakhs of population in 1976. The spray with insecticides will reduce the life span of Anopheline Mosquitoes and they will not be able to transmit malaria.

Whole state is covered by surveillance by which the Malaria worker visits the houses once in 15 days and treat all cases of fever or history of fever with antimalarial tablets. Passive surveillance is also undertaken where the Medical Officer takes bloodsmear from all cases of fever and history of fever and gives Anti-Malaria drugs. In interior tribal areas, the school teachers were made involved. They will give anti-malarial treatment after taking blood smear from persons having fever or history of fever, when approached. In the Towns of Vijayawada, Visakhapatnam, Guntur, Warangal and Hyderabad, Urban Malaria sehemes are functioning They are tackling the problem of Malaria in these towns besides treating the culicine breeding places also. Filariasis is prevalent in the coastal areas and areas along with major rivers like Godavari, Krishna and Pilgrimage Centres like Tirupathi, Kalahasti and Bhadrachalam. Basing on prevalence of disease, Government have sanctioned 23 Filaria Contral Units, 2 Survey units. 3 Clinics, one Filaria Research Training Centre and one Rural Filaria Control Programme at Srikakulam in the endemic areas. In addition the anti larval measures for control of the disease and mosquitoes are being carried out by 26 Municipalities and 12 Gram Panchayats. They are being given 1/3rd grant-in aid. During the VI th Five Year Plan the National Filaria Control Programme has been included as State Health Plan Scheme.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఈ ప్రభుత్వం సాధించిన అభివృద్ధిలో యీ దోమల అభివృద్ధి కూడా ఒకటా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—మేము అరికట్టడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :—మలేరియా దోమల నిర్మూలనకొరకు 76–78 సంవత్సరాలలో కేంద్రం నుండి ఎంత డబ్బు రిలీజ్ అయింది? రెండవది మలేరియా దోమల నివారణకు ఏ మందులు వుపయోగిస్తున్నారు?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—మలేరియాకు డి. డి. టి. చే వుపయోగపడుతుంది. మలేరియా వాటికి బ్రీడింగ్ ప్లేసెస్‌లోనే వాటిని నిర్మూలించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆ వివరాలన్నీ స్టేట్ మెంట్‌లో వున్నాయి.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :— 1976–78 సంవత్సరాలలో కేంద్రం నుండి ఎంత డబ్బు రిలీజ్ అయింది? అందులో మన రాష్ట్రం షేర్ ఎంత వుంది? మంత్రిగారు గ్రామాలలో డి. డి. టి. కొడుతున్నారని చెబుతున్నారు అది నిజం కాదు. డి. డి. టి. కొట్టడం ఎప్పుడో ఆపేశారు. దానిని పునరుద్ధరిస్తారా?

(జవాబు లేదు.)

శ్రీ డి చిన మల్లయ్య :—మలేరియా, దోమల ఉత్పత్తి చాలా ఎక్కువగా జరుగుతున్నది. ఈ రోగాలను నిర్మూలించవలసిన బాధ్యత మన ప్రభుత్వంపై వుంది. ఆసుపత్రికి రోగులు వచ్చిన తరువాత చికిత్స ప్రారంభించడం కంటే, ముందుగానే ఆ దోమలను నిర్మూలించే కార్యక్రమం పెద్ద ఎత్తున తీసుకోవడం అవసరం. అదేమైనా ప్రభుత్వ ఆలోచనలో వుందా?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—తప్పకుండా ఆలోచనలో వుంది.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :—గ్రామాలలో యిప్పుడు డి. డి. టి. కొట్టడం లేదు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు :—నేను 20 సంవత్సరాల అనుభవంలో నేను సమితి ప్రెసిడెంట్ గా కూడ చేశాను, లోగడ డి. డి. టి. కొడితే బల్లులు, పిల్లులు యిటువంటి జంతువులు కూడా పడిపోయేవి. ఇప్పుడు మన హెల్త్ మినిష్టర్ గా రొచ్చిన తరువాత ఎన్నిసార్లు మేము స్వయంగా మా యింట్లో కొట్టుకుంటున్నప్పటికి అవి చావడం లేదు. పై పెచ్చు దోమలు పోవడం కూడ లేదు. మాకు నాగార్జున కెనాల్స్ వచ్చాయి కొత్తగా లాస్టియర్. తాలూకా హెడ్ క్వార్టర్సు అయిన నందిగామ లో ఒక రాత్రి పడుకుని చూస్తే మంత్రిగారికి అక్కడ పరిస్థితి ఏవిధంగా వుందో తెలుస్తుంది. లోగడ రాజులు, మహారాజులు మారు వేషంలో సవరించి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ వుండేవారట. మంత్రిగారిని కూడా మా జిల్లాకు వచ్చినప్పుడు నందిగామలో నైట్ హాల్ట్ చెయ్యవలసిందిగా కోరుతున్నాను

శ్రీ ఎ. మదన్ మోహన్ :—ఈ మధ్య గౌరవసభ్యులు మా యింటికి వచ్చినట్లు లేదు. నేను నందిగామ వెళ్లి ఒక రాత్రి పడుకోవలసిన అవసరం లేదు. ఇక్కడ రోజూ చూశే వీళ్ళు మా డ్రాయింగ్ రూంలో కూర్చుంటే చాలు నేనెంత బాధపడుతున్నానో వారికి తెలుస్తుంది. వారు మస్కిటో కర్టెన్ వేసుకుంటే

నిద్రపడుతుంది. నాకు మస్కిటో కర్టిన్ వేసుకుంటే శ్వాస ఆడదు. రాత్రల్లా నిద్రలేకుండా వుండి, పొద్దున్నే వచ్చి గౌరవసభ్యులకు సమాధానాలు చెప్పవలసిన పరిస్థితి కూడా వుంది నాకు. అందువలన, యీ దోమల బాధ నాకు తెలుసునని మనవి చేస్తున్నాను కాకపోతే, మస్కిటోస్ మలేరియా యిన్సిడెన్స్—క్యారీ చేసిన పొటన్షియాలిటి మాత్రం తగ్గిందని నేను చెప్పగలను

శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు (రాపూర్) :—అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా దోమల బాధ వున్నదని విషయం గోడల మీద రాతలు చూస్తే తెలుస్తుంది. యీ సి. హెచ్. సి. లలో సరిపోయినంత మందుల స్టాకు లేదు. మలేరియా నివారణకు అవసరమైన క్వినైన్ టాబ్లెట్స్ లేవు. అని సరిపోయినంతగా సప్లయ్ చేస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ —నావద్ద వున్న సమాచారాన్నిబట్టి సరిపోయినంతగా పంచుతున్నారు. ఏజెన్సీ ఏరియాలో ఉపాధ్యాయులకు కూడా యీ టాబ్లెట్స్ యివ్వడం జరుగుతున్నది. గౌరవసభ్యులు యీ విషయాన్ని నా దృష్టికి తెచ్చారు కాబట్టి నేను తప్పకుండా ఆ విషయం కనుక్కుంటాను. అటువంటిదేదయినా వుంటే, సరిపోయినంతగా పంపించడానికి ప్రయత్నం చేస్తాను

శ్రీ ఆర్. చెంగారెడ్డి (నగరి) :—ఎం. ఎల్. ఎస్. క్వార్టర్సులో దోమల బెడద చాలా ఎక్కువగా వున్నది. మస్కిటో కర్టెన్స్ యిచ్చినా, యీ సమస్య పరిష్కారం కావడం లేదు, వీటి నివారణకు ఏమైన చర్యలు తీసుకుంటారా ?

మిస్టర్ స్పీకర్ —ఆ విషయం ఎమినిటీస్ కమిటీలో చెప్పండి.

శ్రీ జి. వెంకట నారాయణ రెడ్డి (మదనపల్లి) :—ఈ నాడు మస్కిటో మెనేస్ చాలా విపరీతంగా పెరిగిపోయింది. కుట్టినచోట ఆ ప్రదేశమంతా పారలైజ్ అయిపోతున్నది. అవి ఏ వాసనకూ పోవడం లేదు. యీ నాడు టార్టాయిజ్ మొదలయినవి బజారులోకి వచ్చాయి. అటువంటి వాటిని సబ్సిడీ రేట్లకు గ్రామసీమలలో సప్లయ్ చేయడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—నేను ఆలోచిస్తాను.

శ్రీ పి. హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :—గ్రామాలలో డి.డి.టి. [illegible] లేదు,

Sri A Madan Mohan :—According to the information available with me, our workers are going and spraying the D D T in the villages once in 10 days If the Hon'ble Member brings out specific cases that the spraying work is not attended at particular villages, I will certainly take action

శ్రీ ఎస్. ఎస్. ఎస్. రెడ్డి (విశాఖపట్టణం—2) :— చర్చ చాలా సరదాగా జరుగుతున్నదిగాని, విశాఖపట్నం ప్రాంతంలో దోమలు కాదు. కొత్తరకమైనవి కందిరీగలంతటి దోమలు వచ్చాయి. ఆయిల్ వేసి పోతున్నారు, అవి కాల్వలో కొట్టుకుపోతున్నది. డబ్బు వేస్టు అవుతున్నది తప్ప ఫలితం మాత్రం లేదు అందుచేత బ్రీడింగు ప్లేసెస్‌లోనే తగు చర్య తీసుకోవాలి ఈ కందిరీగల వంటి దోమలవ న రకరకాలైన జబ్బులు వస్తున్నాయి. దీనిపై తగు సర్వే జరిపి, స్మాల్ ఫాక్స్ ఎరాడికేషన్‌కు తీసుకున్నట్లుగా ప్రత్యేక చర్య తీసుకుంటారా ?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—తప్పకుండా—

శ్రీమతి జి.ధనసూర్యవతి (నిడమోలు) :—ఎం.ఎల్.ఏస్ మస్కిటో కర్టెన్స్ వేసుకుంటారు సరే, మరి పేద ప్రజలు ఏమి కావాలి ? వారేమి సెట్సు వేసుకో గలరు ? ఇరవై నాలుగు గంటలు ఇళ్ళల్లో కొట్టుకుంటూ కూర్చుంటున్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని, డి. డి. టి ఎక్కువగా యి ప్పిం చా ల ని కోరుతున్నాను.

శ్రీ ఎ. మదన్ మోహన్ :—అలాగే.

AMOUNT EAR-MARKED FOR AMELIORATING THE CONDITION OF WOMEN

65—

2286—(I) Q.—Sri B.Sammaiah (Parkal): Will the Minister for Tourism be pleased to state :

(a) whether the amount ear-marked in the previous budget for ameliorating the conditions of women was spent ; and

(b) if not, the reasone therefor ?

శ్రీమతి టి. సత్యవతి (పార్లమెంటరీ సెక్రెటరీ) :—(ఎ) ఖర్చు చేయబడింది, కాని పూర్తిగా కాదు.

(బి) కేటాయించిన రూ. 70,79,900ల మొత్తానికి గాను రూ. 61,15,500లు ఖర్చుచేయబడింది రూ9,34,400ల మొత్తం మిగిలిపోయింది కొన్ని ఉద్యోగాలు భర్తీచేయని కారణంగాను, గృహాలు సంస్థలలోవున్న వారు సెలవులను వాడుకున్నందువలన వాటిలో బోర్డర్లు పూర్తి సంఖ్యలో లేని

కారణంగాను ఈ మొత్తం ఉపయోగించబడలేదు. ఈ విధంగా భర్తీ చేయని ఖాళీల జీతభత్యాల క్రింద భోజన ఖర్చుల క్రింద పొదుపు జరిగింది

శ్రీ బి.సమ్మయ్య :—ఏ కి సమాధానంగా కొంత ఖర్చు కాలేదని చెప్పారు దీనిలో అత్యధికంగా ఏ కార్యక్రమం క్రింద ఎక్కువ మొత్తం ఖర్చు కాలేదు? దానికిగల కారణాలేమిటి? నేను ఈ ప్రశ్న ఆరునెలల క్రిందట 77—78 బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకొని పంపించాను. మంత్రిగారు ఆ సంవత్సరానికి సంబంధించి జవాబు చెబుతున్నారా, లేక 78-79 బడ్జెట్ ను దృష్టిలో పెట్టుకునిచెబుతున్నారా వివరించ వలసిందిగా కోరు తున్నాను.

శ్రీమతి రోడా మిస్త్రీ (పర్యటన మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి).- అధ్యక్షా, కారణాలు వేరు వేరుగా వున్నాయి. నేను ఒకటి తర వాత ఒకటి చెబుతాను. Certain posts were left vacant because of various reasons. The Manager of the Leather Unit was under suspension and during that period, the work was held up. There are various reasons and if the Hon'ble Member wants, I will place the information before him. యింకా చాలా కారణాలున్నాయి గౌ. సభ్యులు నా వద్దకు వస్తే నేను వారికి చెబుతాను. The reasons for not spending the amount is due to non-construction of sheds at State Home, Hyderabad There are certain delays in sanction. All these things happened during the year 1977–78. Efforts have been made to fill up the posts. Since the children go in holidays, under the scheme, food budget came in savings ఈ సంవత్సరం ఎంత డబ్బు వుంటే అంతా ఖర్చు పెట్టమని చెప్పాను.

శ్రీమతి ఎం. సత్యరాజ్యం (తుంగతుర్తి):—గత బడెటులో కేటాయించిన డబ్బు రెండు కోట్లకు పైగానే వుంది. దానిని ఏఏ కార్యక్రమాలకు సంబంధించి ఖర్చుపెట్టారో వివరాలు కావాలి. అలాగే, గ్రామీణ మహిళలకు సంబంధించి మీరేమైనా ఖర్చు పెట్టారా?

శ్రీమతి రోడా మిస్త్రీ :—బడ్జెట్ రెవ్యూ చేసి, ఎక్కడెక్కడ సేవింగ్ వున్నదో అంతా ఖర్చు చేయమని మూడు నెలలుగా చెబుతున్నాను. ఈ సంవత్సరం యీవిధంగా కాకద్దని కూడా చెబుతున్నాను.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (ధాజంపేట) :—చాలా కారణాలు వున్నాయి అన్నారు ఖర్చు పెట్టకోవటానికి, ఆ సమాధానం టేబుల్ పైన పెట్టించవలసిందిగా

కోరుతున్నాను. పోస్టుస్ ఫిలప్ కాలేదు అన్నారు. ఎన్ని పోస్టుస్ వేకెంట్‌గా వున్నాయి? పిల్లలు హాలిడేస్‌కు వెడతారని ముందుగా ఎందుకు యాంటిసిపేట్ చెయ్యలేదు?

శ్రీమతి రోడా మిస్త్రీ :—టేబుల్ పైన పెట్టవచ్చు ఈ సంవత్సరం యీ విధంగా కాదు. మేము ప్రయత్నం చేస్తున్నాం ఎక్కడెక్కడ సేవింగ్స్ వున్నాయో అదంతా ఖర్చు చేయమని నేను చెబుతున్నాను. తగిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను.

శ్రీ బి. సమ్మయ్య :—సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు బాగా అమలు జరపాలని, స్త్రీలకు సమాజంలో తగు స్థానం కల్పించాలని ఉపన్యాసాలు యివ్వడమేగానీ, ఆచరణలోకి రావడంలేదు. ఇందుకు కారణమైన అధికార్లపై తగు చర్యలు తీసుకుంటారా?

శ్రీ యం. ఆదెయ్య (పాయకరావుపేట) :—ఈ పోస్టు ఫిల్ అప్ చేయడానికి డిపార్టుమెంటు తగినచర్య తీసుకొనకపోతే వెంటనే తగినచర్య తీసుకొని ఫిల్ అప్ చేయిస్తారా?

Smt. Roda Mistry :—Most of the posts were filled up during the last six months.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—సమాధానం చాల సంతృప్తిగా వుందనే విశ్వాసంతో వున్నట్లు మంత్రిగారు చెబుతున్నారు అసలు స్త్రీ సంక్షేమం యొక్క బడ్జెటు చాల తక్కువ. అందులోను అసంపూర్ణంగా ఖర్చు చేయడం జరిగిందని వారు అంగీకరించారు. అసలు బడ్జెటు కేటాయింపు తక్కువ. దానిలోను పూర్తిగా ఖర్చు కాకుండా వున్నపుడు సంతృప్తిగా వుందనడం కంటె ఈ పరిస్థితిని మార్చడానికి ఏమైనా చర్య తీసుకుంటారా?

*Smt. Roda Mistry :—The Point which is brought to my notice by the Hon'ble Member was noticed by me. As far as the Budget is concerned, it is very small compared to the 51% of the population in the State. Every effort has been made this year to fill up the posts and see that last year incident is not repeated.

శ్రీమతి యం. స్వరాజ్యం :—అసలు మహిళా డిపార్టుమెంటు లేదనేవరకు వస్తున్నది. ఏమైనా చేయబోతున్నారా లేదా అనేది చెబుతారా? భవిష్యత్తులో చేస్తారా లేదా?

Smt. Roda Mistry :—Separate question, Sir.

## Regularisation of services of teachers appointed in Nalgonda Dist. during 1956-59

66—

*62 Q.–Sarvasri M Omkar, N. Raghava Reddy (Nakrekal and A Lakshminarayana (Miryalaguda)·–Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that about seven hundred and fifty teachers were appointed in Nalgonda district during 1956–59;

(b) whether it is a fact that the services of these teachers are not yet regularised,

(c) whether it is a fact that the Government issued G.O. No. 1003 to regularise their services;

(d) whether it is a fact that the same G. O. was again put in abeyance in the year 1977,

(e) if so, the reasons therefor; and

(f) the action contemplated thereon?

విద్యాశాఖ మంత్రి (శ్రీ బి. వెంకటరామ రెడ్డి).—(ఎ) అవునండి.

(బి) (1) జిల్లా విద్యాశాఖాధికారి 92 మంది ఉపాధ్యాయుల సర్వీసులను జిల్లా పరిషత్తుకు బదిలీ కాకముందే రెగ్యులరైజు చేస్తారు.

(2) జిల్లా పరిషత్తుకు బదిలీ అయ్యాక 33 మంది ఉపాధ్యాయుల సర్వీసులను జిల్లాపరిషత్తు రెగ్యులరైజు చేసింది.

(3) అన్ని వర్గాలకు చెందిన 625 మంది ఉపాధ్యాయుల సర్వీసులను ఇంకా రెగ్యులరైజు చేయవలసి ఉన్నది.

(సి) అవునండి.

(డి),(ఇ) ఆంధ్రప్రదేశ పరిపాలక ట్రిబ్యునలు 1316/77/ నెం. ఆర్.పి.లో జారీచేసిన స్టే ఉత్తరవుల దృష్ట్యా, 15-10-1977 తేదీగల విద్యాశాఖ ఎం.ఎస్. నెం. 1003 జి.ఓ. లోని ఉత్తరువులను తదుపరి ఉత్తరువులను జారీచేసే వరకు అమలు పరుపవద్దని తెలంగాణా ప్రాంతమందలి జిల్లా పరిషత్తులన్నిటినీ ఆదేశించడం జరిగింది.

(ఎఫ్) ఆంధ్రప్రదేశ పరిపాలనా ట్రిబ్యునలు 1316/77 నెం.ఆర్.పిని కొట్టివేసింది. జి.ఓ.పై ఉన్న స్టే తీసివేయబడింది. 15-10-1977 తేదీగల విద్యాశాఖ

ఎం.ఎస్.నెం. 1008 జి.ఒ.లో జారీచేసిన ఉత్తరువుల్ని అమలు జరప వలసిందిగా తెలంగాణా ప్రాంతంలోని అన్ని జిల్లాపరిషత్తులకు ఆదేశాలు జారీచేయబడ్డాయి.

శ్రీ యం. ఓంకార్ :—ఇది 1956-59 లో ఉత్పన్నమైన సమస్య. ఇప్పటి వరకు ఇట్లాగే వుంది. ఇప్పుడు స్టే ఆర్డరు రద్దు అయినదానిదృష్ట్యా వెంటనే రెగ్యులరైజ్ చేయవలసినదిగా అన్ని జిల్లా పరిషత్తులకు ఆదేశాలు ఇచ్చామని మంత్రిగారన్నారు ఈ బడ్జెటు సమావేశము పూర్తికాకముందే మొత్తము రెగ్యులరైజేషన్ పూర్తిచేసేవిధంగా హామీ యిస్తారా ? 9-00 a.m

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—(25 కేసులు రెగ్యులరైజ్ చేయాలంటే ఫిజికల్‌గా నెల రోజుల లోపల కాగలుగుతుందా లేదా అనేమాట గట్టిగా చెప్ప లేను కాని వీలైనంత త్వరలో ఎంత మినిమం టైము వినియోగించడానికి వీలైతే అంత వినియోగించి చేయవలసినదని ప్రత్యేకమైన ఆదేశాలు మరల యిస్తాము. 30 జనవరి 1979 న ఆదేశాలు పంపించాము జనవరి 3 న తీర్పు వచ్చింది. 2, 3 నెలల్లో పూర్తి చేయాలని ఆదేశాలు పంపిస్తాము, నెల లోపల అనేమాట దట్టిగా చెప్పడం కష్టముకాని మాగ్జిమమ్ స్పీడ్‌తో చేస్తాము.

### MAKING REGIONAL LANGUAGE AS THE MEDIUM OF INSTRUCTION AT ALL LEVELS

67—

7668—Q.—Sri Bhattam Srirama Murthy :—Will the Minister for Education be pleased to state :

(a) whether the State Government suggested to the Vice Chancellors to adopt the policy of making regional languages as the medium of instruction at all levels : and

(b) if so, the result thereof ?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—(ఎ) అవునండీ.

(బి) మూడు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్స్‌లర్ల సమావేశం 11-12-1975 న జరిగింది సమావేశంలో, పోస్టుగ్రాడ్యుయేటు కోర్సులలో తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టడానికి సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగింది. అయితే తెలుగులో పాఠ్యపుస్తకాలు లభించడానికి మరికొంత కాలం పడుతుంది కనుక అప్పటివరకు ఇంగ్లీషే బోధనా భాషగా కొనసాగు తుందని తీర్మానించారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—పాఠ్య గ్రంథాలు తెలుగులో తయారు చేయడానికి టైము పడుతుందన్నారు. తయారు చేయడానికి ఏదైనా

కార్యక్రమాన్ని వేసుకున్నారా? ఎంత కాలములో చేయాలని అనుకొన్నారు? ఎంత కాలములోగా తెలుగులోకి స్విచ్ ఓవర్ కావాలని ఉద్దేశించారు?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :—1975 లో యూనివర్శిటీలు తీర్మానము చేసిన తరువాత తెలుగు అకాడెమీవారు మోనోగ్రాఫ్ తయారు చేయడం. ట్రాన్స్‌లేషన్ 9 సబ్జెక్ట్సు టేక్ అప్ చేయడం జరిగింది మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ, జూఆలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పొలిటికల్ సైన్స్, హిస్టరీ. ఎంత త్వరగా వీలు అయితే అంత త్వరగా చేయాలని నిధులకోసము కేంద్రప్రభుత్వానికి వ్రాయడం జరిగింది. మాగ్జిమమ్ ఇంపార్టెన్స్ దీనికి యిస్తున్నాము.

శ్రీ ఘాట్టం శ్రీరామమూర్తి :—మంత్రిగారికి వున్న ఆతృతను, పట్టుదలను శంకించడంలేదు. అభినందిస్తున్నాను. ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెడితేతప్ప కాదు. అందువల్ల టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ బి. వెంకటరామరెడ్డి :— ఇటీవలనే తెలుగు అకాడెమీ సమావేశములో టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ వేసుకోనాలని సబ్జెక్ట్‌కి ఎంతమంది స్టాఫ్ కావలసి వుంటుందని అడగడం జరిగింది వారి రిపోర్టు రాగానే టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెడతాము అని హామీ యిస్తున్నాను.

## Discovery of 'Brahmi Script in Kurnool Dist. in the recent excavations

68-

*230Q.-Sri Nallapareddi SreenivasulReddy(Venkatagiri):—Will the Minister for Education be pleased to state:

(a) whether it is a fact that certain art pieces and inscriptions resembling 'Brahmi Script belongiug to new stone age have been discovered in the recent excavations near Kethavaram Kurnool district.

(b) whether any other things have also been found:

(c) whether the report from the District Collector in this regard has been received by the Government;

(d) if so, the contents of the same?

ప్రణాళిక, దేవదాయ శాఖలమంత్రి (శ్రీ పి. వెంకటనారాయణ) :—

(ఎ) కాదండీ, కేతవరంలో త్రవ్వకాలు జరుపలేదు.

(బి) రాతిబ్లేడులు, మధ్యరాతియుగపు పనిముట్లు కనుగొనబడినవి.

(సి) (డి) జిల్లా కలెక్టరు తమ పరిశీలనల గురించి పురావస్తు, మ్యూజియముల శాఖ డైరెక్టరుకు తెలియజేసారు. గుహ ప్రాంతంలోను దేవాలయంలోను పురావస్తుశాఖ ఇంకా అన్వేషణ జరపాలని, దానిని రక్షిత నిర్మాణంగా ప్రకటించాలని ఆయన సూచించారు.

1960, ఆంధ్రప్రదేశ పురాతన, చరిత్రాత్మక నిర్మాణాల, పురావస్తు ప్రదేశాల, శిధిలాల చట్టము క్రింద ఈ గుహను పరిరక్షించడం మినహా మరేట్టిచర్య అవసరం లేదని పురావస్తు, మ్యూజియముల శాఖ డైరెక్టరు అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :-కర్నూలు జిల్లాలోని త్రవ్వకాలలో ఏమేమి బయట పడినాయి ? అవి ఎక్కడ భద్ర పరచబడినాయి ? కలెక్టరు నుంచి వచ్చిన నివేదిక ఏమిటి ?

శ్రీ పి. వెంకటనారాయణ:-కలెక్టరు నుంచి నివేదిక యింకా రాలేదు. డైరెక్టరు ఇట్లా వ్రాస్తున్నారు. "No excavations have been conducted in the village of Kethavaram in Kurnool District. There are no sites to be excavated. There are rockey caves and some epigraphs are found on the hill. Probably they belong to first or second century A D An inrcription found said to be in Brahmi Lipi reads as 'Kasapanjarantha'. The meaning of the inscription is not clear. Some stone blades and middle stone age tools have also been found. No other antiquity is found. It has been suggested that on the report of the Collector of Kurnoll district dated 26-3-1978 suggesting further exploration of the area and declaration of the cave and temple as a protected monument, no action is needed except to protect the cave under the Andhra Pradesh Ancient and Historic Monuments Archaeological Sites and Ruins The Director of Archaeology and Museums will take proper action in this regard.

## SANCTION OF SUBSIDY TO THE SUGARCANE GROWERS

69—

*2195-N. Q.—Sri B. Arumugam :—Will the Minister for Agriculture be pleased to state

(a) the amount sanctioned by the Government of India towards full subsidy to sugar cane growers from 1975-66 to March 1978 ;

(b) the amount thereof that was allotted to Chittoor District; and

(c) the amount unspent ?

వ్యవసాయ శాఖమంత్రి (శ్రీ వై. వెంకటరావు) :-(ఎ) చెరకు పంట 9 10 a. m.
అభివృద్ధి కొరకు కేంద్ర ప్రతిపాదిత పథకం క్రింద ప్రదర్శన ప్లాట్లలో చెరకు పండించే చెరకు ఉత్పత్తి దారులకు సబ్సిడీ చెల్లింపు క్రింద 1975-76లో రూ. 2.00 లక్షలు 1976-77 లో రూ. 2.00 లక్షలు, 1977-78 లో నాలుగు లక్షల ఇరవై వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

(బి) చిత్తూరు జిల్లాకు 1975-76లో డబ్బు ఏమీ కేటాయించలేదు. 1976-77 లో ఇరవై అయిదు వేలు, 1977-78 లో నలభై తొమ్మిది వేల రూపాయలు కేటాయించబడ్డాయి.

(సి) ఏమీ లేదు.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపూర్) :—సబ్సిడి యిచ్చిన మొత్తం 8 లక్షల 20 వేలనూ కేన్ గ్రోయర్స్‌కు అందజేశారా ?

శ్రీ వై. వెంకటరావు :—1976–77 లో 8 లక్షల 11 వేల ఆరువందలకు వచ్చింది. దానిలో 2 లక్షల డిమాన్‌స్ట్రేషన్ ప్లాట్స్ నిమిత్తం 16 ఫ్యాక్టరీల క్రింద ఇవ్వటం జరిగింది. లింక్ రోడ్సుకు 5 లక్షల 63 వేలు ఇవ్వటం జరిగింది. స్టాఫింగ్ పాట్రన్‌కు కొంత ఖర్చు అయింది.

శ్రీ ఎం. ఓంకార్ :—1977–78 లో ఎంత సబ్సిడి ఇచ్చారు ? ఏ ప్రాతిపదిక మీద ఇచ్చారు ?

శ్రీ వై. వెంకటరావు : 1977–78 లో 16 లక్షల 54 వేలు 22 ఫ్యాక్టరీల క్రింద ప్రన్న ఏరియాలలో సబ్సిడి ఇచ్చారు. దానిలో 4 లక్షల 20 వేలు డిమాన్‌స్ట్రేషన్ ప్లాంట్స్‌కు. 5 లక్షలు 63 వేలు లింక్ రోడ్లకు మిగిలింది స్టాఫింగ్ పాట్రన్ క్రింద ఖర్చయింది. ఈ సబ్సిడి హెక్టారుకు వేయి రూపాయలు సబ్సిడిగా ఫ్యాక్టరీకి దగ్గరగా వున్న 10 గ్రామాలను తీసికొంటారు. ఇచ్చేదికూడా ఇంపుట్స్, స్టీక్ మెటీరియల్‌గా ఇస్తారు. సీడ్ మెటీరియల్ వుంటే క్యాష్‌గా ఇస్తారు.

శ్రీ గా. సత్యాడు —శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలో ఇచ్చారా ?

శ్రీ వై. వెంకటరావు :—75–76 సంవత్సరం స్కీము 75–76 లో శాంక్షన్ అయింది. మొదటి 12 ఫ్యాక్టరీలలో శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలోనే ఎక్కువగా ఇవ్వటం జరిగింది. ఒక సంవత్సరం 5 లక్షల 28 వేలు, రెండవ సంవత్సరం 8 లక్షల చిల్లర, మూడవ సంవత్సరం 16 లక్షలు వచ్చింది.

శ్రీ ఎన్. పి. వెంకటేశ్వర చౌదరి :—చిత్తూరు జిల్లాలో 75–76 లో కేటాయించలేదు అన్నారు. పెద్ద రైతులకే ఇస్తున్నారా ? చిత్తూరులో రోడ్లకు ఎంత కేటాయించారు ?

శ్రీ వై. వెంకటరావు —ఫ్యాక్టరీ ఏరియా చుట్టుప్రక్కల 10 గ్రామాలకు ఇస్తారు. చిన్న రైతులకు ప్రాధాన్యం యిస్తున్నారు. చిత్తూరులో మొదట 16 ఫ్యాక్టరీల క్రింద ఇచ్చారు. తరువాత 22 ఫ్యాక్టరీల క్రింద ఇచ్చారు. 75–76 లో చిత్తూరు, చోడవరంలలో రెండు హాట్‌వాటర్ ప్లాంట్స్ యిచ్చారు. 77–78 లో లింక్ రోడ్స్‌కు 5 లక్షల, 63 వేలు ఇచ్చారు. అందులో చిత్తూరుకు కూడా కొంత ఇవ్వటం జరిగింది.

శ్రీ ఎన్.సి. వెంకటేశ్వర చౌదరి (చిత్తూరు) :—లింక్ రోడ్సుకు ఫ్యాక్టరీ వారు ఖర్చు పెడతారా లేక జిల్లా పరిషత్తు వారు ఖర్చు పెడతారా ?

శ్రీ వై. వెంకటరావు :—స్టాఫింగ్ పాట్రన్ క్రింద 1 ఎడి. ఎ. రెండు ఫ్యాక్టరీల క్రింద వుంటారు. 6 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్ వుంటారు వారు క్రింద ఖర్చు పెడతారు.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—ఈ సబ్సిడి ఏ ప్రాతిపదిక మీద యిస్తున్నారు? ఇది ఎవరికి ఉద్దేశించబడింది?

శ్రీ వై. వెంకటరావు :—ఇది కేంద్ర ప్రభుత్వము స్కీము. వారు కొన్ని గైడ్‌లైన్స్ పెట్టారు. దేని క్రింద ఎంత ఖర్చు పెట్టాలో వారు సూచించారు. ఆ ప్రకారము ఖర్చు పెట్టబడుతున్నది. 1977-78లో 16 లక్షలు 54 వేలు ఇస్తే 4 లక్షలు డిమాన్‌స్ట్రేషన్ ప్లాట్స్‌కు, 5 లక్షల, 63 వేలు లింక్ రోడ్లకు, స్టాఫింగ్ పాట్రన్‌కు కొంత ఖర్చు పెట్టటము జరుగుతున్నది.

శ్రీ పి. సుబ్బయ్య :—స్కీముయొక్క ఉద్దేశము చెఱకు పండించే రైతుకు గిట్టుబాటు ధర రావటము లేదు. కనుక, సబ్సిడి ద్వారా అయినా సహాయము చేయాలని అలాంటప్పుడు డిమాన్‌స్ట్రేషన్ ప్లాట్స్‌కు, లింక్ రోడ్స్‌కు ఖర్చుపెడితే వారికెలా వర్తిస్తుంది? దీనిని పునరాలోచించి రైతులకే నేరుగా యిచ్చేట్లు ఆలోచిస్తారా?

శ్రీ వై. వెంకటరావు .— డిమాన్‌స్ట్రేషన్ ప్లాట్స్‌కు, సీడ్ మెటీరియల్‌కు ఇంపుట్స్‌కు, పెస్టిసైడ్స్‌కు ప్లాంట్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంటుకు ఇస్తున్నారు అయినా, గౌరవ సభ్యులు చెప్పింది దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్రాయవలసి వుంటే వ్రాస్తాము.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—ఈ స్కీము కేంద్ర ప్రభుత్వానిది అన్నారు. ఖండసారి ఫ్యాక్టరీలకు కూడా వర్తింప చేస్తున్నారా?

శ్రీ వై. వెంకటరావు ·—కోపరేటివ్ రంగములో వున్న ఫ్యాక్టరీల దగ్గర ఎన్.ఎస్.ఎఫ్. సబ్సిడైజ్ ప్లాంట్స్ క్రింద 22 ఫ్యాక్టరీలకు వర్తింప చేశారు. ఖండసారి యూనిట్స్‌ను తీసికోవటం మంచిదనుకుంటే వారికి తెలియచేసి వర్తింప చేయటానికి ఆలోచిస్తాము

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) .—కేంద్రం సబ్సిడి పంపకము విషయములో రాష్ట్రానికి ఏవైనా నిర్దేశ సూత్రాలు సూచించిందా? ఏ ప్రాతిపదికపై రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడి దారులను సెలక్టు చేస్తుంది?

శ్రీ వై. వెంకటరావు ·— ఫ్యాక్టరీకి చుట్టుప్రక్కల 10 గ్రామాలలో తీసికోవాలని, డిమాన్‌స్ట్రేషన్ ప్లాట్స్ తీసికోవాలని, ఆఫ్ హెక్టారుకు మించి తీసుకోకూడదని ఈ విధంగా గైడ్‌లైన్స్ పెట్టారు. స్టాఫింగ్ పాట్రన్‌లో రెండు ఫ్యాక్టరీలకు ఒక ఎ.డి.ఎ.ను పెట్టారు. రెండు ఎ.ఎ.ఓ. లను పెట్టరు, 6 మంది ఫీల్డ్ అసిస్టెంట్స్‌ను పెట్టారు ఇంపుట్స్ పెట్టారు. అవే గైడ్‌లైన్స్.

### Farm strategy to achieve minimum Growth rate in Food Grains and Oil Seeds

70—

*2467 Q.–Sri K. Govinda Rao (Anakapalli):—Will the Minister for Agriculture be pleased to state:

(a) whether the Planning Commission has asked our State to draw-up a farm strategy to achieve minimum annual growth rate in food grains and oil seeds.

(b) if so, whether the State Government has prepared the said scheme : and

(c) whether a copy of the scheme will be placed on the Table of the House?

శ్రీ వై. వెంకటరావు :— (ఎ) అవునండి.

(బి) అవునండి, భారత ప్రభుత్వం అందజేసిన మార్గదర్శక సూత్రాల ననుసరించి, రాష్ట్రప్రభుత్వం ఆరవ ప్రణాళికకై క్షేత్రవ్యూహాన్ని రూపొందించింది.

(సి) రాష్ట్రప్రభుత్వం రూపొందించిన వ్యూహం, రాష్ట్రముసాయిదా మధ్య కాలిక, ప్రణాళిక 1978-83 లో పొందుపరచబడింది. ఆ ప్రణాళిక అచ్చుప్రతుల్ని ఆర్థిక ప్రణాళిక (ప్రణాళిక విభాగం) శాఖ సభ్యులకు విడిగా సరఫరా చేసింది. ఇ-, ప్రణాళికా సంఘం భారత ప్రభుత్వాల ఆమోదానికి లోబడి ఉంటుంది.

శ్రీ కె. గోవిందరావు :— అధ్యక్షా, ఈ స్కీములో వున్నటువంటి ప్రధాన అంశాలు సెలవిస్తారా ?

శ్రీ వై. వెంకటరావు :— ఈ స్కీములో 82-83 వరకు-ఆరవ ప్లాను చివరకు 108 లక్షల టన్నుల ఆహారోత్పత్తి చేయాలన్నారు దానికిగాను ఫర్టిలైజర్సు 5 లక్షలు నుండి 8 లక్షలకు పోవాలని యిరిగేషను పొటెన్షియల్ క్రియేట్ చేసింది యుటిలైజ్ చేసుకొని 144 లక్షల హెక్టార్లకు పోవాలని, యీ విధంగా ఆదేశాలు యిచ్చారు. ఆ ప్రకారంగా చేయడం జరుగుతుంది.

శ్రీ పి. వెంకటరావు :— ఈ గైడ్‌లైన్సు మెయిన్‌గా హైహీల్డింగ్ వెరైటీస్‌కు సంబంధించినవి. నేషనల్ సీడ్ కార్పొరేషను ద్వారా గాని స్టేట్ సీడ్ కార్పొరేషను ద్వారా గాని రైతులకు సీడ్స్ సప్లయి చేస్తున్నారు. వాటిలో ఎడల్టరేటెడ్ సీడ్సు వస్తున్నాయి వాటిని కార్పొరేషన్సు తీసుకునేప్పుడు సర్టిఫై చేస్తున్నారు, డిమాన్‌స్ట్రేటర్సు రైతులకు యివ్వడానికి ముందు మంచివి అని సర్టిఫై చేయడం లేదు. దానివల్ల మీరు పెట్టుకున్న టార్గెటు దెబ్బతింటుంది. ఈ ఎడల్టరేషనును స్టాప్ చేయడానికి చర్య తీసుకుంటారా ?

శ్రీ వై. వెంకటరావు :— వాస్తవంగా 108 లక్షల టన్నులు పండించడానికి ముఖ్యంగా హైహీల్డింగు వెరైటీస్‌పైన ఆధారపడి వుండాలి. ప్యాడికి సంబంధించినంతవరకు ఖరీఫ్‌లో 80 పర్సెంటు హైహీల్డింగు రబీలో 95 పర్సెంటు వచ్చింది, దాని ప్రకారము 42.17 హెక్టార్లు హైహీల్డింగు వెరైటీ రావాలని 82 నాటికి అని పెట్టుకోవడం జరిగింది. వారు చెప్పినట్లు ప్యాడీలో లేదు. కాటన్ సీడ్‌లో జవార్ సీడ్‌లో వుంది. ముఖ్యంగా కాటన్ సీడ్‌తో కొన్ని పొరపాట్లవల్ల దెబ్బ తిన్న మాట వాస్తవం. దాని గురించి ఏమి చేస్తే ఉపయోగం అని ఆలోచన చేస్తున్నాం. అందులోను యం.సి.యు 5 కు వుంది, వరలక్ష్మికి లేదు. ఆ యం.సి.యు 5 సీడ్‌ను తమిళనాడు అగ్రికల్చరల్ యూనివర్శిటీవారు తయారు చేశారు. కొన్ని యిబ్బందులవల్ల సరిగా లేదు. దాని గురించి కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. వచ్చే సీజనులో మంచి సీడ్ సప్లయి చేయడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ పి. సుబ్బయ్య :—స్ట్రాటజీ బాగానే వుంది. దానిని అమలు జరపడానికి రైతులకు గిట్టుబాటు ధర మార్కెట్ ఫెసిలిటీస్ పొందుపర్చాలి. లేకపోతే 108 లక్షల టార్గెటు ఎలా చేరుకుంటారు ?

శ్రీ వై. వెంకటరావు :—గిట్టుబాటు ధర ఎగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషనువారు నిర్ణయించాలి. అది గవర్నమెంటు ఆఫ్ ఇండియా చేయవలసిన పని. గిట్టుబాటు ధర వుండాలని చెప్పాం.

శ్రీ పి. సుబ్బయ్య :—అది సాధించాలి. రైతు ఉత్పత్తి చేయాలన్నప్పుడు గిట్టుబాటు ధర లేకుండా ఎలా వుత్పత్తి జరుగుతుంది. ఏ స్ట్రాటజీ పెట్టుకున్నా ఆచరణలో జరుగాలి.

శ్రీ వై. వెంకటరావు:—గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. గిట్టుబాటు ధర వున్నప్పుడు ఎక్కువ సాధించడానికి వీలుంటుంది. ఎన్ని యిన్‌పుట్స్ సకాలంలో ఇచ్చినా అగ్రికల్చరల్ ప్రైసెస్ కమీషనువారి మీద ఆధారపడి వుంటుంది ఫర్టిలైజర్సు, పెస్టిసైడ్సుకు సంబంధించి వున్న ఇబ్బందులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వమును కోరుతున్నాం.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం) :—యం. సి. యు. 5 సీడ్ చెడిపోయింది తమిళనాడు నుండి సప్లయి చేయడం జరిగిందంటున్నారు. కర్నూలు జిల్లాలో ప్రతివారు కండం చేశారు. ఆ సీడ్‌ను డిపార్టుమెంటు డైరక్షను ననుసరించి తీసుకున్నారు, ఖర్చుపెట్టారు, ఉత్పత్తి చేశారు, ఉత్పత్తిచేసిన తరువాత పనికి రాదని చెబుతున్నారు ఆ సీడ్ ప్రొడ్యూసర్సు కోర్టుకు వెళ్ళేదానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం వారికి రిలీఫ్ యిస్తుందా ?

శ్రీ వై. వెంకటరావు :—గౌరవసభ్యులకు తెలుసు 480 ఎకరాలు గుంటూరులో 150 ఎకరాలు కర్నూలులో వేయడం జరిగింది. ఎక్కువ ప్లాట్సు చెడిపోయినవి వున్నవి. వాటికి సంబంధించి ఏ ప్రొడ్యూసర్సు అయితే వున్నారో వారికి కొంత రిలీఫ్ ఇస్తే బాగుంటుందనే ఆలోచన వుంది.

శ్రీ పి. వెంకటరావు :—అన్ని సీడ్స్‌లో ఎడల్టరేషను వస్తున్నది. సీడ్స్ తయారు అయినప్పుడు పనికి వస్తాయి పనికిరావు అని సర్టిఫై చేస్తున్నారు. తిరిగి కంజ్యూమర్సుకు వెళ్ళేప్పుడు అటువంటి టెస్ట్ జరగడం లేదు. ఈ మధ్యలోనే నెఖా ఫ్రాడ్ జరుగుతున్నది. దానిని ఎలా ఆపుతారో తెలియదు. నాలుగు నెలల ముందు సీడ్ వస్తుంది. రైతులకు యివ్వడానికి ముందు టెస్ట్ చేయడానికి అక్కడ డిమాన్‌స్ట్రేటర్సును పెడితే నష్టం ఏమిటి?

శ్రీ వై. వెంకటరావు:—సీడ్స్‌ను ఫీల్డ్స్‌లో వేరియస్ స్టేజెస్‌లో సర్టిఫికేషను చేస్తున్నారు. విడిశేషను స్టేజిలో పొలినైజేషను స్టేజిలో యిట్లా సర్టిఫై చేసే స్టేజెస్ వున్నవి అయితే రెండు ఫీల్డ్స్ వుంటవి, ఒక ఫీల్డ్‌లో సరిగా లేదని రిజక్ట్ చేస్తే యింకొక ఫీల్డులో బాగా వుందని అంటున్నారు. అధికారుల లోపం వల్ల అయితేనేమి, రైతులు వారితో కలిసిడం వల్ల అయితే నేమి యిట్లా రెండు మూడు పొరపాట్లు జరుగుతున్నవి. అవి జరుగకుండా ఏ విధంగా చేయాలి అనే ఆలోచన చేస్తున్నాం. జనెటిక్ ప్యూరిటి, జర్మినేషను టెస్టులు

బాగా చేసి సేడ్ తీసుకొని పెంచి ఒరిజినల్ అగ్రికల్చరిస్టులు యిచ్చినవి సప్లయి చేయడం జరుగుతుంది. ఇందులో 40 రోజుల క్రాప్, 30 రోజుల క్రాప్, 50 రోజుల క్రాప్ వుంటుంది. గ్రోఅవుట్ టెస్ట్ కండక్ట్ చేసి యివ్వాలని చెబుతున్నాం.

## Release of Accumulated Levy Sugar

71--

*2595 (C) Q.-Sri M. Venkateswarulu (Chirala):--Will the Minister for Civil Supplies be pleased to state:

(a) whether orders have been issued for the released of levy sugar accumulated up to 31-8-78:

(b) if so, the manner in which it is to be released: and

(c) whether it is through sales in the open market or by permits

పౌర సరఫరాలశాఖ మంత్రి (శ్రీ ఎ. వీరప్ప) —(ఎ) అవునండి, కేంద్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

(బి) నిల్వఉన్న లెవీ చక్కెరను ప్రస్తుతం ఉన్నమార్కెటు ధంకు అమ్మివేయ వలసిందిగా ఉత్తరువులు జారీచేయబడినాయి. చిల్లరవర్తక కేంద్రాలలో మిగిలిఉన్న చక్కెర నిల్వలను అమ్మివేసేందుకు జిల్లాకలెక్టరుకు తగుఆదేశాలు జారీ చేయడం జరిగింది.

(సి) చిల్లర వర్తక కేంద్రాలద్వారా చక్కెర విడుదల చేయబడుతుంది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు.— అధ్యక్షా, పోయిన సంవత్సరం ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటివరకు ఎంత స్టాకు వుంది? దానిని డిస్పోజ్ చేయడానికి ఏమి చర్య తీసుకుంటున్నారు?

శ్రీ ఎ. వీరప్ప :—జిల్లావారీగా వివరాలు వున్నవి. ప్రస్తుతం ఎంత నిలవ వుందనేది కలక్టర్ల నుండి వివరాలు తెప్పించాలి. ఇంతవరకు స్టాకు విషయం జిల్లా వారీగా డిక్లరేషన్స్ తీసుకొని యీ స్టాకును ఖాయం చేయడం అయింది విడుదల ఎంత అయింది చూడాలి.

శ్రీ పి. సుబ్బయ్య :—తిరుపతి దగ్గర 170 రూపాయలకు క్వింటాలు అమ్మడానికి సిద్ధంగా వున్నారు. ఎక్స్‌పోర్టు ఫెసిలిటీస్ కలిగించి రైతాంగానికి రక్షణ కలిగిస్తారా?

శ్రీ ఎ. వీరప్ప :—ఎక్స్‌పోర్టు విషయం ఇప్పుడు ఏమీ చెప్పలేను.

## Installation of Rubber Shellers By Rice Millers

72—

*2287 (K) Q.—Sri B Machinder Rao (SecunderabadContonment):—Will the Minister for Civil Supplies be pleased to state.

9.30. a. m.

(a) whether it is a fact, that Government of India has stipulated that rice millers should instal rubber shellers in place of the conventional type;

(b) if so, whether the suggestion of the Government of India has deen implemented in the State, and

(c) the number of rice millers who have installed rubber shellers and the balance left over?

పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఎ. వీరప్ప):—

(ఎ) అవునండి.

(బి), (సి). అవునండి. 31-12-1978 తేదినాటికి 1,500 బియ్యపు మిల్లులను ఆధునీకరించటం జరిగింది. ఇంకా 10,062 మిల్లులను ఆధునీకరించ వలసివుంది.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఈ రబ్బరు షెల్లర్లు ఏర్పాటు చేయడం వల్ల 8 పర్సెంటు అదనపు దిగుబడి వస్తుంది. ఇంకా 10 వేల మిల్లులను ఆధునీకరించవలసి ఉందని అన్నారు ఈ విధంగా ఆధునీకరించడంవల్ల కొనుగోలు దారునికి లాభం కలుగుతుంది. దేశానికి ఉత్పత్తి పెరుగుతుంది. కాబట్టి మొత్తం అన్ని మిల్లులలోనూ తొందరగా ఈ ఆధునీకరణ జరిగేటట్లు ఇనస్ట్రక్షన్సు ఇచ్చి స్ట్రిక్టుగా అమలు చేస్తారా ?

శ్రీ ఎ. వీరప్ప :—గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు ఎప్పటికప్పుడు పెంచుతున్నారు. అసలు అన్నింటినీ ఆధునీకరణ చేయాలనే ఉద్దేశంతోనే ఈ స్కీము పెట్టడం జరిగింది. దానిని అమలు చేస్తున్నాము.

శ్రీ పి సుబ్బయ్య :—దీనివల్ల 8 పర్సెంటు అదనంగా దిగుబడి వస్తుంది. దానివల్ల కొనుక్కునేవారికి లాభం కలుగుతుంది, ఉత్పత్తి పెంచవచ్చు. కాబట్టి త్వరలో ఆధునీకరించుటకు తగు చర్యలు ప్రభుత్వం తీసుకొంటుందా ?

శ్రీ ఎ. వీరప్ప :—అందుకే కొత్తగా లైసెన్సులు ఇచ్చేప్పుడు ఆధునీకరణతో ఉంటేనే ఇస్తున్నాము.

శ్రీ పి. సుబ్బయ్య :—ఇది ఉత్పత్తిని పెంచుటకు వీలు అయ్యేటటువంటిది కనుక దీనికి టైము ఎందుకు పెంచాలి ?

శ్రీ ఎ. వీరప్ప :— ఇది గవర్నమెంటు ఆఫ్ ఇండియా పాలసి

శ్రీ ఆర్. వెంకటరావు (సత్తెనపల్లి) :—మిల్లింగులో అదనంగా ఖర్చు ఏమైనా అవుతుందా ? 8 పర్సెంటు అదనంగా దిగుబడి వస్తుందని అంటున్నారు కదా ?

శ్రీ ఎ. వీరప్ప :—అది వేరే ప్రశ్న.

L. A. Qs. post poned from 28—9—1978.

Smuggling of Red Sanders In Cuddapah District.

533—

*2086 Smt. K. Prabhavathamma:—Will the Minister for Forests be pleased to state:

(a) whether it is a fact that large scale smuggling of Red Sanders (Yerra Chandanam) is going on in Cuddapah District:

(b) if so, the number of cases, that have been detected so far,

(c) the yearwise quantity of wood recovered from smugglers from 1978: and

(d) the steps taken by the present Government to prevent this smuggling?

అటవీ శాఖ మంత్రి (శ్రీ నిజాం వలి):—

(ఎ) అవునండి.

(బి), (సి): వివరాలు సభా సమక్షంలో ఉంచబడ్డాయి.

(డి) ఎర్ర చందనం దొంగ రవాణాని అరికట్టడానికి 1966లో కడపలో ఒక విభాగం ఏర్పాటయింది. డివిజనలు అటవీ అధికారి నాయకత్వాన కడపలో ఒకటి, రేంజి అధికారి నాయకత్వాన రాయచోటిలో మరొకటి మొత్తం మీద రెండు ఆకస్మిక తనిఖీ బృందాలు (ఆర్.ఎస్) తగు సహాయక సిబ్బందితో కడప జిల్లాలో పనిచేస్తున్నాయి. చిత్తూరు జిల్లా, తిరుపతిలో రేంజి అధికారి నాయకత్వాన అవసరమైన సిబ్బందితో మరొక బృందం పనిచేస్తున్నది. ఎర్ర చందనం దొంగరవాణాను అరికట్టేందుకు ఈ అకస్మిక తనిఖీ బృందాలు తగిన చర్యలు తీసుకుంటున్నాయి. ముందుగా అందిన ఆచూకీ వల్ల జరిపిన దాడుల వల్లను, రహస్యనిధిని వినియోగించడం వల్లను, దొంగరవాణా నివారణ దాడులు జరపటం వల్లను, 1975–76 నుండి గత మూడేండ్లలోను అధిక మొత్తాలలో ఎర్ర చందనాన్ని స్వాధీనపరచుకోవటం, అనేక కేసులను నమోదు చేయటం జరిగింది

PARTICULARS VIDE CLAUSE (b) and (c) OF L.A.Q. No *2086

QUALITY RED SANDERS

| Sl. No, | Year | No. of cases booked | Weight in (Kgs,) | Value in Rs, |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1, | 1973–74 | 16 | 4539 | 27,471.00 |
| 2, | 1974–75 | 4 | 1560 | 9,360-00 |
| 3, | 1975–76 | 52 | 29,305 | 3,16,275,00 |
| 4. | 1976–77 | 106 | 44.522 | 4,32,775.00 |
| 5. | 1977–78 | 146 | 93,772 | 8,34,220.00 |
| | Total | 324 | 1,73.693 | 1,620,101.00 |

NON QUALITY

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | | Poles or gunjalu | |
| 1. | 1973–74 | 43 | 233 | 691.50 |
| 2. | 1974–75 | 62 | 468 | 729 00 |
| 3. | 1975–76 | 68 | 765 | 1633.50 |
| 4. | 1976–77 | 139 | 1111 | 14,233.50 |
| 5. | 1977–78 | 92 | 2245 | 5,917.00 |
| | Total | 404 | 4822 | 23,204.50 |

శ్రీమతి కె. ప్రభావతమ్మ :— అధ్యక్షా, టేబులుమీద పెట్టిన స్టేట్ మెంటు చూస్తే సంవత్సరం, సంవత్సరం దొంగ రవాణా ఎక్కువ అవుతున్నట్లు కనిపిస్తున్నది. 1977–78 సంవత్సరం వరకే స్టేట్ మెంటు ఇచ్చారు మిగిలిన సంవత్సరాల వివరాలు ఇవ్వలేదు. ఒక్క కడప జిల్లాలోనే ఇంత స్మగ్లింగు జరిగితే రాష్ట్రంలో ఎంత జరుగుతున్నదో ఒక సారి ఆలోచించండి. దీనిని అరికట్టుటకు స్క్వాడ్ చాలా రోజుల నుంచి ఉంది. అయినా ఈ కార్యక్రమాలు అధికమవుతున్నాయి. కాబట్టి ఈ దొంగ రవాణాను ఏ విధంగా అరికడతారు ?

శ్రీ నిజాం వలి :— దొంగ రవాణా కడప జిల్లాలోనే జరుగుతున్నది. రాష్ట్రంలో ఇంక ఎక్కడా ఎర్ర చందనం లేదు అందుచేత స్టేట్ వైడ్ స్మగ్లింగు కార్యక్రమం అనేది ఉండదు.

శ్రీమతి కె. ప్రభావతమ్మ :— చిత్తూరు జిల్లాలో కూడా దొరుకుతుంది.

శ్రీ నిజాం వలి :— చాలా తక్కువ దొరుకుతుంది. 99% కడప జిల్లాలోనే దొరుకుతుంది. దొంగ రవాణా అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారం కూడా చాల అవసరం. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం జనరల్ లైసెన్సు పద్ధతి ప్రవేశ పెట్టింది. దీనితో లైసెన్సు లేకుండా ఎవరైనా రవాణా చేసుకోవచ్చు. ఇదివరకు సర్టిఫికేట్ ఆఫ్ ఆరిజన్ ఉండేది ఇప్పుడు అది తీసుకోకుండా ట్రాన్స్‌పోర్టు చేసుకోనడానికి కేంద్ర ప్రభుత్వం పర్మిషను ఇచ్చింది. దీనిని సవరించడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఈ దొంగ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

## Leasing of Forest Lands for Raising Pulp Wood Plantation

5—

*1941 Sri M. Omkar;—Will the Minister for Forests be pleased to state:

(a) whether it is a fact, that the State Government have decided to give forest lands on lease for raising pulp wood Plantation to the management of the Sirpur Paper Mills

(b) when will it come into force; and

(c) the details of the said scheme?

శ్రీ నిజాంవలి:—

(ఎ) లేదండి.

(బి) మరియు (సి) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

9.40 a.m. శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి(కల్వకుర్తి):— సిరిపూరు పేపరు మిల్లుకి ఫారెస్టు డిపార్టుమెంటుకి వేరే విధంగా ఏమైనా సంబంధం ఉందా ?

శ్రీ నిజాం వలి — వేరే ఎగ్రిమెంటు ఏమీ లేదు. వేరే సంబంధం ఏమీ లేదు.

L. A. Q. Post poned from 25—9—1978 for furthre supplementaries

### Defalcation of Three Lakhs of Rupees In Kothgudem Divisional Forest Office

415—

*1660 Sri M. Yarraiah Reddy:—Will the Minister for Forests be pleased to state:

(a) whether it is a fact that 3 lakhs of rupees has been defalcated in Kothagudem Divisional Forest Office through wrong entries:

(b) the person responsible for it

(c) when the case has been detected; and

(d) the action taken thereon?

శ్రీ నిజాం వలి :— (ఎ) వాస్తవమేనండి. కొత్తగూడెంలో డివిజన్ తప్పు నమోదు చేయడం ద్వారా 2,27,069-12 రూపాయలు దుర్వినియోగ పరచినట్లు కనుక్కొనబడింది.

(బి) అప్పుడు అక్కడి డివిజన్ అటవీ అధికారులు, హెడ్ గుమాస్తాలు కాలు గుమాస్తాలు, బీడీ ఆకుల గుమాస్తాలు, మరియు ఎకౌంటెంటు ఈ దుర్వినియోగానికి వివిధ పరిమితుల మేరకు బాధ్యులు అని పేర్కొనబడింది.

(సి) 1977 అక్టోబరు నవంబరు నెలలలో ఆఫీసు ఇంటర్నల్ ఆడిట్ పార్టీ కొత్తగూడెం ఎక్కవుంట్స్ ఆడిట్ చేసినప్పుడు ఈ దుర్వినియోగం కనుక్కొ బడింది.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి:—పెద్దలు సుందరయ్యగారు చెప్పినట్లు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన తరువాత హెరాస్‌మెంట్ జరుగుతోంది, దానికి ప్రభుత్వము తీసుకున్న చర్యలు ఏమి అన్నపుడు హెరాస్‌మెంట్ చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యము కాదు, ఎక్కడైనా హెరాస్‌మెంట్ జరిగితే ప్రభుత్వ దృష్టికి తేస్తే చర్య తీసుకుంటామని ఆ రోజున జరిగిన చర్యలలో కూడ చెప్పాను. అయ్యపురెడ్డి గారు తీసుకువచ్చిన రసీదు మీద వ్రాశాను. రిపోర్టును కాల్ ఫర్ చేశాను. అది రాగానే తగు చర్య తీసుకుంటాను. ఉత్తర్వులు గ్రామాలకు చేరడానికి కొంత టైము పట్టవచ్చును. దానిని నేను జస్టిఫై చేయడం లేదు. 12న ఆర్డరు వేస్తే 13వ తేదీన ఇక్కడ చెప్పడానికి బాధ ఏమిటి అన్నారు. కోటయ్యగారుచెప్పినవిషయాన్ని స్పీకరుగారు చదివి వినిపించారు అన్నారు. లాండ్ రెవెన్యూ కలెక్టు గాదు, ఇట్లారిజార్ట్ చేయాలన్నతరువాతడెప్యూటసెక్రటరీనాకువ్రాసిపంపించడం జరిగింది. The Deputy Secretary has noted that the intention of the Minister is not to resort to coercive meteods. So, let us give wireless. The samd deputy Secretary to whom I have given orders orally has recorded on the file. He himself has done it. ఈ రకంగా మేసేజస్ వెళ్లాయి. హౌస్‌ని మిస్‌లీడ్ చేయడముకన్న పెర్మిషన్ తీసుకొని మరునాడు చెబుతాను అన్నాను. కనుక నా ఇన్‌టెన్షన్‌లో దురుద్దేశ్యము కాని, రైతులను హెరాస్‌మెంట్ చేయాలని కాని కాదు అని మనవిచేస్తున్నాను.

re: (ii) Placing of records about D.K.W. College, Nellore.

Sri M. Venkaiah Naidu:—On 15 9.1978, last year during Budget Session, Hon'ble Minister for Education promised to the House that he will place the reeords of the DKW College Nellore on the Table of the House. This is the second Budget Session now, he has not placed them on the Table of the House. We request the Minister to answer.

10-50 a.m. శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—నాకు జ్ఞాపకం వున్నంతవరకూ ఇదే విషయంపై ఒక ప్రశ్న సభలో రాబోతున్నది, ఆ రోజు పెడతామనే ఉద్దేశంలో వున్నాను. అంతకుముందే కావాలంటే కూడా పెట్టటానికి సిద్ధంగా వున్నాను. ఆ ప్రశ్న ఈ సెషన్‌లో రాకపోయినా పెట్టటానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు :—ఆ ప్రశ్న రాకముందే పెడితే చర్చించటానికి వీలుంటుంది.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—వారం రోజుల్లో పెడతాను.

## PAPERS LAID ON THE TABLE

Notifications u/ss. 14, 14-B, 14-c and 217 of the A.P.G P, Act, 1964.

Sri M. Baga Reddy :—Sir, I beg to lay on the Table copies of the following notification with which certain rules have been made under sections 14, 14-B, 14-C' and 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964 and which has been published in the Andhra Pradesh Gazette as required under subsection (5) of Section 217 of the said Act.

| | |
|---|---|
| G. O. Ms No. 986, Panchayat Raj (Elections-I) Department, Dated 30-2-1978. | Published at pages 1.34 of the Rules Supplement to Part-V s Extraordinary of Andhra Pradesh Gazette dated 30-9-1978. |

Copy of O O Ms. No 626 G, A, D. (OL.I) Dated 23. 10.78.

Sri B. Venkatarama Reddy —Sir, I beg to lay on the Table a copy of the G O. Ms. No 626, General Administration (OL–I) Department dated 23 10 1978 issued under section 5 (1) of the Andhra Pradesh Official Language Act, 1966 and as laid down in section 8 (2) of the said Act.

Annual Report of the A.P.S. Seeds Development Corporation Limited for the year ending 30-6-977

Sri Y Venkat Rao :—Sir, I beg to lay on the Table a copy of the Annual Report of the Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year ending 30-6-1977 together with the Audit Report and the comments of the Comptroller and Auditor General of India thereon, in compliance with the provisions of Section 619 A (S) of the Indian Companies Act, 1956.

Copy of G. O. Rt. No. 23 F and R. D. (For.III) Dt. 6-1-1978.

Sri N.M. Nizam Vali :– Sir I beg to lay on the Table a copy of the G O Rt No. 23, Forests & Rural Development (For.III) Department, dated 6-1-1978 (as subsequently corrected) and published at page 129 of A. P. Gazzette issue No. 5 dt. 2-2-1978 as required under sub-section 3 of the Section 68 of the Andhra Pradesh Forest Act 1967

Mr. Speaker :—Papers laid.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—విశాఖ పట్టణ స్టీల్ ప్లాంట్ వెనుకబడిందని పత్రికలలో వచ్చింది. నేను దానికి సంబంధించింది 329 క్రింద ఇచ్చాను. అది చాలా ముఖ్యమైన విషయం.

మిస్టర్ స్పీకర్ :—ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా తీసుకు వస్తామని మీకు చెప్పాము.

## GOVERNMENT BILLS

### The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1979.

Sri M Baga Reddy —Sir, with your permission and on behalf of the Minister for Major Irrigation and Commercial Taxes I move for leave to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1979

Mr. Speaker :—The motion moved. The question is:

"That leave to introduce the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1979 be granted".

The motion was adopted and the Bill was introduced.

Mr. Speaker —I am to announce to the House that Amendments to the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1979 will be received upto 3-00 p.m. on Friday the 16th February, 1979

### Andhra Pradesh Excise (Amendment) Bill, 1978 (L A. Bill No. 30 of 1978).

Sri Agisam Veerappa :—Sir, with your permission and on behalf of the Minister for Excise, I beg to move for leave to withdraw the Andhra Pradesh Excise (Amendment) Bill. 1978.

Mr Speaker :—Motion moved The question is:

"That leave to withdraw the Andhra Pradesh Excise (Amendment Bill, 1978 be granted".

The Motion was adopted and the Bill was withdrawn.

### The Andhra Pradesh Tenants and Ryots Protection (Amenment) Bill, 1978 (L.A. Bill, No 31 of 1978)

Sri N. Janardhana Reddy :—Sir, I beg to move for leave to withdaw the Andhra Pradesh Tenants and Royts Protection (Amendment) Bill, 1978.

Sri S. Jaipal Reddy :—Sir, when they have moved it becomes the property of the House. Now they are withdrawing. We want to know the reasons for the withdrawal.

Mr. Speaker :—They have got every right to withdraw the Bill at any stage.

Sri S. Jaipal Reddy :—We will definitaly grant permission but we would like to know the reasons for withdrawal. Is he prepared to tell the reasons?

Sri N. Janardhana Reddy :—We are introducing a self-contained Bill.

Mr. Speaker :—Motion moved. The question is:

"That Leave be granted to withdraw the Andhra Pradesh Tenants and Ryots Protection (Amendment) Bill, 1978."

The motion was adopted and the Bill was withdrawn.

The Andhra Pradesh Land Revenue (Enhancement)
Amendment Bill, 1978 (L.A. Bill No. 29 of 1978).

Sri N Janardhana Reddy :—Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Revenue (Enancement) Amendment Bill. 1978 (L. A. Bill No. 29 of 1978) be taken into consideration".

Mr. Speaker :—Motion moved.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:- అధ్యక్షా, మంత్రిగారు యీ బిల్లును ప్రవేశ పెట్టారు. 11-00 a.m

మిస్టరు స్పీకరు:— వారు మూవ్ చేసే అమెండుమెంట్సు వున్నవి.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—జనరల్ డిస్కషను అయిన తరువాత అమెండుమెంట్సు మూవ్ చేయవచ్చు. ప్రభుత్వం ఏ బిల్లు అయితే మన వద్ద పెట్టిందో ఆ బిల్లు పెట్టడానికి ప్రభుత్వానికి హక్కు లేదని మనవి చేస్తున్నాము, కారణం ఏమంటే గవర్నరుగారి అడ్రసులో ఒక మాట చెప్పి వున్నారు. ఒక హామీ యిచ్చి వున్నారు. అసెంబ్లీలో ఆనాడు ఏదైతే చెప్పారో దానికి నిలబడాలి. ఇంకొక దారిని ఓకప్ చేయడానికి లేదు. ఆ రోజు ఏమి చెప్పారు? My Government has decided to give exemption from payment of land revenue in respect of dry lands upto 5 acres and wet land upto 2 1/2 acres. ల్యాండు రెవిన్యూ dry lands అయితే upto 5 acres and for wet lands upto 2 1/2 acres యిది చెప్పారు. అది గవర్నరు అడ్రసులో వున్న భాగం, అందులో యింకేమి చెప్పారు. in order to give relief to small and marginal farmers. Exemption will be in respect of land revenue component only

ఆ మాట కూడ యిందులో వుంది. ల్యాండు రెవిన్యూ భాగం మాత్రం, అన్నారు. ఆ రోజు చెప్పిందేమిటి అంటే సెస్సులు వున్నవి, ఆ సెస్సులు రైతుల నుండి వసూలు చేస్తాం, ఆ సెస్సులకు మాత్రం మినహాయింపు లేదు, ల్యాండు రెవిన్యూ మాత్రం రద్దు చేస్తున్నామని అది దాని తాత్పర్యమని చెప్పానికి మాకు

చెప్పి యిప్పుడు ల్యాండు రెవిన్యూ మొత్తం పోదు, నూటికి 20 వంతులు పోతుంది, 80 వంతులు వుంటుందనే సవరణతీసుకు వచ్చి మీకు అదిచేశామని మభ్య పెట్టి ఆంధ్ర ప్రజానీకాన్ని యీ రకంగా దగా చేసే పరిస్థితి మంచిది కాదని మనవి చేస్తున్నాను. రైతాంగాన్ని ఎందుకు మోసం చేస్తారు ? యివ్వదలచుకోకుంటే వేరే విషయం. ఇస్తామని అమలు చేయడం లేదు. చెప్పింది ఒకటి చేస్తున్నది ఒకటి. ఈ రకమైనటువంటి పని చేస్తే బాగా లేదు. అమెండుమెంట్సు పెట్టారు. చూడండి. ఇందులో డ్రై ల్యాండుకు అయితే it shall be exempt from the land revenue and the additional land revenue payable in respect of dry lands అని పెట్టారు. బాగుంది. కాని వెట్ ల్యాండు అయితే గవర్నరు అడ్రసులో వున్నది మనవి చేస్తాను. The land revenue in respect of 2 1/2 acres of wet land. ఇది వుంది. అందులో ఎగ్జంప్షన్ దేనికి యిచ్చారు ? to give exemption from payment of land revenue in respect of 2 1/2 acres of wet land యిది వుంది. ఆ సెంటెన్స్ యిక్కడ పెడితే సరిపోతుందా ? చాలదు. అది పెట్టలేదు. అది మార్చారు. కొత్తది పెట్టారు. ఏమటి ? The dry assessment component of the land revenue యిది పెట్టారు. and the additional land revenue payable in respect of the wet lands. గవర్నరు అడ్రసులో చెప్పిన మాటలు యిక్కడ ఎందుకు పెట్టలేదు, ఏమైనా బాగా వుందా అని అడుగుతున్నాను. రెండున్నర ఎకరాల లోపు వున్న వల్లం భూమికి రద్దు చేస్తున్నామని ఒకసారి తరువాత కాలేదని నూటికి 80 వంతులు శిరువా వసూలు చేస్తామని యీ పద్ధతిలో దొడ్డిదారిన వసూలు చేసే నైతిక హక్కు యీ ప్రభుత్వానికి లేదు. ఇది చాలా దారుణమైనటువంటి విషయం. గవర్నరు ప్రసంగంలో చెప్పింది ఒక మాట బిల్లులో వచ్చింది యింకొకటి. రెండు రకాలుగా వుండవచ్చా అనేది అధ్యక్షులవారు పరిశీలించి నిర్ణయం ప్రకటించవలసి వుంటుంది. ప్రాక్టికల్‌గా ఎంతవరకు అమలు జరిగిందనేది చూడాలి. దేశము మొత్తం మీద ఏ ప్రాంతములో అయినా రెండున్నర ఎకరాల వల్లం, అయిదు ఎకరాల మెట్టకు శిస్తు రద్దు అమలు జరిగిందా అని అడుగుతున్నాను. ఏ ప్రాంతములో కాలేదని ఖచ్చితంగా రుజువు చేస్తాను, మా ప్రాంతంలో ఏ గ్రామములోను అమలు చేయలేదు, ప్రతి గ్రామములోను శిస్తులు వసూలు చేస్తున్నారు ఎందుకు ? మీరు చెప్పింది ఏమిటి ? చేసింది ఏమిటి ? అమలు జరుగుతున్నది ఏమిటి ? నిన్నగాక మొన్న జయ్యపురెడ్డిగారు రసీదులు చూపించారు. నా వద్ద కూడ వున్నవి. ఎందుకు చూపించడం లేదంటే కాదని చెప్పడానికి

మంత్రిగారు సాహసించరని. ప్రస్తుతానికి రెండు రసీదులు చూపుతున్నాను. కావాలంటే రెండు వేలు చూపిస్తాను. రెండున్నర ఎకరాల లోపు వున్న వారి నుండి శిస్తులు వసూలు చేసిన వుదాంతాలు కోకొల్లలు. ఒక ప్రక్క శిస్తు రద్దు చేశామంటున్నారు, రెండవ ప్రక్క వసూలు చేస్తున్నారు. ఏమి బాగుంది? మిక్కిలి ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేశారు, అలా వసూలు జరిగి వుంటే వాపసు చేయిస్తామని సంతోషం. వసూలు చేశారని దీనివల్ల గుర్తించారు. వాపసు చేయడం మంచిదనే సూత్రాన్ని అంగీకరించారు. చాల సంతోషం. మంత్రిగారికివున్న అనుభవములో చెప్పమనండి. మెట్ట నుండి రు. 8—75 లు వసూలుచేసిన సంగతు లున్నవి. వచ్చే సంవత్సరానికి ఎడ్జస్ట్ చేస్తారట, ఔతుందా? ఆ గ్రామ వుద్యోగినుండి తిరిగిముడుతుందా మినహాయింపులు చూపెడతారా? అది అమలు జరుగుతుందా? కళ్లు తుడవడానికి మాటలు అన్నారు; తప్ప అది అమలు జరుగదు. ఉద్దేశము త్రికరణశుద్ధిగా అమలు జరుపాలంటే ఒక పని చేయండి. ఈ ప్రకటన చేసినప్పటికి అన్ని జిల్లాలలో మెట్ట, పల్లాలనుండి ఏ ఏ గ్రామములో ఎంత శిస్తు వసూలు చేశారో కనీసం అసెంబ్లీ అయ్యేలోపల ప్రకటన చేయమనండి. పది వేలు వసూలు చేశాము, అయిదు వేలు వసూలు చేశామని ప్రకటన చేయమనండి. అప్పుడయితే వచ్చే సంవత్సరం ఎడ్జస్టు చేసుకుంటారని అనుకుంటాము. అంతేగాని ఏ రైతుకు ఆ రైతు యిండివిడ్యువల్‌గా వెళ్ళి రెవిన్యూ అధికారుల చుట్టూ తిరిగి ఎడ్జస్టు చేసుకుంటారంటే అయ్యే పనికాదు. రైతాంగాన్ని మోసపుచ్చడానికి కపట నాటకం ఆడారని, కష్టం అని తోచినప్పటికి, చెప్పక తప్పడంలేదు. గవర్నరు గారి ప్రసంగములో చెప్పింది ఒకటి బిల్లులో ప్రకటించింది ఒకటి. వారి వుద్దేశము ప్రకారము అమలు చేశారంటే చేయలేదు రెండువ్నర ఎకరాలు వున్నటువంటి రైతులకు జాయింటు పట్టాలు వున్నవి. 20 మంది చిన్న రైతులు వుంటారు, మొత్తం పట్టా చూస్తే 50 ఎకరాలు వుంటుంది. వ్యక్తిగతంగా రెండున్నర ఎకరాలు వుంటే ఆ రైతుకు రిమిషను రాదట. పట్టేదారు అయితే యిస్తారట. 11-10 a. m.
ఈ రకమైనటువంటి క్లారిఫికేషన్స్ పెట్టి రైతుల ప్రాణాలు తీసి వసూలు చేసినటువంటి ఘటనలు వున్నాయి ఇండివిడ్యువల్ రైతు అని ఉండాలి, పట్టాదారు అని కాదు. కావాలంటే పట్టాను విభజన చేయండి. ఇది ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చాము. ఇది అన్యాయంగా ఉంది. దారుణంగా ఉంది. దీనికి క్లారిఫికేషనులు పంపించారు. జాయింటు పట్టా అయినా చిన్న రైతు అయితే మీకు కూడా మినహాయింపు ఉంటుందని అన్నారు, సంతోషించాము, వస్తుందని అనుకున్నాము. జాయింటు పట్టాగా ఉన్నటువంటి చిన్న రైతు ఒక డిక్లరేషను మీద తహశీల్దారు దగ్గర దాఖలు చేయాలట. జాయింటు పట్టాలు కాని, సింగిల్ పట్టాలు కాని భూమి ఒకరికన్నా ఎక్కువ ఆసామీల అనుభవంలో ఉంటే ఆ ఆసామీలు తమ యొక్క వాటాలను తెలియజేస్తూ జాయింటు డిక్లరేషను, పట్టా నెంబరు మరియు పట్టా విభజన పర్యంతం శ్రీ తాలూకా తహశీల్దారు వారికి దాఖలు చేయవలయునట. పట్టా సబ్ డివిజను, జాయింటు డిక్లరేషను, పట్టా విభజన—ఇవన్నీ కూడా దాఖలు చేయాలట. అట్లాగ దాఖలు చేసిన తరువాత

శిస్తులు మినహాయింపులు చేస్తూ ఆనాడు తహశీల్దారుగారు ఉత్తర్వులు జారీచేస్తారు. ఆ ఉత్తర్వులు జారీచేసిన తరువాత ఆయనకు వస్తుందట. అలాగ ఎక్కడైనా జరిగిందా? డిక్లరేషన్సు ఇవ్వడం సాధ్యం అవుతుందా? ఈడిక్లరేషనకు మా జిల్లాలోని ఒక తాలూకాలో ఇచ్చినటువంటి ఫారం తీసుకొని వచ్చాను. మీరు చూడడంకోసం ఒక కాపీ తమకు పంపిస్తున్నాను అధ్యక్షా. ఇది రెండు పేజీలు ఉంది. (స్పీకరుగారికి ఒక కాపీని అందజేసారు) ఇందలో 20 కాలమ్స్ ఉన్నాయి, వరుస నెంబరు, పట్టా నెంబరు, పట్టాదారు లేక వాటాదారు పేరు, మెట్టభూమి వివరం, సర్వే నెంబరు, సబ్ డివిజను విస్తీర్ణం, 1967 వ సంవత్సరం అదనపు భూమిశిస్తు, శిస్తు, పల్లపు భూమి వివరం, సర్వే నెంబరు, సబ్ డివిజను, ఇంకా విస్తీర్ణం, ఇంకా సెస్ - ఏదో, ఏదో మొత్తం రెండు పేజీలు ఉంది. ఇది చిన్నకారు రైతు నింపి సంతకంపెట్టి తహశీల్దారు దగ్గరకు వెళ్ళి ఇస్తే వారు మళ్ళీ విలేజి ఆఫీసరు దగ్గర వెరిఫై చేసిన తరువాత, ఇది నిజం అని నిర్ధారణ అయిన తరువాత ఒక ఉత్తర్వు జారీ చేస్తారట అప్పుడు అతనినుంచి సెస్ వసూలు చేయవలసిన అవసరం లేదని అన్న తరువాత ఈ సెస్ మినహాయింపు వారికి వర్తిస్తుంది. అంతవరకు వారు చెల్లిస్తూ ఉండాలి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :—ఏమి చేయమంటారో చెప్పండి.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—మీరు చెప్పింది మీరు అమలు చేయకపోతే రిజైన్ చేయండి. మీరు అనుకున్నది అమలు చేయకపోతే పదవిలో మీరు కూర్చోవద్దని మనవిచేస్తున్నాను. మీ మీద నాకు సంపూర్ణమైన విశ్వాసం ఉన్నటువంటి వ్యక్తిని. చాలా బాధతో ఈ మాటలు అంటున్నాను.

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి :—దానికి ఏమి చేయమంటారో సలహా ఇమ్మని రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—సలహా కూడా ఇస్తాను. మీరు చేసింది బాగుండలేదని చెప్పడానికి ఉన్నాము. సలహా ఇవ్వడానికి ఉన్నాను. ఈ రోజున ఇన్ని చిక్కులు పెట్టి, ఇన్ని బాధలుపెట్టి ఏమి చేయమన్నారు అంటున్నారు మీరు గ్రామాధికారికి అధికారం ఇవ్వండి. 2 1/2 ఎకరాల లోపు భూమి ఉన్నవారి దగ్గర శిస్తు వసూలు చేయనక్కరలేదని విలేజి ఆఫీసరుకు అధికారం ఇవ్వండి. మా జిల్లా పరిషత్‌లో సమావేశం జరిగినప్పుడు విలేజి ఆఫీసర్సుకు ఏమి ఉత్తర్వులు ఇస్తున్నారో మాకు తెలియడం లేదు కాబట్టి మీరు ఇచ్చినటువంటి ఉత్తర్వులు గ్రామంలో దండోరా వేయించమని అన్నాము, అలాగే అన్నారు. మీరు 2 1/2 ఎకరాల లోపు భూమి ఉందని లెక్కలలో నమోదు అయి ఉంటే మీరు శిస్తు చెల్లించవలసిన అవసరం లేదని ఆ గ్రామంలో దండోరా వేయించండి. వారికి తెలుస్తుంది మీరు అనుకున్నటువంటి సిద్ధాంతం అమలు జరుగుతుంది, ఈ సలహా రెవిన్యూ మినిస్టరు గారికి ఇస్తున్నాను. మీరు

చేయదలచుకుంటే ఏ గ్రామంలో ఏ రైతు దగ్గర వసూలు కాకుండా చేయండి. నేను చెప్పిన పద్ధతి బాగుండకపోతే మీకు తోచిన పద్ధతి చేయండి కాని పుచ్చుకోనడం చేయవద్దు. ఎట్లా చూపించమని అడగకండి. 2 1/2 ఎకరాల లోపు ఉన్నటువంటి రైతు అయితే మీరు వదలిపెట్టండి. ఇంకొక ఉత్తర్వు కూడా చదువుతాను ఒక సర్క్యులర్ జారీ చేశారు 19-12-78న అనకాపల్లి నుంచి తహశీల్దారు గారు ఆ సర్క్యులర్‌ను జారీచేసారు. వారు అందులో ఏమి అన్నారంటే ప్రతి రైతు 5 ఎకరాల మెట్ట కాని 2 1/2 ఎకరాల పల్లం భూమి కాని కలిగి ఉంటే ఇటువంటి మినహాయింపు వస్తుందని చెప్పారు, కాని వెంటనే 31-12-78న ఇంకొక సవరణ పంపించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఇచ్చిన ఆర్డినెన్సు ప్రకారం ప్రతి రైతుకు అనే బదులు ప్రతి పట్టాదారుకి అని ఇంకొక క్లారిఫికేషను ఇచ్చారు. మళ్ళీ గోల పెడితే డిక్లరేషను ఇవ్వాలని తెలియపరిచారు. మీరు ఏదైతే అనుకున్నారో ఆ ఆబ్జెక్టివు నెరవేరడం లేదు. అది అమలు జరిగేట్లు చూడండి, లేకపోతే మీరు ఏమి చేస్తున్నారో అది సవరించండి. మేము చెబితే మీకు కోపం ఎందుకు ? మీరు అనుకున్నటువంటి ఆశయం నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య.—అధ్యక్షా. ఈ లాండు రెవిన్యూమీద గవర్నమెంటు చాలా సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను. గత సంవత్సరం గవర్నరు గారు తన ఉపన్యాసంలో చెప్పినదాని ప్రకారం మేము ఈ బిల్లును తెచ్చాము అని అన్నారు. ఇదివరకు శాసనసభలో ప్రవేశపెట్టాలని అనుకున్నా శా. స. భకు తగిన అవకాశం లేకపోవడంవల్ల ఆర్డినెన్సు తెచ్చాము. ఇప్పుడు చట్టం రూప లో తెచ్చే దానికి ప్రయత్నం చేస్తున్నామని గవర్నమెంటు చెప్పుకోవచ్చు. ఆనాడు గవర్నరు గారు చెప్పింది శాసనసభలో చర్చించాము. లాండు రెవిన్యూ అంటే ఏమిటి, వాటర్ రేటు అంటే ఏమిటి అని క్లారిఫికేషన్సు వచ్చాయి. 2 1/2 ఎకరాల లోపు మాగాణి ఉన్న రైతుకు, 5 ఎకరాల లోపు కుష్కి, మెట్ట ఉన్న రైతుకు పూర్తిగా పన్నులు తీసివేస్తారని ప్రజలలో కోరిక వుంది ఈ శాసనసభలో సెస్‌లు గురించి చర్చించినప్పుడు పాస్ బుక్కు ఇవ్వడంతోనే వారికి రికార్డ్ ఆఫ్ రైట్ ఉంటుంది కాబట్టి ఈలోపున 5 పైసలు మాత్రమే నామక వసూలు చేస్తామని ముఖ్యమంత్రి గారు అన్నారు. డ్రైయినేజి సెస్ మొదలయినవాటి గురించి కూడా సరయిన క్లారిఫికేషన్సు లేక 5 పైసలు మాత్రమే వసూలు చేస్తామని చెప్పారు. కాని 11-20 a. m. ఈరోజు అదికాదు సమస్య. మేము గతపర్యాయం చేస్తామని చెప్పింది చేస్తున్నామా లేదా అని కాదు. ప్రజలు ఆశించింది, మనం ఇచ్చిన వాగ్దానాలనుబట్టి ప్రజలు కోరింది, ఆశించింది, ఎదురు చూస్తున్నదిమాత్రం కనీసం రెండున్నర ఎకరాలలోపు వున్న మాగాణీ రైతుకు ఐదు ఎకరాల లోపు వున్న మెట్ట రైతుకి దాదాపు పన్నులు అన్నీకూడా పోతాయి అని. కాదయ్యా మేము క్లారిఫికేషను ఇచ్చాము, ప్రజలు ఆరకంగా అనుకుంటే పొరపాటు, మమ్మల్ని ఏమి చేయమంటావు అని గవర్నమెంటు చెప్పవచ్చు. నేను ఆ వాదంలోనికి పోదలచుకోలేదు. ఈ రెవిన్యూ మంత్రిగారికి క్యాబినేట్ ఎంత అధికారం యిచ్చారో నాకు తెలియదుగాని,

ఏదయినా సూచనలు చేసేదానికి, లేకపోతే అంగీకరించేదానికి రెవిన్యూ మంత్రికి అధికారం ఉందో లేదోగాని దీనిలో ఒకవేళ క్యాబినెట్ కి పోయినా కొంప మునిగి పోయింది ఏమీ లేదు; ఇప్పటికి ఒక సంవత్సరంనుంచి దీనిని చేయాలని పెట్టుకున్నామని మీరే అంటున్నారు. అటువంటప్పుడు ఇంకోరోజు, రెండు రోజులు తీసుకొని దీనిని క్యాబినెట్ లో పెట్టనిదే దీంట్లో మౌలిక మార్పులు చేయటానికి సాధ్యం కాదని రెవిన్యూ మంత్రిగారు తన అసహాయతను తెలియజేస్తే దీనిని మీరు వాయిదా వేసి 19 వ తెదీన తీసుకోవచ్చు 15 వ తేదీ ఒకటి 19 ఒకటి రెండు రోజులు అవుతుంది. అప్పుడు తీసుకున్నాగాని మేము కోరిన సవరణలతో మీ కేబినెట్ చేత అంగీకరింపడినట్టయితే దానిని పెద్ద చర్చ లేకుండా ఒక 15 నిమిషాలలో పాస్ చేయగలమని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధాన సమస్య ఈ మంత్రివర్గం ఇంతవరకు గుర్తించలేదేమిటి? 2 1/2 ఎకరాల మాగాణి-నేను రెండు పంటలు పెద్ద వ్యాపార పంటలు పండేవాటిని గురించి మాట్లాడడము లేదు-2 1/2 ఎకరాల మాగాణి, తరి భూమి సామాన్యంగా వ్యవసాయ ఖర్చులు పోను ఎకరానికి వెయ్యి రూపాయలు రావడం అంటే చాల ఎక్కువ వచ్చిందనే అందరూ అంగీకరిస్తారు. మంత్రిగారుకూడా వెయ్యి రూపాయలకన్నా ఎక్కువ వస్తుందని చెప్పలేరు మంచి భూమి ఉండి అన్ని సక్రమంగా వచ్చి తెగుళ్లు రాకుండ కనీసమైన, న్యాయమైన ధర గిట్టుబాటు అయితే అప్పుడు 2,500 రూపాయలు వస్తుంది. 1,500 రూపాయలు అంటే నెలకు 200 రూపాయలు అన్నట్లయితే అతను రైతు అంటామా, లేకుంటే ఒక కూలీ అంటామా అచ్చ దరిద్రుడు అంటామా, మంత్రిగారే చెబితే బాగుంటుంది నెలకు 200 రూపాయలు కూడా రానటువంటి రైతు, పేరుకు రైతు, చాలా బ్రహ్మాండముగా 2 1/2 ఎకరాల ఆసామి. కాని దరిద్రుడు, అచ్చ దరిద్రుడు. అతనిమీద మాగాణికి భూమి శిస్తు, లాండు రెవిన్యూ ఇంగ్లీషు పదం. భూమి శిస్తు, నీటి తీరువా సెస్సులు, దురదృష్టవశాన కృష్ణ ఉభయ గోదావరి జిల్లాలలో పుట్టినట్లయితే డ్రయినేజి సెస్సు (ఎందుకంటే మాగాణి కాబట్టి) వీటన్నిటికీ కలిపి ఎకరానికి 68 రూపాయలు, 80 రూపాయల దాకా అవుతుంది అనేది గవర్నమెంటు లెక్క. ఒక పంటకి. రెండు పంటలు అయితే మరొక 60 రూపాయలు అంటే 140 రూపాయలు అవుతూ ఉందని చెప్పి. అంటే పన్ను రూపముగానే 2 1/2 ఎకరాకు, ఒక పంట పండే భూమి తీసుకున్నా కూడాను డ్రయినేజి సెస్సు కూడా కలిపి ఒక 200 రూపాయలు, ఒక పంటకి 200 రూపాయలు లేక 175, 176 రూపాయలు వసూలు చేస్తే, 2400 రూపాయల ఆదాయం వచ్చే మనిషికి 200 రూపాయలు పన్ను వేస్తే నూటికి 10 శాతం వేస్తూ ఉన్నారు అన్న మాట. ఇది ఏ రకంగా న్యాయమైన పన్ను. 2,500 వచ్చే వాడి మీద, 10,000 రూపాయలు వస్తే కూడా ఇన్ కం టాక్సు వేయకుండా మినహాయిస్తూ ఉన్నారు. అతని, వ్యాపారం ఖర్చులు, తెచ్చిన డబ్బు మీద ఇంటరెస్టు రేట్సు అన్నీ మినహాయించి. ఒక ఫ్యాక్టరీ యజమాని కానివ్వండి, ఒక వ్యాపారస్తుడు కానివ్వండి ఒక ఉద్యోగస్తుడు కానివ్వండి పది వేల రూపాయల దాకా సంవత్సరానికి ఆదాయం వచ్చే

వారికి ఇన్‌కంటాక్సు లేకపోతే 2,400 రూపాయల ఆదాయం వచ్చే ఒక రైతుకి 200 రూపాయలు, 10వ వంతు పన్ను వేసే దానిలో 8 రూపాయలు ఎకరానికి మినహాయిస్తున్నాము అని చెప్పుకోవడం, మేము వెనుకబడిన, హరిజన గిరిజన, షెడ్యూల్డ్ కులాలకి పేద వారికి సన్నకారు రైతులకు, వారి అందరిని బాగు చేసేందుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పి (ఈ రోజు గవర్నరు చేత మీరు చెప్పించిన ఉపన్యాసంలో కూడా చెప్పి) దానికి మొదటి గుర్తుగా ఆ ఉపన్యాసము మీద నిన్న చర్చ ముగించాము, ఈ రోజు మేము సన్నకారు రైతుల మీద పన్ను ఇంత వేయబోతున్నాము; ఇది వరకు 200 వేసేవారము, ఇప్పుడు 8 రూపాయలు తగ్గించబోతున్నాము, 20 రుపాయలు తగ్గించబోతున్నాము అని చెప్పుకోవడం ఇది మాత్రం గవర్నమెంటుకి ఏ రకంమీ గౌరవము? 250 మంది ఉన్నారు మీరు అంతా ఈ 250 మంది చేసిన ఘనకార్యము ఏమిటంటే మేము రూ.250లు పన్ను సన్నకారు రైతులకు తగ్గించడానికి రికమెండు చేశాము అని చెప్పుకోడానికి అయితే నాకు అభ్యంతరము లేదు. అందుకని గవర్నమెంటుని సీరియస్‌గా ఆలోచించమని చెబుతున్నాను. ఈ పన్నుల విషయంలో ఇచ్చినవాగ్దానాల ప్రకారం చేశామాలేదా 11-30 a. m.
అనేది చూడాలి. ప్రతిపక్షాలు అన్నీ ఇచ్చిన సవరణలు చూస్తే 5 ఎకరాల మాగాణి 10 ఎకరాల మెట్ట ఉన్నవారికి ఎలాంటి పన్నుల వసూలు చేయకూడదని కోరుతున్నారు: 5 ఎకరాల మాగాణి ఉన్నవారికి 5 వేల రూపాయలు ఆదాయము వస్తుందని అనుకున్నా అటువంటివారి మీద పన్నులు వేయకూడదు. నెలకు 400 రూపాయలు కనీసం ఖర్చులు పోను నికర ఆదాయం ఉన్నటువంటి వారి మీద పన్ను వసూలు చేయము, మిగిలిన ఏమైనా తగ్గించుకుంటాము, మిగిలినవారి మీద పన్నులు పెంచుకుంటాము, ఈ పావర్టీ లైను క్రింద ఉన్న దరిద్రులమీద పన్నులు వేయము అని నిర్ణయం తీసుకున్నప్పుడు ఈరకంగా రైతాంగం మీద పన్నులు వసూళ్లు అర్థంలేదు ప్రభుత్వం ఆలోచించి 5 ఎకరాలు మెట్ట రెండున్నర ఎకరాలు మాగాణి ఉన్నవారి మీద ఏ రకమైన పన్నులు వేయమని ఒకేసారి కేబినెట్ నిర్ణయం తీసుకుంటే పదేపదే ఈవిధంగా రైతాంగం, ప్రజలు అలజడి చేయకుండా ఉంటారు. మా సవరణ ఒకటే- 5 ఎకరాలు తరి 10 ఎకరాలు ఖుష్కి వరకు ఎలాంటి పన్నులు లేవని ఈ బిల్లులోనే తెండి. మీరు తిరిగి కేబినెట్‌లో ఆలోచించి ఆ విధంగా నిర్ణయం తీసుకోండి. అది కనుక మీరు తోసేస్తే కనీసం మీరు చెప్పిన రెండున్నర ఎకరాలు మాగాణి, 5 ఎకరాలు మెట్ట ఉన్నవారికి ఎలాంటి పన్నులు వేయకుండా, ప్రతిపక్షాల న్యాయమైన కోరికను అంగీకరించండి. తిరిగి కేబినెట్‌లో చర్చించేదాకా ఈ బిల్లును వాయిదా వేయండి. మీరు వసూలు చేసే ల్యాండు రెవెన్యూ ఎంత? 36 కోట్లకు ఎక్కువలేదు. దాంట్లో 7 కోట్లు ల్యాండు రెవెన్యూ వసూలు చేయడానికి ఖర్చు పెడుతున్నారు. మిగిలింది 29 కోట్లు. మంత్రి అంటారు ఎక్కడో ఒక చోట వరదలు వస్తాయి. అనావృష్టి వస్తూ ఉంటుంది, రెమిషన్ ఇవ్వాలి, [illegible] ఉంటాయి అవి... అది ఒక 4 కోట్లు పోతుంది అనుకుంటే నికరంగా 25 కోట్లు వసూలు చేయడానికి [illegible]

మంది చిన్నచిన్న రైతులను ఎన్నో లక్షల మందిని, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 21 జిల్లాలలో ఎన్నో దౌర్జన్యాలు చేసి ఏమి మీరు సాధించే ఘనకార్యం? మీరు ఇది వరకే పర్చేజ్ టేక్సు వేస్తున్నారు. ధాన్యం మీద, ప్రతి పంట మీదకూడా అటువంటిది ఉన్నప్పుడు అమ్ముకునేది పెద్దపెద్ద రైతులు. 5 ఎకరాలు లోపు రైతులు పన్నులు కట్టేందుకో బ్యాంకు రుణాలు కట్టేందుకో, పెనాల్టీ వడ్డీలు కట్టేందుకో కొంత అమ్ముకుంటారు. కొంత పన్ను గ్రేడెడ్ పర్చేజ్ టేక్సు వేస్తే ఈ 25 కోట్లు దాంట్లో భర్తీ చేయవచ్చు. అటువంటి పద్ధతి ఆలోచించాలి గాని చిన్న రైతును ఏడ్పించి, రెవిన్యూ ఉద్యోగస్తులను వారి మీద విచ్చలవిడిగా తోలి దౌర్జన్యంగా జప్తులు చేయిస్తే ఎట్లా? మీరు పదేపదే చెబుతున్నారు రికమెండర్సు పంపుతున్నాం, ప్రకటనలు చేస్తున్నాం, మెమోలు పంపుతున్నాం, చివరికి వైర్లెస్ మెసేజ్ కూడా పంపుతున్నాం అని. అయినా దరదృష్టవశాత్తు పాడిగేదెలను కూడా జప్తు చేస్తున్నారు. అందుచేత మేము కోరేది ఏమంటే మంత్రిగారు ఆలోచించి తప్పకుండా కేబినెట్‌లో పెడితే మీ వెనక ఉన్న సభ్యులు ఎంతో సంతోషిస్తారు. మీరు విప్ ఇవ్వకుండా ఫ్రీ ఓటింగ్ చేయమంటే ఎవరైనా రెండున్నర ఎకరాల రైతు మీద 80 రూపాయలు వసూలు చేయమంటారేమో తెలుస్తుంది. అందుచేత ఈ బిల్లు ఇప్పుడే పాస్ చేయాలని పెట్టుకోకుండా మేము ఈ సూత్రాన్ని అంగీకరిస్తాము. తిరిగి కేబినెట్‌లో చర్చిస్తాము, అనుకూలంగా చేస్తాము అని చెబితే ఈ బిల్లు వాయిదా వేయవచ్చు. మంత్రిగారిని ఆలోచించమని కోరుతున్నాను. ఇప్పుడు ఈ బిల్లు పాస్ చేయండి, తరువాత ఇంకో బిల్లు తెద్దాము అంటే ఇప్పటికి ఏదో పబ్బం గడుపుకొని తరువాత మరచిపోవడం జరుగుతుంది నిజంగా ఆ ఉద్దేశ్యం మీకు ఉంటే సభకు గౌరవం, మంత్రివర్గానికి ప్రతిష్ట పెరుగుతుంది. ప్రజలకు కొన్ని సౌకర్యాలు కలిగితే అధికారంలో ఉన్న పార్టీ ప్రతిష్ట పెరిగితే మాకు సంతోషమే. ప్రజలకు కొన్ని రాయితీలు వస్తే మాకు చాలు. లేదా మీవారందరికి ఫ్రీ వోటింగ్ ఇవ్వండి. ఏది న్యాయమని తోస్తే అది చేయమని చెప్పండి. ప్రజలు అర్థం చేసుకుంటారు బలవంతంగా ఒక పార్టీ కాకుండా ఇక్కడ ఉన్న శాసనసభ్యులు ఏరకంగా కోరుతున్నారు అనేది ప్రజలకు తెలుస్తుంది. అందువల్ల ఆరకంగా మీరు ఆలోచించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. పరుశురామ నాయుడు :— అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారి దృష్టికి నేను ఒక విషయం తేదలచుకున్నాను. మన అభిప్రాయాలకు యాక్టులోని మాటలకు సరిపోవాలి. ఇక్కడ స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్ట్సు అండ్ రీజన్సులో మనం ప్రజలకు చేసిన వాగ్దానాలు చాలావరకు స్పష్టీకరణ చేస్తుంది. It reads like this-

"With a view to granting relief to small farmers, the Government have decided to grant exemption from payment of land revenue, in respect of persons holding dry land upto five acres and wet land upto two and half acres" అందులో ఉన్న మాట ఏమంటే పర్సన్‌కు ఆ రిలీఫ్

ఎవరికైతే 5 ఎకరాలు మెట్ట, రెండున్నర ఎకరాలు మాగాణి ఉంటుందో అతని శిస్తు భారం తగ్గించడానికి మన ఉద్దేశమని స్పష్టంగా కనపడుతున్నది. కానీ 1 ఎలో ఉపయోగించిన మాట ఆ ఉద్దేశాన్ని రద్దు చేస్తున్నది. తరువాత వాక్యం కూడా చదివాను. ఇన్ ది కేస్ ఆఫ్ వెట్ ల్యాండ్ ది ఎగ్జెంప్షన్ అని. ఇక్కడ ప్రధమంగా ఎవ్వరి పట్టేదార్ హోల్డింగ్ ల్యాండ్ ఎయిదర్ వెట్ ఆర్ డ్రయ్ ఆర్ బోత్ అన్నారు. ఆ పట్టేదార్, అనే మాట ఈ పర్సన్ అనే మాటకు చాలా భంగకరమయినది ఎప్పుడో తాతలనాడు పట్టా ఉన్నది నా పేరున. అది 5 ఎకరాల పట్టా. గానీ అయిదుగురు కొడుకులు పంచుకున్నారు. 5 ఎకరాలు పంచుకుంటే మనిషికి ఒక ఎకరం వచ్చింది. అతను ఆ ఒక ఎకరం ఏనాటినుంచో అనుభవిస్తున్నాడు అది స్పష్టంగా అందరికి తెలిసిన విషయమే. వేరు వేరు శిస్తులు కడుతున్నారు. కానీ ఈ పట్టాదారు అనే మాట వల్ల అందరికి తెలిసినా, అందరూ అంగీకరించినా, వేరుగా శిస్తు వసూలు చేస్తున్నా ఆ పరిస్థితి పూర్తిగా భంగకరం చేసేటటువంటి రీతిగా జరుగుతున్నది. పట్టాదారుమాట తీసేసి పర్సన్ అనే మాట ఉపయోగిస్తే అభిప్రాయం సరిపోతుంది. ఎసంబ్లీ ఉపన్యాసాలలోను, ప్రకటనలలోను, అనేక చోట్ల రెండున్నర ఎకరాల వల్లం. 5 ఎకరాల మెట్ట ఉన్నవారికి భారం తగ్గిస్తున్నాము ఉపకారం చేస్తున్నాం అనే మాటలు చెప్పాము దానివల్ల వారికి కలిగిన అభిప్రాయం ఏమిటి ? ఆ భారం తగ్గిస్తారు ప్రభుత్వం అనే ఒక అభిప్రాయం కలిగించినది. దానిని వమ్ము చేయడం మంచిది కాదు. ప్రజలు మాకు ఈ లాభం చేస్తామని చెప్పి చేయలేదు అంటున్నారు. భాట్టం శ్రీరామమూర్తిగారు దగా అనే మాట అన్నారు. అది చాలా ఘాటు అయినది. సరైంది కాదు. కానీ ఆశయం వమ్ము చేస్తున్నారు. మన మాటల వల్ల మన ప్రకటనల వల్ల ఏ అభిప్రాయం కలిగించామో, అన్ని శిస్తులు రద్దు చేస్తామనే ఏ అభిప్రాయమైతే కలిగించామో దానిని నిలుపుకోవాలి. పట్టేదారు అనే మాట వాడటం తప్పు. ఇందులో ఆ పదం వదలిపెట్టి మీరు స్టేట్ మెంట్ ఆఫ్ అబ్జక్ట్సులో చెప్పినట్లుగా ఆ పర్సన్ అనే మాట అక్కడ ఉపయోగించండి. అప్పుడే ఆర్డినెన్సు వచ్చింది. ఈ ఆర్డినెన్సు గురించి కలెక్టర్సు తమ అభిప్రాయాలు తెలుపుతూ సర్క్యులర్సు పంపించారు. తాసిల్దార్సు వారి ఇష్టం వచ్చినట్లు దీనికి ఇంటర్ ప్రెట్ చేస్తున్నారు. పట్టా ఎవరి పేరున ఉన్నది అనేది తప్పు. నాకు రెండు ఎకరాలే ఉన్నది అని గోల పెట్టినా వినే దిక్కు లేదు. మన అభిప్రాయాలు ఉద్దేశాలు ఏ లాభం కొరకు దీనిని ఏర్పాటు చేస్తున్నామో ఆ కష్టనివారణే పోయే పరిస్థితి తీసుకు వచ్చే శాసనం తగదని, పట్టాదారు మాట మార్చుకొని పర్సన్ అని ఉపయోగించాలని రెవిన్యూ మంత్రి గారిని కోరుతున్నాను. "the dry assessment component of the land revenue and the additional land revenue payable in respect of the wet lands". అన్నారు. ఈ విధంగా టెక్నికల్ ఏస్పెక్ట్సు ఉన్నాయని మనం మాట్లాడేప్పుడు, ఎసంబ్లీలో చెప్పేప్పుడు చెప్పవచ్చు. రైతుకు రెండున్నర ఎకరాలు వల్లం ఉన్నవారికి శిస్తు రద్దు చేస్తామని స్పష్టంగా చెబుతున్నాము.

11-40 a, m. మరి ఇలాంటి విభాగాలుచేసినందు వల్ల అసలు కొనకు ఏమివచ్చిందిఅంటే మాజిల్లా కలక్టరు గారుసర్క్యులర్ పంపారు మొత్తము మీద శి_లో రు.5లకు రు. 1 తగ్గాలి అన్నారు రు. 1 ఎందుకు అవుతుంది? ఇది ప్రజలకు మంచి చేయబోయి చెడ్డ చేయడమే. మీకు కష్టనివారణ చేస్తామని చెప్పి అందులో ఈ కుంటితనమేమిటి, ఈ పిసినారి తనము ఏమిటి. why this niggardly approach to the problem ? ఇచ్చేది పూర్తిగా ఇవ్వండి. వారిని ఇబ్బంది పెట్టకుండా సంతృప్తి పరచే విధంగా చేయండి. రేపు వాడిదగ్గరకు వెడితే నాకు ఉపకారం చేస్తామని చేసినది ఇదా అంటాడు. అందుచేత దీనికి కూడా కావలసిన అమెండుమేంటు నేను సూక్ష్మ ప్రాయంగా మనవి చేస్తాను, క్లాజు (ఎ) ఉంది దాని దగ్గర "....and the additional land revenue shall be exempted from,' ఉంది. You add "payment" after the word "from at the end. "Payment" అని ఒక మాట చేర్చి తక్కినది అంతా విడిచి పెట్టేస్తే మొతం ఈ శాసనం ప్రకటన వీలైన అభిప్రాయం అందులోకి స్తుంది. అందుకని ప్రజలలో నిరాశ కల్పించకుండా క్లాజు, (ఎ) ఒక్కటే ఉంచి తక్కినది అంతా విడిచిపెట్టి శాసనం యొక్క సదుద్దేశాన్ని ప్రజలకు అందచేసి దాని లాభాన్ని కలుగచేసే మార్గం చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

మిస్టరు డెప్యూటీ స్పీకరు —ఇదివరకే నేను చెప్పినట్లుగా అమెండుమెంట్సు మూవ్ చేస్తే బాగా ఉంటుంది.

శ్రీ సి హెచ్. జంగారెడ్డి (శ్యాంపేట):—నన్ను రెండు మూడు నిమిషాలు చెప్పనీయండి

శ్రీ గౌతు లచ్చన్న:—ప్రొసీజరు మీరు మార్చేయకండి. సెకండు రీడింగు వచ్చేప్పటికి అమెండుమెంట్సు తీసుకుంటారు. ఫస్టు రీడింగులో జనరల్ డిస్కషన్..

Mr Deputy Speaker :—The Rule is clear. A Member can move his Amendment now itself

శ్రీ గౌతు లచ్చన్న :—ఇది రాంగ్ అని నేను అనడం లేదు. ఫస్టు రీడింగులో జనరల్‌గా డిస్కస్ చేసి సెకండు రీడింగులో అమెండుమెంట్సు మూవ్ చేసుకోవడం అనేది రాంగ్ అని తమరు తెలివిస్తారా ?

Mr. Deputy Speaker :—I do not say. What I say is let us avoid duplication of speaches.

శ్రీ గౌతు లచ్చన్న:— అందుచేత సభ్యులకు అవకాశం ఇచ్చే కరక్ట్ నెస్ తమరు ఫాలో కావాలి.

Mr. Deputy Speaker :—As far as possible, Let us avoid duplication of Speeches.

శ్రీ గౌతు లచ్చన్న:— మినిష్టరు గారికి ఏమి ఉన్నది. మీరు ఏమయినా అనుకోండి నా ఇష్టము నాది అంటున్నారు.

శ్రీ పి. సుందరయ్య:—బిల్లు చర్చించడం అన్నదికూడా ఒకటికి నాలుగు సార్లు మంత్రిగారు ఆలోచిస్తారనే మూడు రీడింగ్సు పెట్టారు. ముందుఇంట్రడక్షరీ స్టేజిలో చాలా వకీకమాలిన బిల్లు అయితే కాని అపోజిషన్ వ్యతిరేకించదు. రెండవ స్టేజిలో జనరల్ డిస్కషన్. ఆ జనరల్ డిస్కషన్ అయిన తరువాత Bill is taken for consideration అని మూవ్ చేస్తారు.

Mr. Deputy Speaker : — At the same time you can move the Amendments also

శ్రీ పి. సుందరయ్య:— మంత్రిగారు కన్సిడరేషన్ స్టేజిలో అపోజిషన్ యొక్క, గవర్నమెంటు యొక్క మంచి సవరణలు అంగీకరిస్తారు అంటే......

Mr. Deputy Speaker : — He has no objection.

శ్రీ గౌతు లచ్చన్న:— ఒక ఆక్టు చేయబోతున్నారు. ఇది శాశ్వతముగా ప్రజల మీద అమలు అయ్యే చట్టం ఆటువంటప్పుడు ఆ చట్టాన్ని జాగ్రత్తగా అన్ని దశలలోనూ ఆలోచించి చేయాలనేది ప్రొసీజరు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:—మీరందరూ పెట్టిన అమెండుమెంట్సు అన్నీ మినిస్టరు గారు ఒప్పుకుంటే అన్నీ ఒకేసారి పెట్టి పాస్ చేయవచ్చు కదా అని... శ్రీ జంగారెడ్డి.

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి:— అధక్షా, ప్రపంచములో తెలివికలవాళ్ళు తెలివి తక్కువవాళ్ళను మోసపుచ్చడం అన్నది అందరికి తెలిసిన విషయమే. అందులో ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వం వారికి ఎక్కువ మోసం చేయడం బాగా తెలుసు. కాబట్టి ప్రజలను ఏ విధంగా మోసము చేయాలి అన్నది చెన్నారెడ్డిగారికి, జనార్దనరెడ్డిగారికి అంతకంటే ఎక్కువ తెలుసు. వారు గవర్నరుగారి ప్రసంగములో ఇచ్చినది చూస్తే........

In the objects and Reasons, it is mentioned as follows:—

"With a view to granting relief to small farmers, the Government have decided to grant exemption from payment of land revenue, in respect of persons holding dry land upto 5 acres and wet land upto two and half acres. In the case of wet land, the exemption will be only in respect of the land revenue component of the consolidated wet assessment." ఈ ల్యాండు రెవెన్యూ కంపోనెంటు అనేది. I am unable to understand about this in Telangana area....

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు):- ఇందిరాగాంధీగారి గురించి, చెన్నారెడ్డి గారి గురించి వ్యక్తిగతంగా మాట్లాడడం న్యాయమా ?

శ్రీ సి.హెచ్. జంగారెడ్డి :—ఒట్లు దొబ్బడానికి ప్రజలను ఎట్లా మోసము చేస్తారు అనేది నేను చెపుతున్నాను.

Mr. Deputy Speaker:—Why do you go unparliamentary way ?

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) :—పాయింటు ఆఫ్ ఆర్డరు సార్. వ్యక్తిగతంగా వారు మోసము చేసే వారు అన్న వాదన రికార్డుల నుంచి తొలగించవలసినదిగా కోరుతున్నాను. వక్తుల పేర్లు పెట్టి వారు చెప్పారు. అది చాలా అక్రమమైన విషయం. ఈ పద్ధతిలో అన్ పార్లమెంటరీ వర్డ్సు వాడడం....

Mr. Deputy Speaker:—I request all the Members not to use unparliamentary and indecent words.

శ్రీ బి. రామారావు :—ఇదివరకు అన్ పార్లమెంటరీ వర్డ్సు అంటే మేము ఒప్పుకున్నాము. ఇవి అన్ పార్లమెంటరీ వర్డ్సు కాదా అని నేను అడుగుతున్నాను.

Mr. Deputy Speaker—Let us avoid unparliamentary and indecent words.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—దగా, మోసము అనేవి they are neither unparliamentary nor indecent, words.

Mr. Deputy Speaker :—Let us avoid such words

శ్రీ సి హెచ్. జంగారెడ్డి:—తెలివికలవాళ్లు తెలివి తక్కువ వారిని లోకంలో మోసం చేయడం అనేది సహజ లక్షణం అన్నాను. అదే విధంగా ఈ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటన్న దానికి నిదర్శనముగా చెప్పానే తప్ప వారి మీద వ్యక్తిగతంగా వారు మోసము చేస్తున్నారన్న అభిప్రాయం కాదు. దీనిలో కేవలం లాండు రెవిన్యూ కంపోనెంటు అంటే తెలంగాణా ప్రజలకు అర్థం కావడం లేదు. అసలు మా దగ్గర నీటితీరువ లేదు. నీటి తీరువ లేని దగ్గర లాండు రెవ్యూ కంపోనెంటు తీసుకొచ్చి గవర్నరు స్పీచ్‌లో ఉన్నటువంటి దానికి వ్యతిరేకముగా ఆర్డినెన్సు వచ్చిన తరువాత దానిని ఈ వేళ బిల్లు రూపములో పాస్ చేస్తున్నప్పుడు దీనిని గురించి చర్చించడం తప్పు కాదని మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రాంతానికి సంబంధించినంతవరకు నీటితీరువ కాని భూమి శిస్తు కాని వేరువేరుగా లేదు. ఇప్పుడు ప్రజలకు రెండున్నర ఎకరాల తరిభూమి ఉంటే భూమిశిస్తు రద్దు చేశామని చెప్పి మంత్రులు మొదలు కొని యమ్‌యల్ఏలు వారి తాలూకు మనుష్యులు అందరూ కలిసి చెప్పుకుంటున్నారు గవర్నరు గారి స్పీచ్‌లో ఆ అభిప్రాయం వెలిబుచ్చారు. కాని ఆర్డినెన్సు వచ్చిన తరువాత కలెక్టర్లు, తహసిల్దార్లు, డిప్యూటీ కలెక్టర్లు కాన్ఫరెన్సులు పెట్టుకొని ఇది ఏమి ఆర్డినెన్సు.... అయ్యబాబో.. . అని అప్పుడప్పుడు అనుకోవడం ఎంత తెలివిగా ప్రజలను మోసపుచ్చారు అని వారి ఆఫీసర్లు అనేటటువంటి విషయాలే మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వారు ముందు నమ్మలేదు. ఈ ఆఫీసర్లు అందరూ కలిసి ఈ ఆక్టు చదివిన తరువాత కాని వారికి అర్థం కాలేదు. అర్థం అయ్యాక వి. బి. రాజుగారి కన్నా జనార్ధనరెడ్డిగారు తెలివైనవారని రుజువైంది. ఎందుకంటె వి బి.రాజుగారు అనాడు 10 రూపాయలు లోపు వారికి భూమిశిస్తు రద్దుచేశామని చెప్పి చట్టలో సవరణ చేసుకువచ్చారు. వీరు ఏమో రెండున్నర ఎకరాలు తరి,

అయిదు ఎకరాలు మెట్ట భూములకు రద్దు చేశామని చెప్పారు. ఈ రెండిటినీ పరిశీలన చేస్తే వారి కంటే వీరు ఎక్కువ సహాయము చేసినట్లు కనిపించినా తక్కువ సహాయము చేశారు.ఇదీ వీరిలో ఉన్న గొప్పతనం. తెలంగాణా ప్రాంతములో 5 ఎకరాల మెట్ట భూమికి కనుక చూస్తే మేక్సిమమ్ రూ. 4 కూడా లేదు. ఏవరేజ్ చూస్తే 50 పైసలు, రూపాయి మీదనే ఎక్కువ కమతాలు ఉంటాయి. రెండున్నర ఎకరాలకు రద్దు చేశారు. తరి సింగిల్ క్రాప్ తీసుకుంటే వెనక డబుల్ క్రాప్ పండేది 15 రూపాయలు కంటె ఎక్కువ ఉండదు రెండున్నర ఎకరాల 11-50 a.m. రైతుకు 15 + 15 + 7 ½—37 ½ అవుతుంది. 20 పర్సంట్ కాంపొనెంట్. 7 రూపాయలకంటె ఎక్కువ కాదు. ఆ రోజున వి.బి రాజుగారు ఇచ్చిన 10 రూపాయల కంటె ఎక్కువా అని అడుగుతున్నాను. ప్రజలకు రెండున్నర ఎకరాలు అని ఆకర్షణ కోరకు చెప్పి తక్కువ లాభం కలిగించిన మంత్రి రెవెన్యూ మంత్రి అని అంటున్నాను. వి.బి. రాజుగారి కంటె కూడ వారు రెవెన్యూ మంత్రిగా ఉండడం చాల లాభం అని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో కొంగ నక్క కధ జ్ఞాపకం వస్తున్నది. నక్క పళ్లెంలో పాయసం పోసి కొంగను దావత్‌కు పిలుస్తుంది పట్టదారు హోల్డింగ్ ఎట్లా ? పట్టదారు అంటే ఎవరు. తెలంగాణలో తమకు తెలుసు. రికార్డు ఆఫ్ రైట్స్ లేవు రసీదులు దొరకవు. 16వ కాలంలో ఎవరైతే ఉంటారో వారికి ఇచ్చినది నష్టగాయకంగా కనబడుతున్నది. ఇట్లా ఇచ్చి అట్లా పుచ్చుకుంటున్నట్లు కనబడుతున్నది. కేవలం ప్రజలను మభ్యపెట్టి ప్రజలలో ఉన్నటువంటి నిరాశ నిస్పృహాలు చూసి అక్కడున్నటువంటి రెవెన్యూ ఆఫీసర్స్ పటేల్ పట్వారీలు ధోకా చేస్తున్నారనే పద్ధతిగా వున్నది. ఈ చట్టం ప్రజలకు లాభసాటి కాదు. ఇదివరకు పది ఎకరాల లోపు భూమి శిస్తు రద్దు అన్నారు. దానికంటె తక్కువ తెలంగాణ ప్రాంతంలో ప్రజానీకానికి ఏ మాత్రం సరిపోదు అని మనవి చేస్తున్నాను. మంత్రిగారు ఈ చట్టాన్ని ఆలోచించి పరశురామనాయుడుగారు చెప్పిన విధంగా- పేమెంట్ అని వెనుకకు సవరణ ఇచ్చాను. రెండున్నర ఎకరాల తరి అంటే తరి అనే చెప్పవలసి వున్నది ఇలాంటి మోసాలలో ప్రజలు పడరు ప్రజల కళ్లు తెరిపించడానికి ప్రతిపక్షాలు పని చేస్తున్నాయి ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నం చేయవద్దు అని మనవి చేస్తున్నామ. అఫిషియల్ ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చి లాభం కలిగేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. చలపతి (పుంగనూరు) :—అధ్యక్షా, ఈ బిల్లులో జాయింట్ పట్టాదారులందరు కలిసి తరి డిక్లరేషన్ యిచ్చారంటే 5 ఎకరాల లోపు వచ్చే వారందరికి శిస్తు మాఫీ జరుగుతుందని చెప్పారు. జాయింట్ పట్టాదారులందరు డిక్లరేషన్ యివ్వమంటే వీలు పడుతుందా? వీలు పడదు. ఒక్కొక్క జాయింట్ పట్టాలో 7 ఎకరాలు, 8 ఎకరాలు ఉండే వారు ఉంటారు. ఇటువంటి సందర్భంలో మనకు దీనివల్ల లాభం లేదు. అని డిక్లరేషన్ చేయడానికి ముందుకు రారు. అందులో 5 ఎకరాలలోపు ఉండే వారందరు డిక్లరేషన్ యిచ్చినా కూడ వ్యర్థం అవుతుంది, జంగారెడ్డిగారు చెప్పినట్లు 10రూపాయలు శిస్తు వరకు మాఫీ చేశారు

అది ఏవిధంగాను ఎవరికి లాభం కలుగజేయలేదు మెట్టభూములు ఉండే వారు కూడ లాభం పొందలేకపోతున్నారు. మన రాష్ట్రంలో జాయింట్ పట్టాలు ఎక్కువగా ఉన్నాయి జాయింట్ పట్టాలో 5 ఎకరాలలోపు శిస్తు ఉండే వారు ఎక్కువ మంది ఉన్నారు. అటువంటి వారందరికి వసతి కలుగజేయలంటే జాయింట్ పట్టావారుఅందరు కలిసి డిక్లరేషన్ యివ్వాలనే పద్ధతి కాకుండా ఏ జాయింట్ పట్టావారు అయినా తనకు ఉండే కమతాన్ని యిత మొత్తం అని 5 ఎకరాల లోపల కమతంగా వచ్చేటట్లు డిక్లరేషన్ యిచ్చారంటే వెంటనే తాసిల్దారు ఆడిక్లరేషన్ కన్‌సిడర్ చేసి చర్యతీసుకొని వారికి యిన్‌సెంటివ్ క్రియేట్ చేసేటట్లు బిల్లులో పొందుపరిస్తే బాగా ఉంటుంది ఆ విధంగా ప్రభుత్వం అదే శిస్తే బాగా ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్.పి వెంకటేశ్వర చౌదరి — అధ్యక్షా, ఈ బిల్లు యొక్క ఉద్దేశం తక్కువ నేల గల వారికి శిస్తు మాఫీ చేయాలి, అని కాని sub section (1) . .. an aggregate amount not exceeding rupees ten towards the land revenue, and the additional land revenue, shall be exempt from the land revenue and the additional land revanue payable in respect of dry lands held hy him. సబ్ సెక్షన్ అట్లాగే పెట్టి సబ్ సెక్షన్ 2 లో రెండున్నర ఎకరాల డ్రైలాండ్ లోపు హోల్డింగ్ గలవారికి శిస్తు మాఫీ చేయడం జరుగుతుంది. అన్నారు. కాని సబ్ సెక్షన్ 1 అలాగే వుంచి 10 రూపాయలు అనిమాక్జిమమ్ ఎమౌంట్ పెట్టి 10 రూపాయల లోపల ఉంటేనే శిస్తు మాఫీ చేయబడుతుంది. అంటే 10 రూపాయల పైన శిస్తు ఉంటే అది మాఫీ చేయబడుతుందో దో క్లియర్ గా లేదు. సబ్ సెక్షన్ తీసివేయాలి. లేదా సబ్ సెక్షన్ 2 అయినా సరిగా పెట్టకపోతే బిల్లు యొక్క ఉద్దేశ్యం సరిగా దు అని మనవి చేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో ఎవరికి 10 రూపాయలపైన పన్ను లేదు. 5 ఎకరాల డ్రైలాండ్ ఉన్న వారికి 10 రూపాయల శిస్తు లేదు నూటికి ఒకరిద్దరికి తప్పితే ఎక్కడా అటువంటి కేసులు వు. ప్రభుత్వం వారు రెండున్నర ఎకరాల వెట్, 5 ఎకరాలు మెట్ట భూమికి శిస్తు మాఫీ చేశాము అంటే ప్రజలంతా సంతోష పడి వారికి శిస్తు త పో తుందని ఆశపడ్డారు గాని ఈ బిల్లు చూస్తే మా జిల్లాలో ఎవరికి ఉపయోగం లేదు బీద రైతులకు బిల్లు వల్ల ఉపయోగం లేదు కాట్టి సెస్సులు మాఫీ చేసే విధానం లేకపోయినా, 5 ఎకరాలు అనేది ఎక్కువ చేసి 10 ఎకరాలు చేస్తే మా జిల్లాలో ఎవరికైనా ఉపయోగం ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి చిన్నమల్లయ్య (ఇందుర్తి) —అధ్యక్షా, ఈ బిల్లు ప్రవేశపెట్టిన వారి ఉద్దేశ్యం ఏదైనా ఉండవచ్చు గాని ప్రజలయొక్క అభిప్రాయం ఏమిటో ఆ అభిప్రాయానికి అనుగుణంగా చూడవలసిన అవసరం వున్నది. రైతాంగం తరపున ప్రభుత్వం వెలిసి రైతుల పాలిట ప్రభుత్వం అని చెప్పుకొనే ప్రభుత్వం శానికి రైతు అన్నదాత, వెన్నెముకలాంటివాడు అని చెప్పుకొనే ప్రభుత్వం అన్నం పెట్టే దాత పైన విపరీతమైన పన్నుల భారం వేసి క్రుంగ దీస్తూ సోషలిష్టు

సంధానమనుసరిస్తున్నామని చెప్పుకొనే దానికి ఏవిధమైన ఆస్కారం వున్నదో నాకు బోధ పడడం లేదు. సోషలిస్ట్ దేశాలు అనుకొనే సోవియట్ దేశంలో రైతాంగం పైన పన్ను లేకుండా సబ్సిడి యివ్వడం జరుగుతోంది. ఇక్కడ రైతాంగం పైన పన్నులు వేసేదానిలో మోసపూరితమైన మాటలు చెప్పి డబ్బులు రాబట్టుకొనే ప్రయత్నం మన ఎదుట కనబడుతున్నది. 5 ఎకరాల కుష్కి, రెండున్నర ఎకరాలు తరికి శిస్తు మాఫీ చేస్తామని ప్రకటించిన తరువాత జనంలోకి వెడితే జనం మమ్ములను ఖచ్చితంగా నిలదీసి నిగ్గదీసి అడుగుతున్నారు మీరు ఎన్నుకొన్న ప్రభుత్వం ప్రకటన చేసినదిగదా ఈనాడు దానిపర్యవసానం ఏమిటీ, ఫలితంఏమిటి అని అడుగుతున్నారు. ఇక్కడ శాసనసభలో ఎన్ని అయినా చెప్పవచ్చు, కాగితాల మీద ఎన్నిఅయినా వ్రాయవచ్చు. ప్రజలలోకి వెళ్లి గమనిస్తే ఆపరిస్థితి బైటపడు తుంది 5 ఎకరాలు మెట్ట, రెండున్నర ఎకరాలు తరికి శిస్తు వరకే మాఫీ చేస్తామని ప్రకటన చేసినందువల్ల ఎవరికి ఫలితం వస్తుందని చూస్తే ఆక్కడ ఉండే పటేల్ పట్వారీలనుదోచుకోమని చెప్పడానికిఆస్కారంఏర్పడుతుంది తప్ప ఈ ప్రభుత్వానికి లాభంలేదు. పేద రైతాంగానికి లాభం లేదు 20 శాతం అని చెప్పి ఆ 20 శాతం కూడ వసూలు చేసుకొన్నటువంటివి ఉన్నాయి. కరీంనగర్ జిల్లాలో అన్ని గ్రామాలలో మొత్తం వసూళ్ళు అయిపోయినాయి, వాపసు యిస్తామని ముఖ్య మంత్రిగారు అంటున్నారు. అది వాపసు యిచ్చే పరిస్థితి లేకుండా వసూలు చేయడం జరిగిందని మీ ద్వారా సవినయంగా మనవి చేస్తున్నాను. రికాసరా అనే పేరుతో రికార్డ్ అఫ్ రైట్స్ వ్రాయమని కరీంనగర్ తాలూకాలో ప్రకటిం చారు. రికార్డు అఫ్ రైట్స్ పేరుతో వందల వేల రూపాయలు వసూలు చేశారు పటేల్ పట్వారీలు. రికార్డు అఫ్ రైట్స్ అంటే రికాసరా అనే పేరుతో అన్యాయం జరిగిపోతోంది ఈ అన్యాయాలు అరికట్టాలి. వసూలు చేసిన గ్రామా లలో ఆర్.డి.ఒ కు ఆ లంచగొండి విధానం ఎత్తి చూపిస్తే సుందరగిరి గ్రామానికి ఆర్.డి.ఒ. వెళ్ళి నీవు యిచ్చిన డబ్బును నోట్ చేసుకున్నావా ! లేకపోతే నేను ఎట్లా చర్య తీసుకొనేది అనే వాదన చేస్తున్నారు. రైతుకు మామూలు ప్రభుత్వం యంత్రాంగానికి ఉన్న సంబంధం ఏమిటి అని ఆలోచిస్తే ఎక్కడా ఆ ఆలోచన తోచడం లేదు. ఒక వైపు ప్రోత్సహిస్తున్న విధానం. మరొకవైపు 5 ఎకరాలు కుష్కికి రెండున్నర ఎకరాలు తరికి శిస్తు మాఫీ చేస్తున్నాము అనేది మోసం కాకపోతే దగా కాకపోతే ఎవరికి న్యాయం జరుగు తోంది ? ఎవరికి న్యాయం జరగడం లేదు. రికార్డు అఫ్ రైట్స్ విషయంలో ప్రభుత్వం యీ చట్టాన్ని సక్రమంగా అమలు జరపాలి. పన్నెండేడ్లు ఖబ్జా క్రింద వుంటే గుర్తించాలని కోర్టు తీర్పులు వున్నాయి, కాని, వాటిని పరిగణనలోనికి తీసుకోవడం లేదు. మేము పన్నెండేళ్లు వున్నా, పదిహేనేళ్ళు వున్నా గుర్తించమని అంటున్నారు. ప్రభుత్వం పేద ప్రజలకు ధోకా యివ్వడం కాకుండా వారికి రక్షణ చేకూర్చే విధంగా చట్టాన్ని అమలు జరపవలసి వుంది. అలాగే, రెండున్నర అయిదెకరాల విస్తరణం కూడా, ఇది కౌలుదారుకు రాయితీ-యివ్వడం కాకుండా, 12-00 Noon

మొత్తంగా పేద రైతులందరికి లాభం చేకూరే విధంగా, ప్రభుత్వం యింతకు ముందు చెప్పినట్లుగానే, యీ చట్టం ప్రకారం వారందరికి కూడా పూర్తి న్యాయం చేకూరే విధంగా అమలు జరపవలసిందిగా నేను కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఆళ్వార్ దాస్ (విశాఖపట్నం):-అధ్యక్షా, కిందటితడవ గవర్నరు గారి ప్రసంగములోని యీ అభ్యుదయకరమైన యాక్టును తీసుకువస్తామని చెప్పారు. దానిని తీసుకువచ్చినందుకు ప్రభుత్వాన్ని, జనార్ధనరెడ్డిగారిని కూడా నేను అభినందిస్తున్నాను. అయితే, రెండున్నర ఎకరాలు పల్లంగాని, అయిదెకరాల మెట్టగాని అన్నారు. మన రాష్ట్రంలో భూమి అంతా యూనిఫారమ్‌గా లేదు. అందుచేత, ఒక్కొక్క ప్రాంతానికి ఒక కేటగరైజేషన్ చేసి యీ లాండ్ సీలింగ్‌కు సంబంధించి ఎగ్జంప్షన్ యిచ్చారు. అందుచేత, యీ రెండున్నర ఎకరాలను అయిదెకరాలు, అయిదెకరాలను పదెకరాలవరకు చేస్తే కొంత న్యాయం జరుగుతుందని నేను మనవిజేస్తున్నాను. సుందరయ్యగారు లాండ్ రెవిన్యూ కలెక్షన్స్ గురించి చెప్పారు. కాని, యిది ఎబాలిషన్ చేయడం మంచిది కాదు, అది సొల్యూషన్ కూడా కాదు. మన రాష్ట్రంలో యింతవరకు అగ్రికల్చర్ ఇన్‌కం టాక్సు పెట్టినట్లు లేదు, బ్లాకు మనిని వైట్ మనీ చేసుకోవడానికి దీనిని ఒక సోర్సుగా ఉపయోగించుకుంటున్నారు. అగ్రికల్చర్ ఇన్‌కం టాక్సు ఒరిస్సాలో వుంది. లక్షాధికారులు కోటీశ్వరులు బ్లాకును వైట్ చేసుకుని తప్పించుకుంటున్నారు, పేదవారిపై మాత్రం పడుతున్నది. అందుచేత పెద్ద వారిపై యీ ఇన్‌కం టాక్సును వేయమని నేను సూచిస్తున్నాను. అదే విధంగా, యీ వసరును పంచాయితీలకు ఇవ్వడం విషయం కూడా ప్రభుత్వం ఆలోచించాలి. లాండ్ రెవిన్యూ పంచాయితీలకు ట్రాన్స్‌ఫర్ చెయ్యాలి.

ఇంక, యీ భూములకు సంబంధించిన రికార్డ్సు అప్ టుడేట్‌గా లేవు. ఇరవై ఎకరాలున్నవారు వారి తాతల కాలంలో, ఇప్పుడు కొడుకులందరూ కలిసి చేస్తుకుంటూవుంటే దానిని ఒకే ఖండంగా పరిగణించి వారిపై వసూలు చేస్తున్నారు. అది సరికాదు. వారికి, అటువంటి కేసులలో రిఫండ్ చేస్తామన్నందుకు సంతోషం. ఇన్‌కం టాక్సు ప్రవేశపెట్టమని, ఇంకా యీ యాక్టును ప్రోగ్రెసివ్ యాక్టుగా చేయమని, నేను చేపిన సూచనన్నీ కన్సిడర్ చేయమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఆదెయ్య .—అధ్యక్షా, ఈ బిల్లు విషయంలో ఒకటి రెండు సూచనలు మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చి సెలవు తీసుకుంటాను. రెండున్నర, అయిదెకరాల వరకు శిస్తుమినహాయింపు విషయంలో తప్పక శ్లాఘించవలసినదే. కాని, ప్రభుత్వం ఇచ్చే ఆర్డర్సు గ్రామీణ ప్రాంతంలో సరిగా అమలు కావడంలేదు. ఈ విషయం ప్రభుత్వ పక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు చెప్పారు అని గాకుండ ప్రభుత్వం ఇచ్చే ఆర్డర్సు గ్రామీణ ప్రాంతాలలో ఏ విధంగా అమలు జరుగుతున్నాయనేది చూడాలి. ఒక చోట ఇరవై ఎకరాలున్నప్పుడు అన్నదమ్ములంతా యీ శ్లాబ్ క్రింద పంచుకున్నప్పుడు వారికి రెండున్నర ఎకరాలో

ఒక్కొక్కరికి వచ్చినప్పుడు వారికి మినహాయింపు రావాలి. కాని వారికి అక్కడ ఆ విధంగా జరగడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో రెవిన్యూ అధికారులు చాలా భీభత్సం క్రియేట్ చేస్తున్నారు. అందువలన, యాక్టు చేయడంతో సంతృప్తి పడకుండా, గ్రామీణ ప్రాంతంలో పేద వర్గాల వారికి న్యాయం జరిగే విధంగా యిది అమలు జరపడానికి ప్రయత్నించవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజన రావు(మల్లేశ్వరం).- అధ్యక్షా,మన శాసనసభలో కాని,పార్లమెంటులోగాని సభ్యులుగా వచ్చేవారు నూటికి ఎనభై వంతులకు పైగా గ్రామీణ ప్రాంతాల నుంచే, రైతు కుటుంబాల నుంచే వస్తు వుంటారు. కాని రైతు సమస్యలు వచ్చినపుడు, అది వెంగళరావుగారి ప్రభుత్వం గాని, బ్రహ్మానంద రెడ్డిగారి ప్రభుత్వంగాని,చెన్నా రెడ్డిగారి ప్రభుత్వంగాని-ఏ ప్రభుత్వం అయినప్పటికి, రైతాంగ ప్రయోజనాలకు విరుద్ధంగా మాత్రం బిల్లులు వస్తున్నాయి. నేను చాలమంది చిన్న రైతులను కలుసుకుని రెండున్నర ఎకరాల వరకు శిస్తు తీసి వేశారు అని చెబితే వారు ఎంతో సంతోషించారు. ఇది వరకు పంపిణీ చేసుకొని వారు కూడా సహా బిల్లు వస్తుందని తండ్రులు కొడుకులు,అన్నదమ్ములు అంతా పంపిణీ చేసుకున్నారు. మాకృష్ణా జిల్లాలో నీటి తీరువా శిస్తు రు.120,180 వరకు వుంది. ఇప్పుడు జరిగింది ఏమిటి? ఇప్పుడు పెట్టిన బిల్లు ప్రకారం ఆ పైన 20 రుపాయలు మాత్రం తీసి వేశాము అంటున్నారు. దీనివల్ల ఎన్నో కోట్లు నష్టం వస్తుందని చెబుతున్నారు. ఇదేనా పేద రైతు ప్రయోజనాన్ని కాపాడడం అని నేను అడుగుతున్నాను. సుందరయ్యగారు ఈ విషయమై చెప్పారు. ఇన్‌కం టాక్సు కట్టే వారికి 10 వేల రూపాయల ఆదాయం వరకు ఎగ్జెంప్షన్ ఇచ్చారు. టర్నోవర్ తక్కువగా ఉండే చిన్న వర్తకులకు సేల్సు టాక్సు ఎగ్జెంప్షను ఇచ్చారు. క్రొత్తగా పరిశ్రమలు కొన్ని సంవత్సరాల పాటు పన్ను లేదు. ఎలక్ట్రిసిటీ సౌకర్యం ఉంటుంది. భూమి మీద బెటర్‌మెంటు టాక్సు లేదు. ఇంకా ఎన్నో ఉదాహరణలున్నాయి. 12-10 p. m. పేద రైతుల వోట్లతో వచ్చిన ఈ ప్రభుత్వం కనీసం నీటి తీరువను కలుపుకుని ఐనా రద్దు చేసి ఉంటే బాగుండేది. రెవెన్యూ మంత్రి గారు అటు వెళ్లారు కాని యడ్లపాటి వెంకటారావు గారు ఉన్నారు. అయన రైతు బాంధవుడు. రంగాగారి తరువాత అంత పెద్ద నాయకుడు, చెప్పుకోదగిన రైతు నాయకుడు. జనతా పార్టీ అధికారం లోనికి వచ్చిన ఒరిస్సా రాష్ట్రం లోను బీహారు రాష్ట్రం లోను యుపి రాష్ట్రంలోను, రెండున్నర ఎకరాలు మూడెకరాల లోపల పూర్తి మినహాయింపు చేసారు. ఒకరిద్దరు మంత్రులు స్వయంగా అక్కడకు పోయి సంగతులు తెలుసుకుని మన రాష్ట్రంలో అమలు చేస్తే బాగుంటుంది. జనతా పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఉంది. వారి ఎన్నికల ప్రణాళికలో లేకపోయినప్పటికి అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే మంచిది. ఒక వేళ పూర్తిగా అమలు చేయలేక పోయినప్పటికి, ఇంత నష్టాన్ని భరించలేమని వారు అన్నప్పటికి దీనివల్ల ఇంత నష్టం వస్తుంది, అందువల్ల ఈ మేరకు చేయగలమని చెబితే బాగుంటుంది. నీటి తీరువా గురించి చెబుతారు, ఎప్పుడో సర్ ఆర్థర్ కాటన్ కట్టిన ఆనకట్టలు

వాటిపై ఖర్చు చేసినది ఎప్పుడో వచ్చేసింది. మొన్ననే గోదావరి బరాజ్‌కు పోయి చూసాం. 180 సంవత్సరాల క్రితం 15 లక్షల ఖర్చుతో కట్టినది అదో. ఈనాడు చిన్న రైతుల నుంచి వసూలు చేసే పన్నుల ద్వారానే ఆ కాలువల వగైరా మరమ్మత్తులు చేయాలంటే దానిక్రింద ఇచ్చేది చాలా తక్కువ అని చెబుతున్నాను. ప్రతి జిల్లాలోను నీటి తీరువ, భూమి శిస్తు క్రింద ఎంత వసూలు చేస్తున్నారు, అక్కడ ఉండే ఇరిగేషను డిపార్టుమెంటు ద్వారా కాలువల మరమ్మత్తులు మొదలైన వాటికి ఎంత ఖర్చు చేస్తున్నారు అనేది చెప్పవలసిన అవసరం ఉంది. నీటి తీరువను సెస్సులను అట్లాగే ఉంచి ఏదో రద్దు చేస్తామని చెప్పడం నేతి బీరకాయలో నెయ్యి ఉందనడం, పెరుగు తోటకూరులో పెరుగు ఉందనడం వంటిదని చెబుతున్నాను. ప్రచారానికి ఉపయోగపడేదే తప్ప రైతులకు సహాయం చేయదు. రెండు రోజులు వ్యవధి తీసుకుని ఐనా ఆలోచన చేసి రైతులకు సహాయపడేట్లు చేస్తే ఆ ఘనత వారే తీసుకోవచ్చు, మేము కూడా వారికి జేజేలు కొడతామని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. లక్ష్మీనారాయణ :— అధ్యక్షా, ఇక్కడ రెండు సవరణలున్నాయి ఐదెకరాల మాగాణి లేదా 10 ఎకరాల మెట్టకు దీనిని మార్చాలని ఒక సవరణ. మాగాణి శిస్తు మెట్టతో పాటు రద్దు చేయాలని రెండవ సవరణ. వీటిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. గతంలో పది రూపాయిల లోపల శిస్తు ఉన్న వారికి మాఫీ చేసారు. అప్పట్లో ఎకరానికి అర్ధ రూపాయి శిస్తు ఉండేది, రు. 10ల లోపల మాఫీ అంటే 10-15 ఎకరాల వరకు మినహాయింపు వచ్చేది. పెంచిన శిస్తు ఐనప్పటికి ఐదెకరాల మెట్ట అంటే రు. 10 ల లోపవే అవుతుంది అంటే వెనుకటి ప్రభుత్వం కంటె బండి వెనుకకు పోతోంది అన్నమాట. అందువల్ల ఐదెకరాల మాగాణి లేదా పదెకరాల మెట్ట రైతులను శిస్తు నుంచి మినహాయించాలని నా మొదటి సవరణ. అందుకు అంగీకారించకాని పక్షంలో రెండవ సవరణ. రెండున్నర ఎకరాల మాగాణికి లేదా ఐదెకరాల మెట్టకు శిస్తు పూర్తిగా మినహాయింపు జరుగుతుందనే ప్రచారం జరిగింది. రైతాంగం అందరూ ఆ విధంగా భావిస్తున్నారు. ఆచరణలో వచ్చేసరికి, శిస్తు వసూళ్ళ లెక్కలు చూచే సరికి, రైతులు నిర్ఘాంతపోయారు. చిన్నకారు రైతులకు మధ్య తరగతి వారి జీవితం కావాలని కూడా నేను అడగటం లేదు. పట్టణాలలో ఛప్రాసీగా ఉండే వారికి వచ్చే జీతమైనా చిన్న కారు రైతులకు వ్యవసాయంలో మిగిలేట్లు చూడాలని మాత్రమే కోరుతున్నాను. రైతు దేశానికి వెన్నెముక అని ఉపన్యాసాలు కొడుతున్నాం. ఛప్రాసీకి వచ్చే ఆదాయమైనా అతనికి రావాలని నేను కోరుతున్నాను. రాజకీయాల కోసం పోకుండా చిన్నకారు రైతుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, ఓట్ల ద్వారా కాకుండా, అందరూ ఏకాభిప్రాయంగా దీనిని బలపరచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. రామారావు :— అధ్యక్షా, రెండున్నర ఎకరాల మాగాణి కాని ఐదెకరాల మెట్ట కాని హోల్డు చేస్తున్న పట్టాదార్ అని ఇందులో ఉన్నది

నరచారు. పట్టాదార్ అనడంలోనే మతలబు ఉందని మనవి చేస్తున్నాను. పట్టా తండ్రి పేరుతో ఉంటుంది. కొడుకులు నాలుగు మంది విడిపోయి ఎవరి భాగాన్ని అనుభవిస్తూంటారు. వారికి ఉండేది ఈ లిమిట్ క్రిందకు వచ్చినా పట్టా తండ్రి పేరున ఉండడం వల్ల వారికి ఈ సౌకర్యం వర్తించదు. ఆంధ్ర ప్రాంతంలో పట్టా డివైడ్ కాకుండానే కుటుంబంలో పంచుకుని అనుభవిస్తూంటారు. వారికి ఈ సౌకర్యం వర్తించాలంటే గ్రామ కరణం, మునసబుల ద్వారా ఎవరి స్వాధీనంలో ఎంత భూమి ఉంటున్నది లెక్కలు తయారు చేయించి వర్తించేట్లు చేయాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు నిరంజనరావు గారు చెప్పిన విషయాలు కొన్ని వాస్తవం. నీటి తీరువ రద్దు కాలేదు వెనుకబడిన ప్రాంతాలైన జగ్గయ్యపేట. నందిగామ రైతులు మాగాణి సాగు చేసుకోకుండానే బెటర్‌మెంట్ టాక్సు కడుతున్నారు. ఇటువంటి వాటిని మంత్రి గారు దృష్టిలో పెట్టుకోవాలి

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు.— అధ్యక్షా, ఒకటి రెండు విషయాలు మాత్రం సభ దృష్టికి తెస్తాను. ఈ రాష్ట్రంలో కాంగ్రెసు-ఐ అధికారంలోనికి వచ్చిన తరువాత ముఖ్యమంత్రిగారు కాని రివెన్యూ మంత్రిగారుకాని చేయబోయే పనులు గురించి పెద్ద ఎత్తున వాగ్దానాలు చేయడం, తరువాత వాటి అమలు విషయం వచ్చేసరికి పొరపాటు జరిగిందనో మా ఉద్దేశం ఇదే అనో చెప్పి వాటిని తగ్గించడం పరిపాటిగా ఐపోయింది. చేయబోయే వాటిని గురించి చెప్పే బదులు ఏదైనా చేసి తరువాత మేము ఇది చేసామని చెప్పండి అని నేను రివెన్యూ మంత్రి గారిని కోరుతున్నాను. నేను ఎన్నికలైన తరువాత నియోజక వర్గంలో ధన్యవాదాలు తెలుపడానికి వెడితే ప్రతి చోట గవర్నరు గారు రెండున్నర ఎకరాలు మాగాణి-ఐదెకరాల మెట్టకు శిస్తు తీసివేసినట్లు ప్రకటిస్తే కరణాలు, మునసబులు మమ్మల్ని మోసం చేస్తున్నారు, పన్ను కట్టాలి అంటున్నారు, నువ్వు శాసన సభ్యుడిగా వచ్చావు, ఈ విషయం చూడమని కోరారు. నేను కూడా ఏమీ చేయలేనని చెప్పవలసిన పరిస్థితి. ఇప్పుడు ఈ బిల్లు తెచ్చారు. మన రాష్ట్రంలో రెండున్నర ఎకరాల మాగాణి కాని ఐదెకరాల మెట్ట కాని ఉన్న పట్టాదారులు సంఖ్య చాలా తక్కువ, లేనే లేరని చెప్పవచ్చు. ఎక్కడనో ఎస్సైన్‌మెంటు ఐన వాటిలో తప్ప మిగతావి అన్నీ జాయింటు పట్టాలుగానే ఉంటున్నాయి. ఇది మిటో తెలియని పరిస్థితిలో రైతాంగం ఉంది. గ్రామ ప్రాంతాలలో చిన్నకారు రైతులకు పేద రైతులకు నిజంగా ప్రయోజనం దీనివల్ల కలగాలంటే మొదట జాయింటు పట్టాలను విడదీసి, ఆ కార్యక్రమం చేపట్టి అందుకు అవసరమైన మెషినరీని క్రియేట్ చేసి ఒక టైం-బౌండ్ ప్రోగ్రాంలో దానిని పూర్తిచేసి, తరువాత ఈ బిలు తెస్తే ఉపయోగంగా ఉండేది. అందరూ జాయింటుగా ఉన్న రేపును ఇవ్వాలంటే జరిగేదికాదని మనవిచేస్తున్నాను. 1-20 p. m.

నిన్న ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఈ రాష్ట్రములో క్రైమ్ రేటు ఇంత పెర్సంటేజి పెరిగింది. ఆ రాష్ట్రములో అంత పెర్సంటేజి పెరిగింది. వా రాష్ట్రములో 90 పెర్సంట్ పెరిగింది. అందువల్ల బాధపడ్డము లేదని అన్నారు.

వాటి వివరాలలోకి పోదలచుకొనలేదు. హార్యానా తీసుకోమనండి. పంజాబు తీసుకోమనండి, రాజస్థాన్ తీసుకోమనండి. మధ్యప్రదేశ్ తీసుకోమనండి. ఈ రాష్ట్రాలలో జనతా ప్రభుత్వము అధికారములోకి వచ్చిన తరువాత 5 ఎకరాల మాగాణి, 10 ఎకరాల మెట్టకు భూమి శిస్తును రద్దు చేయడం జరిగింది. ఒరిస్సా దేశానికి ఆదర్శప్రాయముగా 10 ఎకరాల మాగాణి శిస్తును రద్దు చేస్తూ చర్యలు తీసుకున్నారు వాటితో పోటీ పడదలచుకుంటే మన రెవెన్యూ మంత్రిగారు ఆ విధంగా ముందుకు వచ్చి కనీసం ఈ ప్రభుత్వము యివ్వదలచుకున్న 2 1/2 ఎకరాల పల్లము, 5 ఎకరాల మెట్టకు పూర్తి శిస్తు సెస్సులయె సహా కలిపి రద్దు చేయడానికి చర్య తీసుకుని విజాయితీని నిలబెట్టుకోవాలని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు:— అధ్యక్షా, ఈ బిల్లు చాల ఆశాభంగాన్ని కల్గిస్తున్నది రేడియోలోను, పత్రికలలోను అన్నిచోట్ల ప్రకటనలు చేశారు. మంత్రులు జిల్లాలకు వచ్చినపుడు శిస్తు ఏమీ వుండదు అని ప్రకటనలు చేసి యిప్పుడు చిన్నవారినుంచి కూడ వసూలు చేస్తున్నపుడు ప్రజలకు ప్రభుత్వము మీద వున్న విశ్వాసము సహజముగా ఆ మేరకు పోకతప్పదు. ఒక చేతితో యిచ్చినట్లుగా చూపించి ఇంకొక చేతితో తీసుకునే విధానము బాగా లేదు. ప్రభుత్వము నుంచి చాలమంది న్యాయంగా మాట్లాడుతున్నారు ఈ విషయములో అయినా పునరాలోచన చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వము ఉద్దేశము ఎట్లా వుంది అంటే ప్రభుత్వము దగ్గర డబ్బు లేదు మనది వ్యవసాయ దేశము. భూమి పైన పన్ను వేయకపోతే ఎట్లా సాధ్యమౌతుంది ఇతర రాష్ట్రాలలో తీసివేస్తే తీసి వేయవచ్చు అంటారు. ఇక్కడ మన రాష్ట్రములో భూమి శిస్తు 25 కోట్లు వస్తుంది. ఇతరత్రా రిసోర్సెస్ పెంచుకుంటామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇతరత్రా సోర్సెస్ వున్నాయి. చిన్న రైతులకు యిచ్చే కన్‌సెషన్ కాస్త పూర్తిగా యివ్వకుండా రైడర్స్ పెట్టి లేకుండా చేయడం సమంజసముగా కన్పించడం లేదు. ఈ 25 కోట్లు ఇతరత్రా తెచ్చుకొనలేమనుకొంటే గ్రేడెడ్ టాక్స్ వేయండి, లాండ్ రెవెన్యూ సర్చార్జి పెట్టండి. 5 ఎకరాల పల్లము, 10 ఎకరాల మెట్ట వున్నవారిపైన గ్రేడెడ్ టాక్స్ ఎందుకు వేయకూడదు? సీలింగ్ ఆక్టు వచ్చినిప్పటికి ఇంకా చాలామంది వున్నారని తెలుసు. అందువల్ల యిచ్చిన కన్సెషన్ చిన్న రైతులకు లేకుండా చేయడం బాగా లేదని మనవి చేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాలో చెరుకు వేసుకొంటే పూర్వము బాగుండేది. ఇప్పుడు రెడ్‌రాట్ వంటి తెగుళ్ళవల్ల దిగుబడి తగ్గిపోయింది. బెల్లానికి రేటు లేదు. షుగర్‌కేన్‌కి రేటు లేదు. తీవ్రమైన యిబ్బందులు పడుతున్నపుడు కాస్త కన్సెషన్ యివ్వకపోతే ప్రజలు చాల బాధపడతారు. విమర్శ చేస్తారు. విశాఖ జిల్లా ప్రత్యేకంగా ఎస్టేటు ప్రాంతము. అక్కడ లెక్కలు లెవు. జాయింట్ పట్టాల విభజన కాలేదు. ఏ రైతు ఎంత శిస్తు చెల్లించాలో తెలియదు. జాయింట్ పట్టాలు డిక్లరేషన్ చేయాలంటే, ఏమి చేస్తే వీరందరికి అవకాశము వస్తుంది చెప్పాలని మంత్రిగారు అన్నారు. 14 అక్కౌంట్ అని వుంటుంది. ఆ అక్కౌంట్ క్రింద ఆసామీ వారీగా వున్న లెక్కలు తీసుకొనవచ్చు. ఒక్క

విశాఖ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తముగా క్లాస్ 8 సోర్సెస్ క్రింద అడిషనల్ వెట్ ఎసెస్‌మెంట్ వేశారు. 8 మాసాల లోపల వున్న నీటి వనరుల వేటికి అడిషనల్ ఎసెస్‌మెంట్ వేయము అన్నారు. చిన్న చెరువుల దగ్గర నుంచే ఏ మాత్రము నీరు పారినా శారదా, వరాహా, తాండవ కాలువలు అనేకము వున్నాయి. అక్కడ 8 మాసాల కంటె ఎక్కువ కాలము నీరు వుండదు. క్లాస్ 8 సోర్సెస్ క్రింద కూడ మినహాయింపు లేకుండా వేయడం ఏమి న్యాయము ? మరొకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. పేదవారికిచ్చే సౌకర్యాన్ని సక్రమ పద్ధతిలో అందచేసి పేదవారికి సౌకర్యాన్ని కలుగచేసినదనే భావాన్ని కల్గించాలని కోరుతున్నాను.

శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి) :— అధ్యక్షా, చాల మౌలికమైన మార్పు తీసుకురావడంకోసము ఈ సవరణను చేస్తున్నారు. దానికి ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను రైతులమీద అభిమానముతో అన్ని పార్టీలవారు ఈ మార్పును సమర్థిస్తున్నారు. రెండున్నర ఎకరాల పల్లము 5 ఎకరాల మెట్టకు శిస్తు రద్దు చేస్తున్నామంటున్నారు గ్రామముతో రెండున్నర ఎకరాలు వున్న రైతు అక్కడే వుండి నాగలి భుజాన వేసుకుని నానా శ్రమలు పడి సాగు చేస్తూ వుంటాడు. పట్టణాలలో 3 మేడలు, 6 కార్లు, 9 బస్సులు వున్నవారు అంత కంటె ఎక్కువ లాభాన్ని పొందగలుగుతున్నారు. ప్రతివారు రైతు అంటున్నారు. గ్రామములో ఉండి వ్యవసాయము చేసుకుంటూ అక్కడ శ్రమపడే వారు ఒక రకము. రైతులుగా అక్కడ వ్యవసాయము పెట్టుకుని పట్టణాలలో పరిశ్రమలు పెట్టుకుని నడిపిస్తున్న రైతులు కూడి వున్నారు. లాభాలు పట్టణాలలో వున్నవారు పొందుతున్నారు కరణాలు, మునసబులలో అన్ని పార్టీలకు చెందినవారు వున్నారు. హర్యానాలో అట్లా చేశారు అని వెంకయ్యనాయుడు గారు చెప్పారు అక్కడ పోయిన గవర్నమెంటు పట్టాలు విడదీసి సిద్ధముగా వుంచారు. ఇక్కడ పూర్వము వున్న ప్రభుత్వాలు చేయలేకపోయినందుకు విచారాన్ని వ్యక్తము చేస్తున్నాను. ఈ శాసనాన్ని చేసిన తరువాత పట్టాలు విడదీసే కార్యక్రమాన్ని చేపట్టి పేదలకు సహాయము చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. 12-30 p.m.

శ్రీ సి హెచ్. కాశయ్య (కొత్తగూడెం) :— అధ్యక్షా, ఈ బిల్లు పైన అనేక మంది సభ్యులు తమ అభిప్రాయాలను చెప్పారు. ఆ అభిప్రాయాలను విన్న తరువాత రెవెన్యూ మినిస్టరు గారు ఏమీ ఆలోచన చేసినట్లు కన్పించడం లేదు. పెద్దలు సుందరయ్యగారు చెప్పినట్లు ఈ బిల్లు మీద చర్చను వాయిదా వేసి ముఖ్యమంత్రిగారినో, వారి మంత్రివర్గ సభ్యులనో కన్సల్ట్ చేసి, ఇక్కడ ప్రతిపక్షము నుంచి ప్రభుత్వ పక్షము నుంచి వచ్చిన సూచనలను దృష్టిలో పెట్టుకుని ప్రయోజనకరమైన కొన్ని సవరణలు తీసుకువస్తే బాగుంటుంది కాని వారు పట్టించుకున్నట్లు కన్పించడం లేదు, ఇప్పటికైనా ఆ రకమైన ఆలోచన చేస్తే మంచిది. ఇటువైపునుంచి అటువైపుకు వెళ్ళిన మన నాయకుడు మంచి సలహాకు ప్రభుత్వానికి యిచ్చారు. వాటిని కూడ దృష్టిలో పెట్టుకోవలసినది

అవసరం ఉంది. పార్టీ మేలు కోరి, మంత్రిగారి మేలు కోరి వారు ఆ సలహా యిచ్చారని అనుకొంటున్నాను ఈ రకమైన కన్సెషన్ యిచ్చారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వము గుర్తించినది అనే ఒక అభిప్రాయము ఆంధ్రదేశమంతా ఏర్పడి వుంది. కానీ ఇటీవల ప్రభుత్వం జారిచేసిన ఉత్తర్వు వల్ల గ్రామ స్థాయిలో, గ్రామాధికారులతో రైతులుమాట్లాడిన సందర్భంలో వారుఅర్థం చేసుకొన్నదానిని బట్టివారిలో అసంతృప్తి ఏర్పడినది. ఇక్కడ దగా చేశారంటే బాధగా వుండవచ్చు. మోసం చేశారంటే కటువుగా వుండవచ్చు. కాని లక్షలాది రైతులు ఇదే మాట అంటున్నారు. ప్రభుత్వం చెప్పింది ఒకటి, ఇచ్చిన ఉత్తర్వు మరొకటి. ఇంతకన్న దగా మరొకటి వుంటుందా, మోసం మరొకటి వుంటుందా అని రైతాంగం అంటున్నది. ఆ మాటలను ఇందిరా కాంగ్రెసు సభ్యులూ వింటున్నారు., ఇతర పార్టీల వారు వింటున్నారు: మంత్రులు కూడా వింటున్నారు. మంత్రిగారు వాస్తవాన్ని దష్టిలో పెట్టుకోవాలి ఈనాటి పరిస్థితులను సైంటిఫిక్‌గా ఆలోచించాలి. ఒకవైపు దేశంలో భూమిశిస్తు రద్దు చేయాలనే ఆందోళన జరుగుతున్నది. ఏదో ఒక రోజు లక్ష్యం చేరుకోవలసివుంది. పూర్తిగా భూమిశిస్తును రద్దు చేసే కార్యక్రమం తీసుకోవలసిఉంది. ఏ పార్టీ ప్రభుత్వంలో వున్నా ఆ ప్రభుత్వం ఈ బాధ్యతను నెరవేర్చవలసివుంది. ఆ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఏ మేరకు ప్రయాణం చేస్తున్నామనేది ఆలోచించాలి. ఇదివరకు ప్రభుత్వం చేసిన వాగ్దానం రెండున్నర ఎకరాల మాగాణికి, అయిదు ఎకరాల మెట్టకు శిస్తు వుండదనే దానిని చిత్తశుద్ధితో అమలు చేయాలి. అప్పుడు ఏది చెప్పకుండా ఇప్పుడు డ్రైకాంపొనెంట్ యింకో కాంపొనెంట్ అని చెబితే ప్రజలు అపార్థం చేసుకోటానికి అవకాశంముంది. కాంపొనెంట్స విషయాల జోలికి పోకుండా ముఖ్యమంత్రిగారు కాని, గవర్నరు గారి ప్రసంగంలో కాని ఏమి చెప్పారో, దానిని ప్రజలు ఏవిధంగా అర్థం చేసుకున్నారో ఆ విధంగా దానిని అమలు చేయాలి. రెండున్నర ఎకరాల మాగాణికి, అయిదెకరాల మెట్టకు భూమిశిస్తు మినహాయింపు ఇవ్వాలి. తెలంగాణా విషయం చూస్తే డ్రైకు 10 రూపాయల లోపు శిస్తు మాఫి చేయడం జరిగింది. ఇప్పుడు అయిదు ఎకరాలని చెప్పడం వల్ల రైతులకు అదనమైన సౌకర్యం ఏమీ కల్గటం లేదు. ఆ భాగానికి సంబంధించి అధికారులతో చర్చించి వాస్తవ పరిస్థితులను తెలుసుకొని, రిపోర్టు పరిశీలించి ఆలోచించవలసివుంది. ఆంధ్రలో గాని. తెలంగాణాలో కాని పై స్థాయిలో మార్పులు జరిగాయికాని గ్రామీణ పరిపాలనా వ్యవస్థలో మార్పులు రాలేదు. మనంచేసిన మార్పులు హైదరాబాదు స్థాయిలో జరిగాయి. ఒక డైరెక్టరు వుంటే ఇంకొక ఇద్దర్ని చేశాము. ఇదివరకు ఒక్క సెక్రటరీయే వుంటే ఇప్పుడు ఎడిషనల్ సెక్రటరి, జాయింటుసెక్రటరీలను వేశాము. హైదరాబాదులో ఇన్ఫ్లుయన్స్ చేయగల్గినవారి కోసం ఇక్కడే మార్పులు తీసుకువచ్చాము ఇప్పుడు తలబరువైంది. కాళ్లు బలహీన పడ్డాయి. ఈ స్థితిలో ఈనాడు ప్రభుత్వం వుంది. గ్రామ

స్థాయిలో మార్పులేదు పటేల్ పట్వారీలు, వారి స్వభావాలు మారలేదు, భూస్వాములూ, వారి స్వభావాలూ మారలేదు. వడ్డీ వ్యాపారులు, వారి స్వభావాలూ మారలేదు. ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురాలేక పోయింది. ఇప్పుడు తెచ్చిన బిల్లు ద్వారా రెండున్నర ఎకరాల మాగాణి ఐదెకరాల మెట్ట గల రైతాంగానికి సహాయము చేయాలని తలపెటారు. దానిని సమగ్రంగా ఆలోచించి రైతుల యిబ్బందులను దూరం చేయాలి. దీర్ఘంగా ఆలోచించి, మంత్రి వర్గంతో, మా సభ్యులతో, అన్ని పార్టీల వారితో మాట్లాడి, అయిదారు రోజులు ఆలస్యమైనా పరవాలేదు, అందరితో సంప్రదించి తిరిగి ప్రవేశ పెట్టండి. ఈ ప్రభుత్వం ఈ రాష్ట్రములోని రైతుల కష్టాలను దూరం చేసిందనే కీర్తి ప్రతిష్టలు తీసుకరండి, అందుకు పునారాలోచించండి అని కోరుతూ సెలవు తీసుకొంటున్నారు

శ్రీమతి ఎం.స్వరాజ్యం :—అధ్యక్షా, రెండున్నర ఎకరాల మాగాణి, అయిదుకరాల మెట్టగల సన్నకారు రైతులకు సహాయం చేయాటానికి ఉద్దేశించిన. ఈ బిల్లు వారికి సహాయ పడకపోగా నష్టం కలిగిస్తుందని మనవి చేస్తున్నారు తెలంగాణాలో పదెకరాల లోపు శిస్తు యిదివరకే రద్దు చేయబడింది మెట్టకు ఎకరానికి రూ. లు 175 పై, లు శిస్తు వుంటే అయిదెకరాల లోపు రద్దు చేస్తామంటే వారికి నష్టం చేసినట్లే అవుతుంది పది రూపాయల లోపు శిస్తు మాఫీ చేసినా ఒక గ్రామములో పట్వారీ అయిదు రూపాయల వరకు వసూలు చేశాడు. దానిపై మేము కలెక్టరుకు దరఖాస్తు పెట్టాము కాని ఇంతవరకు దానిపై చర్య తీసుకోలేదు. ఈ బిల్లు వల్ల కొండ నాలుకకు మందు వేస్తే వున్న నాలుక వూడినట్లు అవుతుంది. ఇప్పుడు మీరు తెచ్చే బిల్లు వల్ల రైతులకు లాభం కలుగక పోగా గత ప్రభుత్వం చేసిన దానిని రద్దు చేసినట్లు అవుతుంది. మీరేదో మేలు చేస్తారనుకొని రైతులు మావెంట పడుతున్నారు. అధికారుల వెంట పడడానికి లేదు, గేట్సు బందు వుంటాయి. పాసు బుక్కులు యిస్తున్నాం యీ చట్టం వస్తుందన్నారు. ఫారాలు అన్నారు, దరఖాస్తులు అన్నారు, తహసిల్దారువద్దకు పోతే మీకు యిచ్చిన ఫారాలు చెల్లవు అన్నారు, అందుకని మీరు చెప్పిన మీ వుద్దేశాన్నే రద్దు చేసుకుంటున్నారు. పాత పది రూపాయలు అమలులో వుంచదలచుకుంటే పది ఎకరాల మెట్ట బేషరతుగా రద్దు చేయవలసి వుంటుంది. అదనంగా యివ్వదలచుకుంటే అయిదు ఎకరాల మాగాణికి యివ్వండి, కాంపొనెంటు అనేది కంపు క్రింద తయారు అయిపోయింది. ఆ కంపును తీసివేయండి. ఇక్కడ మేము చెబితే ప్రతిపక్షాల ఎం ఎల్ ఎ లు విమర్శిస్తున్నా రంటారు. రైతులయొక్క ప్రజల యొక్క వాణి వినాలని చెబుతున్నాను. మీ క్రింద పని చేసే అధికారులు సామ్యంగా అమలు చేసే పద్ధతి చూడండి. ప్రతి ఒకదానికి ఏదో అర్థము వేస్తారు, అందులో ఏదో కిరికిరి పెడతారు. జనాన్ని చిక్కుల్లో పెట్టకుండా రెండున్నర ఎకరాలు, అయిదు ఎకరాల లోపల వున్నవారిని చూడమనండి. మీరు చెప్పిన దానిని అమలు చేయటానికి [illegible] 12-40 p.m.

విషయం మరొకసారి దీర్ఘంగా ఆలోచించండి. పది ఎకరాల మెట్టకు అయిదు ఎకరాల మాగాణికి శిస్తు రద్దు చేసినంతమాత్రాన నష్టం లేదు, అందుకని మేము యిచ్చిన సవరణలను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ బి. టి. ఎల్. ఎన్. చౌదరి (అనంతపురం) :— అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును సమర్థిస్తూ ఒక చిన్న సలహాను మీ ద్వారా చెప్పదలచుకున్నాను. ఆంధ్ర ప్రదేశ్‌లో యితర ప్రాంతాలలో ఏ పద్ధతులలో శిస్తు వసూళ్ళ బాకీ పట్టీలు వున్నవో తెలియదు. గాని మా రాయలసీమలో కులంవారిగా బాకీపట్టి తయారు చేస్తున్నారు. కులం అంటే కాస్ట్ అని కాదు. వారి స్థితిగతులనుబట్టి తయారు చేస్తున్నారు. దానిని బట్టి సన్నకారు రైతులు రెండు సర్వే నెంబర్లలో ఒక రైతు వుండవచ్చు. ఒక కులం పట్టీలో యిద్దరు వున్నప్పుడు పూర్తి మొత్తాన్ని ప్రతి రైతు వద్ద నుండి వసూలు చేసే దౌర్భాగ్యవు అనవాయితీ వస్తుంది. దానిని దారిదోపిడి అంటున్నారు. ప్రతిపక్షాలవారి పారిభాషలో యింకా దూరం పోవచ్చు. ఆచరణలో కలిగే యీ లోపాన్ని తొలగించి సర్వే నెంబరు ప్రకారం బాకీపట్టి తయారు చేసి అమలు చేసే పద్ధతి యీ సంవత్సరము నుండి ప్రవేశపెట్టాలని ప్రార్థిస్తూ యీ సవరణను దయ వుంచి సమోదు చేసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (కమలాపూర్)—అధ్యక్షా, రెండున్నర ఎకరాల తరి అయిదు ఎకరాల మెట్టకు శిస్తు కట్టడానికి సంబధించి శాస్త్రీయమైన పద్ధతులలో నిర్ణయం జరిగింది. అది రెవిన్యూ మినిస్టరుగారికి తెలుసో తెలియదో. ఎందుకంటే ఎకరము క్వాలిటీనిబట్టి అణావారీగా నిర్ణయించడం జరిగింది. మెట్ట కాంపోనెంటు మీద వస్తుందని మంత్రిగారు తమ స్టేటుమెంటులో చెప్పారు. ఇది శాస్త్రీయ పద్ధతికి వ్యతిరేకమైనటువంటిది. ఇది ఏ కోర్టులో అయినా కొట్టి వేయడానికి అవకాశం వుంది, ఏ చట్టాన్ని అయినాతయారు చేసేటప్పుడు సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని చేయాలి. ఏదైనా నౌకరి చేసే అతనికి వేయి రూపాయలు, 800 రూపాయల జీతము వుంటే టాక్స్ పడదు, మరి రెండున్నర ఎకరాల తరి అయిదు ఎకరాల ఖుష్కీవున్నవాడికి యిబ్బంది పెట్టిటాక్స్ వసూలు చేస్తామని సమసమాజం నిర్మాణం చేసే దురంధరులు యీ యాక్టును తెచ్చారంటే శోచనీయం. గవర్నరు స్పీచ్‌లో చెప్పడం, మంత్రిగారు బహిరంగ సభల్లో చెప్పడం ఒకటి, చట్టం తెచ్చేది మరొకటి. చెప్పినదానికి పూర్తిగా విరుద్ధంగా వుంది. అయిదారు సంవత్సరాలలో ఇందిరా గాంధీ హయాములో ఆర్థిక పరిస్థితి దినదినం దిగజారిపోయింది డాక్టరు బి. రాజగోపాల్ of Tamilnadu, Department of Agricultural Economics stated that the real income of farmers had declined over the year. అధ్యక్షా, తమకు తెలుసు. తమరు కొన్ని రైతు సంఘాలకు అధ్యక్షులుగా వున్నారు. రైతు కొనే వస్తువుల ధరలు దినదినం పెరిగిపోతున్నాయి. చిన్న కమతాల రైతుల పరిస్థితి చెప్పనక్కరలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో రెండున్నర ఎకరాలు గల రైతుల లెక్కలు తీస్తే వారంద రి

యివాళ కూలి చేసుకుంటున్నారు. ఆ కూలి చేసుకునే వారి సంఖ్య ఎక్కువగా వుంది. ఇవాళ ఆ ఫిగర్సు తీసుకురాలేదు. నావద్ద వున్నవి. మెట్ట వీట్ లాండ్సు విషయం చూస్తే The administered price of wheat in India was always higher than that of rice, while the opposite was the case in the International market వారు మెట్టమెట్ట అని ఏడుస్తున్నారు. కాని మాగాణి చేసుకునేవారికి రైస్ పండిస్తే ధర రావడం లేదు. మెట్ట ప్రాంతములో మిర్చి, పొగాకులాంటివి పండించుకునే వారికి ఎక్కువ ఆదాయం వస్తుందని ఆల్ యిండియా అగ్రికల్చరల్ ప్రైసెస్ కమిషనువారు కూడ చెప్పారు. ఈ ఫ్యాక్టర్సు అన్నీ దృష్టిలోకి తీసుకోవాలి. అలాగాకుండా మంత్రిగారు ఇన్కం రావడానికి అని సెక్రటరీ చెప్పినట్లు యాక్టు తయారు చేయడం చాలా విడ్డూరంగా వుంది రైతు విప్లవానికి నాందీగా దీనిని జనార్ధనరెడ్డిగారు తెస్తున్నారని, యీ ప్రభుత్వం దీనితో పతనం అయిపోతుందని ఛాలెంజి చేస్తున్నాను.

శ్రీ జయరాములు (వనపర్తి) :—అధ్యక్షా, రెండున్నర ఎకరాల తరి అయిదు ఎకరాల మెట్టగల సన్నకారు రైతులకు భూమి శిస్తు మాఫీ చేయబడుతుందని మంత్రిగారు చెప్పారు, శాసన సభలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. అటువంటిదానిని పురస్కరించుకొని గ్రామాలలో ఇందిరా కాంగ్రెస్ వచ్చిన తరువాత ఏమి చేసిందంటే మొట్టమొదట సన్నకారు రైతులకు భూమి శిస్తు రద్దు చేసిందని చెప్పాము. ఈ సన్నకారు రైతులు ఎవరు? రైతు నిర్వచనం చెప్పాలంటే నాగలి పట్టి దున్నుకున్నవాడే రైతు. రెండున్నర ఎకరాల తరి, 5 ఎకరాల మెట్ట గల రైతులు అందరు ఎవరితోను దున్నించేవారు కాదు, స్వంతంగా నాగలి పట్టి పండించుకునే రైతులు అటువంటి రైతులకు చేసిన వాగ్దానం. మేము గ్రామాలలోకి పోతూ వుంటే శిస్తులు వసూలు చేస్తున్నారు. ఎందుకు వసూలు చేస్తున్నారని అడిగితే. వసూలు చేయకూడదు అని ఏ విధమైన ఉత్తర్వులు లేవని అధికారులు చెబుతున్నారు. శాసనసభలో ఆ రకంగా పాసు చేశాము. భూమి శిస్తు రద్దు చేశాము. వసూలు చేయడం న్యాయం కాదని కలక్టరుకు తహసిల్దారుకు చెప్పాం. సాంఘిక సంక్షేమ మంత్రిగారు వసూలు చేసే సమయములో అక్కడికి వచ్చారు ఏమిటీ మంత్రిగారు, వీరు వసూలు చేస్తున్నారు మనం చేసిన వాగ్దానానికి భంగకరంగా వుంది, యిది ప్రభుత్వాన్ని అపకీర్తి అపహాస్యం చేసే చర్య, మీరైనా చూడండి అంటే వారు నోటు చేసుకున్నారు. రంగారావుగారు వచ్చారు. వారికి చెప్పాము. వెళ్ళి రెవిన్యూ మినిస్టరుగారితో ముఖ్యమంత్రిగారితో చెప్పి తొందరగా అమలు చేస్తామని చెప్పారు. ఈ రోజు యీ ప్రకారము చట్టం తీసుకు వచ్చామంటే ప్రజలలోకి వెళ్ళి ఏమని చెప్పగలము. ఏమని అంగీకరించడం? చెప్పిన మాటను వాపసు తీసుకుంటామా? అది న్యాయం కాదు. కాబట్టి యీ చట్టం తెచ్చే బదులు రెవిన్యూ మినిస్టరుగారు పునరాలోచన చేసి ఓటింగు పెట్టకుండా సరయిన వ్యవధి తీసుకొని న్యాయం చేకూర్చాలని మనవిచేస్తున్నాను హౌస్‌లో ఓటింగు పెడితే పార్టీ డిసిప్లిన్ ప్రకారం ఓటు చేయాలి. ఇప్పుడు చేస్తే అన్యాయం అవుతుంది. ఈ బిల్లును ఈ రోజు పెట్టకుండా, కొంతకాలం [illegible]

మరొకసారి పునరాలోచించి మనం చేసినటువంటి వాగ్దానాన్ని నిలబెట్టుకొనుటకు ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి.— అధ్యక్షా, ఉపన్యాసం అంటే అలాగ

12-50 p.m. ఉండాలి.

శ్రీ పి. నారాయణ మూర్తి(పెద్దాపురం) —అధ్యక్షా, ఇదివరకు గవర్నరు గారి ప్రసంగంలో వాగ్దానం చేసినట్లుగా, మనం ప్రజలలో ప్రచారం చేసినట్లుగా 2 1/2 ఎకరాల మాగాణికి, 5 ఎకరాల మెట్టకు ఉన్న శిస్తును రద్దు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దీనిపై శిస్తు వసూలు చేయరని ప్రజలలో బాగా ప్రచారంఅయింది. అందరూ రద్దు అయిందని అనుకున్నారు. అది ఆచరణలోకి వెళ్ళేప్పటికి మునసబు, కరణాలు 20%మాత్రమే భూమి శిస్తులో తగ్గిందని మిగిలినవి అన్నీ మామూలుగా ఉన్నాయని వసూలు చేస్తున్నారు.అ 20%కూడా తగ్గించకుండా వసూలు చేస్తున్న సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ విధంగా మనం వెనుకకు వెళ్ళడం సబబు కాదు తప్పకుండా దీనిని మనం అమలు జరుపుకోవలసిన అవసరం ఉంది. తూర్పు గోదావరి జిల్లాలోని నా నియోజక వర్గంలో చూస్తే ఎకరానికి 42 నుంచి 57 రూపాయలవరకు మాగాణీ భూమిశిస్తు ఉంది. 42రూపాయలు కట్టవలసిన రైతుకు 8-50 పైసలు తగ్గిందని చెబుతున్నారు. దీనిమీద 33-98 పైసలు శిస్తు, మొత్తం సెస్ లు 15-73 పైసలు, మొత్తం రూ. 49-71 పైసలు వారు చెల్లించాలి. అలాగే 57 రూపాయలు పన్ను ఉన్నటువంటి వ్యక్తికి 11-40 పైసలు తగ్గుతుందని చెప్పారు. మొత్తంమీద 45-60 పైసలు భూమిశిస్తు, 21-09 పైసలు సెలును, మొత్తం 66-69 పైసలు సామర్లకోటలో ఉన్నటువంటి రైతు ఎకరానికి చెల్లించవలసిన అవసరం ఏర్పడింది. ఇదిగాక బ్యారేజ్, మెయిన్ టెనెన్స్ సెస్-ఇవన్నీ ఉన్నాయి. అందువల్ల ఇది సబబైనటువంటిదిగా కనిపించడం లేదు. 200 రూపాయలు నెలకు ఆదాయం ఉంటే ప్రభుత్వం ఉచితంగా ఇళ్ళ స్థలాల సహాయం పొందే అవకాశం ఉందని మనం ఒంగీకరించాము ఈనాడు, కాని ఈనాడు 2 1/2 ఎకరాలు ఉన్నటువంటివారికి నెలకు 200 రూపాయలకన్నా తక్కువ ఆదాయం వస్తుంది తప్ప అంతకన్నా ఎక్కువ వస్తుందని ఆశించడానికి వీలులేదు. ఏ రూపేణా చూసినా 2 1/2 ఎకరాల లోపు మాగాణికి, 5 ఎకరాల మెట్ట భూముకి శిస్తు ఉండడం న్యాయం కాదు. గత మార్చిలో గవర్నరుగారి ప్రసంగంలో చెప్పినట్లుగా, ఆగస్టులో బడ్జెటులో చెప్పినట్లుగా, రెవిన్యూ డిమాండు లో రెవిన్యూ మంత్రిగారు చెప్పినట్లుగా 2 1/2 ఎకరాల మాగాణికి, 5 ఎకరాల మెట్టకు శిస్తు రద్దు చేయడం సబబైనది. దానిని తప్పకుండా అమలు చేయడానికి తగు మార్పులు చేయుటకు ఆలోచించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—అధ్యక్షా, ప్రజాభిప్రాయం బయట పడుతున్నది.

శ్రీ పి వెంకట్రావు-అధ్యక్షా, 2 1/2 ఎకరాల మాగాణికి 20% తగ్గిస్తామని అంటున్నారు. దానివల్ల కలిసి వచ్చేది డ్రెయినేజి సెస్ కూడా ఉంటే 20 రూపాయల కన్నా ఎక్కువ ఉండదని అనుకొంటున్నాను. ఇది మైనస్ చేయు

డానికి లెక్కలు తయారు చేయడానికి ఇబ్బంది ఉంటుంది. 2 1/2 ఎకరాల వారికి ఫ్లాట్ రైట్‌గా టాక్సు లేదు అన్నాము కనుక టాక్సు మినిమంగా అర్థ రూపాయ లేక రూపాయి పెట్టుకొని చేసుకోవాలని అనుకున్నాము కనుక దానిని రెవిన్యూ మంత్రిగారు పునరాలోచించాలని కోరుతున్నాను. ఇది అపోజిషను వారు చెప్పారని, కాంగ్రెసు-ఐ వారు చెప్పారనేది కాకుండా ఇది పునరాలోచించాలని మనవి చేసున్నాము. I hope that wisdom will prevail. I beg on behalf of myself and on behalf of Congress (I) to postpone it.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, ఇప్పుడు స్వపక్ష పరపక్షాలనుంచి దీనిని విత్‌డ్రా చేసుకోమని చెబుతున్నారు. మంత్రిగారు దీనిని తప్పకుండా కన్సిడర్ చేస్తాము అంటే ఏకగ్రీవంగా పాస్ చేయవచ్చు కదా. గిట్టుబాటు కాని కమతాల పైన పన్ను తీసివేయాలనే విషయం ఈనాటిది కాదు వారు కొంచెము చరిత్ర ఆలోచన చేస్తే తెలుస్తుంది. ఇది ఎప్పటినుంచో ఉంది. కరాచీ కాంగ్రెస్ నుంచి కూడా వస్తున్నది. పదేపదే ప్రభుత్వాలన్నీ గిట్టుబాటు కాని కమతాలను పన్నునుంచి మినహాయించాలనే విషయం ఉంది. ఇక్కడ 2 1/2 ఎకరాల మాగాణి. 5 ఎకరాల మెట్టకు శిస్తు తీసివేస్తామని అన్నారు, అందరూ సంతోషించారు. చివరకు గారడీగా కనిపిస్తున్నది. ఇప్పుడు గ్రామాలలో వసూలు చేస్తున్నారు 2 1/2 ఎకరాలు విభజన చేయలేదు. జాయింటుగా ఉంది కనుక తప్పకుండా మీరు కట్టాలని గ్రామాలలో వసూలు చేస్తున్నారు. వీరు విడగొట్టాలి అంటే చాలా ఖర్చు అవుతుందని అంటున్నారు. కాబట్టి కరణాల దగ్గర అవస్థా ఉంది. 14 అకౌంటు ఉంది. ఈ రెండింటినీ బేస్ చేసి తీసివేయడానికి ఎలాంటి ఆక్షేపణ లేదని మనవిచేస్తున్నాను. అది కూడా మీరు అనుసరించలేని పక్షంలో మీరే ఆ ఫారం తయారు చేసుకొని రైతుల దగ్గరకుపోయి ఫిలప్ చేసి ఇస్తే తప్ప ఏ రైతు పోయి దీనిని ఇవ్వలేడు. ఇది చాలా దుస్సాధ్యమైనటువంటిదని మనవి చేస్తున్నాను. ఈనాడు డ్రయి కంపెట్ ఉంది. అది గత 10 సంవత్సరాల నుంచీ వెట్‌గా చేసుకుంటూ ఉంటే అది రిజిస్టర్డ్ ఆయకట్టు కాదు కాబట్టి మీరు పూర్తిగా చెల్లించవలసింది. 2 1/2 ఎకరాల లోపు ఉన్నాసరే అనేది వస్తున్నది. ఇది చాలా శోచనీయమైన విషయం. దానిని కూడా పరిష్కరించాలని మనవి చేస్తున్నాను. ఒక రైతుకు 10 ఎకరాల భూమి ఉండవచ్చు ఒకచోట 2. మరొకచోట2, ఇంకొక చోట ఎకరం-ఈ విధంగా ఉండవచ్చు. అతను కూడా దీని క్రింద మినహాయించబడుతున్నాడు అది సరైనటువంటిది కాదు అందువల్ల రావలసింది రాబట్టండి. 2 1/2 ఎకరాల లోపు ఉన్నటువంటి రైతులకు, 5 ఎకరాల లోపు ఉన్నటువంటి రైతులకు నీటి తీరువా మొదలైనవన్నీ మొత్తం తీసివేయాలని మనవి చేస్తున్నాను. అందువల్ల నేను ఇక్కడ చేసే సూచన ఏమిటంటే, ఇది రాష్ట్రంలో ఉండే పేద రైతాంగానికి, చిన్న, సన్నకారు రైతాంగానికి సంబంధించినటువంటి అతి ప్రధానమైన విషయము. గ్రామసీమలలో చాలమంది రైతాంగం బాధ పడుతున్నటువంటి ఈ దుస్థితిలో ఇప్పుడు స్వపక్ష పరపక్షాల యొక్క పక్షమన్న విని తప్పనిసరిగా మొత్తానికి 2 1/2 ఎకరాలు, 5 ఎకరాల లోపు ఉన్న

రైతాంగాన్ని పన్నునుంచి పూర్తిగా మినహాయింపు చేసి ఇదివరకటినుంచి ఉన్న కరాచీ తీర్మానం కాలంలో ఉన్న నినాదం-గిట్టుబాటు గాని కమతాలను పన్నునుంచి మినహాయింపు చేయాలి అనే ఆ నినాదానికి రూప కల్పన చేయండి.

1-00 p-m- శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు :—అధ్యక్షా, ఇప్పుడు వచ్చిందల్లా ఒకటే చిక్కు. 2 1/2 ఎకరాలు 5 ఎకరాలు అనే దానిలో ఈ కాంపోనెంట్సు చెడతారని మేము ఎవరమూ ఊహించలేదు. ఈ డ్రై కాంపోనెంటు 2 1/2 ఎకరానికి తీసివేశాము అంటే 10 రూపాయల లోపు శిస్తు అంతా వెనుక తీసివేసిన పద్ధతిలోనే ఉంటుంది. అందుచేత ఇది పునరాలోచన చేయవలసిన అవసరం కన్పిస్తుంది. మేము ఇది తీసివేయమనడానికి కూడా సిద్ధమే. మరి చీఫ్ మినిష్టరుగారు ఒక పరిస్థితిలో మేము ఆలోచన చేస్తున్నాము పూర్తిగా శిస్తు రద్దు చేసేదానికి కూడా అని విశాఖపట్టణం నుంచి ఒక ప్రకటన కూడా ఇచ్చినారు. అది కూడా చదివి ఉన్నాము. ఆ పరిస్థితే వచ్చింది అంటే మరీ మంచిది. మాకు వచ్చిందల్లా ఏమిటంటే మేము రైతు బిడ్డలమే. రైతులకు ఉండే కష్టనష్టాలు అందరికీ తెలిసినవే. ప్రతిపక్షాలకు ఉన్న ఎడ్వాంటేజి మాకు లేనిది ఏమిటంటే మేము ప్రభుత్వ పక్షంలో ఉన్నాము ప్రభుత్వ విధానాలకు కట్టుబడి ఉండవలసిన పరిస్థితులు మాకు ఉన్నాయి. మంత్రరుద్ధ భుజంగంబులు అన్నట్లు మాకు ఇక్కడ పాములు ఉన్నాయి" ఎగరడానికి సిద్ధముగానే. అయితే ఏమిటంటే మంత్ర దండంతో ఆగవలసిన పరిస్థితిని ఉంది. ఇంకొకటి కూడా ఉంది. ప్రభుత్వాన్ని విమర్శించడానికి మేము కొంత ఆలోచన చేయవలసిన పరిస్థితి ఉంది. ప్రభుత్వానికి సోర్సెస్ లేక దివాళా తీసే పరిస్థితి ఉంది అని ఒక ఉపన్యాసంలో మన పెద్దలు అందరూ చెబుతూ ఉంటే వింటున్నాము. అటువంటప్పుడు ఈ సోర్సెస్ అన్నీ పోగొట్టుకోమని చెప్పడానికి మేము సిద్ధముగా లేము. ఉండవచ్చు. ప్రభుత్వానికి ఇబ్బంది ఉంది. అందుకని ఇవి అన్నీ ఆలోచన చేసి మనం ప్రజలకు ఏమి వాగ్దానం చేసినామో దానికి వ్యతిరేకంగా జరగకుండా ప్రజలకు మన దగ్గరనుంచి ఏమి ఆశించినారో దానికి భిన్నముగా కాకుండా మరొక సారి పునరాలోచన చేసి దీనిని ఏమైనా చేయాలి. వాళ్లు చేసుకున్న అర్థము ఇది. అపార్థము కానివ్వండి, సరి అయిన అర్థము కానివ్వండి, వారు ఏ అభిప్రాయంతో మనలను ఊహించి ఆశించినారో దానికి భిన్నముగా జరగకుండా చూస్తే మంచిది అని మాత్రము మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri Ch. Parashurama Naidu :- There is a Constitutional difficulty in this Bill as proposed on a matter of principle in the very Bill itself that one acre of wet is equal to two acres of dry. So, 2 1/2 acres of wet man is equal to 5 acres of dry man. For five acres of dry man, we are reducing the entire rent. While for this 2 1/2 acres of wet man, who is placed on equal footing in the Bill itself on a legal position, he is having the benefit of only 20% reduction. So, it is discrimination which is prohibited by the Constitution between two citizens.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— అధ్యక్షా, ప్రభుత్వం బలహీన వర్గాల యొక్క హరిజనుల యొక్క సంక్షేమం కోసము పాటు పడతాము అని ప్రకటించారు. రెండున్నర ఎకరాల మాగాణీకి 5 ఎకరాల మెట్టకు రెమిషన్ ఇస్తున్నామని ప్రకటించారు, దాని పర్యవసానంగా గ్రామాలలో పేద హరిజనులు బలహీన వర్గాలు యొక్క సంక్షేమానికి పాటుపడతాము అని చేసిన వాగ్దానం విని ఆ వర్గాలు సంతోషించారు. కాని ఈ వేళ మళ్ళీ మంత్రిగారు దానికి ఒక సవరణ తెచ్చి మాగాణీకి 20 శాతమే మేము ఇస్తాము అని ప్రకటిస్తూ ఉన్నప్పుడు ఏ హరిజనులు బలహీన వర్గాలు ఇందిరా గాంధీ గారి పేరుతో ఓటు ఇచ్చారో వారు ఈనాడు ఈ సవరణలను వ్యతిరేకిస్తున్నారు, ఈ నాడు మన రాష్ట్రం యొక్క రెవెన్యూ పద్దు క్రింద రు.30 కోట్లు వస్తుంది. దానిలో ఎప్పుడైనా రెవిన్యూ అధికారులు ఎప్పుడైనా 30 కోట్లు వసూలు చేశారా? ఎప్పుడూ వసూలు చేయలేదు. ఎప్పుడూ 10 కోట్లు మిగిలిపోతున్నాయి. మురిగిపోతున్నాయి. ఆ మిగిలిన వారు ఎవరు? బలహీన వర్గాల ప్రజలు, పేద ప్రజలు మురిగిపోతున్నారు. దాని పైన మిత్తి వేసి పెంచి పెంచి వారి ఖాతాలు పెంచుతున్నారు. కాని వాస్తవంగా చూసినట్లయితే ఈ 10 కోట్లు ప్రతిసారి మురిగిపోతున్నాయి. ఈనాడు పట్టణాలలో ప్రజల యొక్క ఇన్‌కమ్ చూసినట్లయితే గ్రామాలలో పేద హరిజనుల బలహీన వర్గాల యొక్క ఇన్‌కమ్ చూస్తే చాలా తేడా ఉంటుంది. ఇన్‌కమ్ టాక్సు విషయంలో 10,000 వరకు టాక్సు లేనప్పుడు మరి వీరికి పన్నులు రెమిషన్ ఇవ్వకపోవడం సరి అయినదికాదు. 5 ఎకరాల మెట్టకు అయినా కనీసం పన్ను మాఫీ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే ప్రతి ఎకరాకు 6 రూపాయలు, 8 రూపాయలు, 3 రూపాయలు పన్ను కూడా ఉంది. ఇప్పుడు మనం 5 ఎకరాల మెట్టకు 30 రూపాయలకు 18 రూపాయలు ఎగ్జంప్షను ఇనున్నాము. రెండున్నర ఎకరాల మాగాణీకి ఇవ్వక పోవడం సమంజసం కాదు. కాబట్టి కనీసం మెట్ట పన్ను అయినా మాగాణీకి మినహాయింపు ఇవ్వమని కోరుతున్నాను. ప్రభుత్వం ఇచ్చే భూములలో కూడా 5 ఎకరాల మెట్ట ఇచ్చేందుకు, 2 1/2 ఎకరాల మాగాణీ ఇచ్చేందుకు పాస్ చేసింది. కనీసం అటువంటి వారికే రెమిషన్ ఇవ్వమని కోరుతున్నాను. ఆ దృష్ట్యా అయినా ఇది న్యాయమైనది. ఈ ద్వంద విధానంవల్ల లంచగొండితనం పెరుగుతోంది. 20 శాతము అని అంటున్నారు. గ్రామాలలో 20 శాతము ఇస్తున్నారా? ఈ విధానంవల్ల గ్రామాలలో ఇంకా లంచగొండి తనం పెరుగుతుంది. మీరు ఈ విధంగా లంచగొండితనాన్ని ప్రోత్స హిస్తున్నారు. ప్రతిపక్ష సభ్యులే కాకుండా పాలక పక్ష సభ్యులు కూడా అంతరాత్మ ప్రబోధముద్వారా వారు చెబుతున్నారు. కాబట్టి దీనిని రెవిన్యూ మినిస్టరుగారు ఆలోచించాలి

శ్రీ కె. బి. సిద్దయ్య (పుత్తూరు) :—అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారానికి రాగానే మన రాష్ట్రంలో 2 1/2 ఎకరాల మాగాణీకి 5 ఎకరాల మెట్టకు భూమిశిస్తు రద్దు చేస్తామని చెప్పారు. అది చెప్పడానికి ఒకటే ఒక కారణం ఉన్నది.

రైతులలో సన్నకారుగా ఉన్న వారికి బీదలుగా ఉన్న వారికి సహాయం చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నది. ఆ విధంగా చేయడంలో కాంగ్రెస్ పార్టీ-(ఐ) నాయకులు శాసన సభ్యులు మంత్రులు ప్రతి ఒకరు ప్రతి చోట వారు పోయినపుడు ప్రజలకు అన్నిచోట్ల కూడాను మేము 2 1/2 ఎకరాల మాగాణికి 5 ఎకరాల మెట్టకు పన్ను తీసివేశాము అని చెప్పి బహిరంగ ప్రకటనలు లెక్కలేనన్ని చేశారు. అధ్యక్షా, తమకు తెలుసు, 2 1/2 ఎకరాల మాగాణి 5 ఎకరాలు మెట్ట ఉన్న రైతులు సన్నకారు రైతులు, పేదలు, బీదలు అందరూ కూడా నిరక్షరాస్యులు ఎప్పుడైతే భూమి శిస్తు రద్దు చేస్తామని ఈ ప్రభుత్వము ప్రకటన చేసిందో వారు ఏమి అనుకున్నారు అంటే అసలు మనకు ఎలాంటి పన్నులు గాని, నీటితీరువాల గాని సెస్సులు గాని ఏమీ ఉండవు అని వారు భావించారు. కాని కాని ఈనాడు ప్రభుత్వమేమో దానికి వ్యతిరేకంగా ఈ బిల్లును తీసుకువచ్చింది.
1-10 p. m. రికార్డ్సు చూడమని కోరుతున్నాను. మొదటి సమావేశంలో ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు. ఈ ప్రభుత్వం పూర్తిగా సెస్సులను, నీటితీరువానుకూడా రద్దు చేయడానికి సిద్ధంగాఉందని చెప్పారు, ఒక స్పష్టమైన ప్రకటన చేశారు. ఎందుకు భూమిశిస్తు మాత్రమే రద్దు చేస్తున్నారు. సెస్సు, నీటితీరునా ఎందుకు రద్దు చేయడం లేదో ఒక కారణం చెప్పారు. ఏమంటే రైతాంగం తమ భూమిపై హక్కు చూపెట్టడం కోసం ఇవి కావాలని కోరుతున్నారు. కాబట్టి భూమిశిస్తు మాత్రమే రద్దు చేస్తున్నాము. మిగతా రెండూ అట్టేపెడుతున్నాము అని చెప్పారు. వారి ఆశయంగా పూర్తిగా భూమిశిస్తు, నీటితీరువా, సెస్సు రద్దు చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఈ శాసనసభలో ఒక స్పష్టమైన ప్రకటన చేయబడింది. రైతులు భూమిపై తమ హక్కులు తెలుపుకొనడానికి ప్రభుత్వం నుంచి ఒక రసీదు కోరినట్లయితే ఎకరానికి 10 పైసలు పెట్టండి. ఈ విధంగా పెట్టినట్లయితే మెట్టభూమి 5 ఎకరాలు ఉంటే 50 పైసలు, మాగాణీ రెండున్నర ఎకరాలు ఉంటే 25 పైసలు పెట్టండి. ప్రభుత్వం నిజంగా తన మాట మీద కట్టుబడి ఉండి, తన వాగ్దానం నెరవేర్చాలని ఉంటే వాటిని అమలు చేయవలసిన సమయం ఇప్పుడు ఉంది. 10 పైసలు నామమాత్రంగా పన్ను విధించి, మిగతా అన్ని పన్నులు రద్దు చేయండి.

శ్రీ వి. పద్మరాజు (బూరుగుపుడి):—అధ్యక్షా, మిగతా వృత్తుల వారితో పోలిస్తే రైతు పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ఒక ఎకరం వ్యవసాయం చేసే రైతు 5 కుంచాల విత్తనాలు పోయాలి, దానికి 10 రూపాయలు అవుతుంది. దున్నడానికి 80 రూపాయలు, 15 బళ్ళ పెంట పోయడానికి 225 రూపాయలు అవుతుంది. అమ్మోనియాకు 150 రూపాయలు అవుతుంది, ఈ విధంగా లెక్కవేస్తే 784 రూపాయలు ఒక ఎకరానికి పెట్టుబడి అవుతుంది. 15 బస్తాలు పండితే ఇంచుమించు 900 రూపాయలు వస్తుంది. అంటే నికరం ఆదాయం ఎకరానికి 116 రూపాయలు వస్తుంది, పెద్ద రైతుకు కూడా

2500 రూపాయలు లోపు ఆదాయం వస్తుంది మిగతా వృత్తులవారితో పోల్చి చూస్తే రైతు పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. వ్యవసాయం మానేసి ఏ బంట్రోతు ఉద్యోగమన్నా దొరికితే బాగుండుననుకుంటున్నారు. రైతుల దీనావస్థను గమనించి రైతుకు ప్రభుత్వం చేసిన వాగ్దానాలను అమలు చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) — అధ్యక్షా. ఈ బిల్లు ప్రవేశ పెట్టిన ప్రభుత్వం తాము ప్రథమంగా పదవీ బాధ్యత స్వీకరించినప్పుడు రాష్ట్ర ప్రజలకు ఈ ఎసెంబ్లీకి చేసిన వాగ్దానం స్పష్టంగా ఉల్లంఘించిన సంగతి, ఈనాడు చెప్పిన మాటలు అమలులోకి రాకుండా చట్టరూపంలో వారు ఉల్లంఘిస్తున్నట్లు స్పష్టం అవుతున్నది. యదార్థం చెప్పాలంటే ఇటీవలి కాలంలో ఎడిషనల్ పన్ను ప్రవేశపెట్టినప్పుడు నిజాం రాష్ట్రం ఉన్న తెలంగాణా ప్రాంతంలో శిస్తు డ్రైయి ల్యాండుకు 10 రూపాయలు చెల్లించేవాడికి మాఫీ ప్రకటించారు. వారు ఇచ్చిన మాఫీ ఫలితంగా 10 ఎకరాలు భూస్వామికి కూడా శిస్తు చెల్లించే అవసరం లేకుండా పోయింది. ఈనాడు నీరు స్పష్టంగా రెండున్నర ఎకరాలు తరి 5 ఎకరాలు మెట్ట అనుభవిస్తున్న భూస్వామికి మాత్రం ఈ శిస్తు మాఫీ ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ఇంతకుముందు గవర్నర్ అడ్రస్ మీద మాట్లాడుతున్నప్పుడు గౌరవ సభ్యులు జైపాల్ రెడ్డిగారు కూడా ఈ విషయం ప్రస్తావించారు. నిజానికి మనం తలపెట్టినటువంటి ఏ చట్టమైనా ప్రవేశపెట్ట దలచినప్పుడు ఇంతకు పూర్వం అమలులో ఉన్న చట్టాలకు ఇంప్రూవ్‌మెంట్‌గా ప్రజలకు కనిపించాలి. This proposed bill is not an improvement over the old Act. That is my contention, Sir, ఈ ప్రకటన చేసినప్పుడు ప్రభుత్వం మేము స్పష్టంగా మాఫీ చేస్తున్నాము అని చెప్పి ఈరోజు dry assessment conponent plus additional assessment మాత్రం మినహాయించబోతున్నాము అని చెప్పడం ఇది స్వవచనవ్యాఘాతంగా ఉంది. ఇప్పుడు జరుగుతున్న యూనిటీ చర్చలు ఫలప్రదం అయితే రేపు మేము ట్రెజరీ బెంచెస్‌లో కూర్చొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చ లేదని సిగ్గుతో తలవంచుకునే పరిస్థితి కల్పిస్తున్నారు. ఈనాడు మీరు ప్రవేశ పెట్టిన ఈ బిల్లు అభివృద్ధి నిరోధక వాదులకు ప్రాతినిధ్యం వహించే పద్ధతిలో ప్రవేశ పెడుతున్నారు, కనుక మీరు దీనిని ఉపసంహరించుకొని దీనిని సవరించి పునః ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:— అధ్యక్షా, ఇప్పుడు ఇంతమంది శాసనసభ్యులు వారి అభిప్రాయాలు చెప్పినప్పుడు ఇటువంటి బిల్లు సమయంలో ఆ పార్టీ వారు ఈ పార్టీ వారు అంతా కలిసిపోయారు. ఈ బిల్లు ఇప్పుడు వాయిదా వేసి, మా అందరి సలహాలు తీసుకొని ఎవరికి చెప్పితేకుండా తర్వాత పాసు చేస్తే బాగుంటుంది. అందుకు ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

1-20 p. m.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—నిజముగా ఈనాడు చెప్పకోవాలంటే మన శాసనసభలో, ఈ చరిత్రలో చాలా సుదినము. ప్రజలకు సంబంధించిన ఒక

అంశము పైన, అందులోను సామాన్య పేద ప్రజలు, సన్నకారు—చిన్నకారు రైతులు అందులో నూటికి 99 వంతులు హరిజనులు కూడా ఉన్నటువంటి సందర్భము ఉన్నది. వీరికి సంబంధించిన దానిపైన మేము ప్రారంభించిన చర్చ ఆలాగె అధికార పక్షం మంత్రిగారు తీసుకువచ్చిన బిల్లులో ఉన్న చిన్న విషయాన్ని సవరించడానికి మాత్రమే చాలా మంది సభ్యులు మాట్లాడడం, అధికార పక్షం దీనిని స్పష్టముగా గుర్తించుకొని, చాలా స్పష్టమైన భాషలో నిర్ద్వందంగా దీనిని బలపరచడం నిజంగా నాకు, మా పార్టీకి, మా ప్రతిపక్షాలన్నింటికి చాలా ఆనందదాయకంగా ఉంది ఈ సాంప్రదాయం చక్కగా కొనసాగాలని మాత్రమే నేను ప్రారంభములో మనవి చేస్తున్నాను. నిజంగా వారిలో ఈ అభిప్రాయాలు. మాలో ఈ అభిప్రాయాలు వచ్చాయి అంటే వారు, మేము వేరే ఏదో ఆకాశము నుంచే, గ్రామాల నుంచే, ఊడి పడిన వారము కాము. వారు, మేము ఒక గ్రాస్ రూట్స్ నుంచే గ్రామాలనుంచే సన్నకారు, చిన్నకారు రైతుల మధ్య నుంచే వారికి సేవచేస్తూ బ్రతికిన వారము. వారికి సేవచేస్తూ రాజకీయాలలోకి వచ్చిన వారము, కాబట్టి వారి అభిప్రాయాన్ని వారి మనస్సులలో కోర్కెలను ప్రతిబింబించడానికి ఎప్పుడో అధికార వర్గంలో మంత్రి వర్గములో కొంతమంది ప్రజా వ్యతిరేకమైన ప్రభావాన్ని చాలా బలవంతముగా రుద్దడానికి ప్రయత్నము చేస్తే తప్ప సాధారణంగా వారు కూడా దీనిని అంగీకరించి ప్రజాస్వామ్యానికి, ప్రజల అభిప్రాయానికి సహజమైన, న్యాయమైన, సత్యమైన అభిప్రాయం ఈ శాసనసభ. ఏకగ్రీవంగా, ఏకాభిప్రాయకంగా ప్రతిపాదించింది అంటే అందుకు నేను మరల ఒకసారి నా సంతోషాన్ని ప్రకటిస్తున్నాను అయితే ఈ విషయం శాస్త్రీయంగా పరిశీలించవలసినది. అసలు లాండు రెవిన్యూ అంటే ఏమిటి? భూమికి శిస్తు అనే దాన్ని గురించి అందరికి తెలుసు. అందరూ చదువుకొన్నవారే. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా నాలుగైదు సంవత్సరాల క్రితం కె యస్. రాజు అధ్యక్షతన ఒక కమిటీని ఈ భూమి శిస్తు విధానం ఏ విధంగా ఉండాలి. దీనిని పునఃరచన (restructuring) కొరకు ఏర్పాటు చేసింది. వారిని సూచనలు చేయమన్నారు. రాజ్ కమిటీ దేశమంతటా తిరిగారు, మన హైదరాబాదు కూడా వచ్చారు, మేము మాట్లాడాము. అప్పుడు రెవెన్యూ మంత్రిగారు గవర్నమెంటులో లేరు.

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :— అది ఆచరణ యోగ్యము కాదని చెప్పాము.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అది మీరు అనకపోతే......

శ్రీ యన్. జనార్ధనరెడ్డి :—లెజిస్లేషను ఏ స్టేట్ ఇంట్రడ్యూస్ చేయలేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—అందుకే మీరు ముందుకు రండి. ఏ స్టేట్ చేయలేదని ఊరుకుంటే ఎలా. రాజ్ కమిటీ వారు కమతాల మీద పన్ను చేయమన్నారు, భూమి మీద పన్ను కాదన్నారు. భూమి మీద పన్ను వెనుక సామ్రాజ్యవాదుల కాలంలో, అంతకుముందు రాజుల, మహారాజుల కాలంలో వారు తమ స్వంత ఆస్థిని నేను సేద్యము చేసుకొనే రైతును కాబట్టి దానిపైన

పన్ను ఇవ్వవలసిందని పండించిన ధాన్యంపైన 50 శాతమో, 25 శాతమో పంట కళ్లానికి వచ్చి వారు తీసుకుపోయే వారు. ఈ విధంగా యాజమాన్యపు హక్కు, సార్వభౌమాధికారం ఉన్నప్పుడు మేమంతా బానిసలుగా ఉన్నప్పుడు వచ్చినటువంటి సిద్ధాంతము అది. ఆ సిద్ధాంతాన్ని ఎవరు ముందు మారిస్తే వారు మొనగాళ్లు కాని, వారు చేయలేదు అనే పద్ధతి కాకుండా ఒక శాస్త్రీయమైన పద్ధతి చేయండి. ఇందులో మీకు వచ్చేది రు 20 కోట్లు. ఈ రు. 20 కోట్ల కోసం 30 కోట్ల మందిని, 5 కోట్ల కుటుంబాలను ఏడిపించి వారిని నిత్యం రాత్రింబవళ్ళు చిన్న పెద్ద లంచగొండితనాలకు గురి చేయించడం అన్నది సక్రమమైన పద్ధతి కాదు. ఈ కె.యన్. రాజు కమిటీ ఇది పద్ధతి కాదన్నారు. కమతాలు ఏర్పాటు చేయండి. 5, 10 ఎకరాలు మినహాయించి కమతాలు పెట్టండి. 10 నుంచి 25 ఎకరాల వరకు, 25 ఎకరాల నుంచి 50 ఎకరాల వరకు పెట్టండి. లాండు సీలింగు ఆక్టు వచ్చింది కాబట్టి 50 ఎకరాలు మించినవి ఉండవు. కాబట్టి వెట్ కు డ్రైకు సమాంతరాలు ఏర్పాటు చేసుకొని రెండు మూడు అంచెలు పెట్టుకొని కమతాల పైన పన్నులు వేయండి. కమతాలు పెడితే తప్పకుండా మరల అమ్ముకోవడం, కొనుక్కోవడం జరుగుతుంది. ప్రతీ సంవత్సరం పట్టాదారు పాస్ బుక్ లో రికార్డు అవుతుంది. అక్కడికే అక్కడే గ్రామాలలో ఉండే రెవెన్యూ అధికారులు ఆయన యొక్క స్కేలు నిర్ణయిస్తారు. నేను మనవిచేస్తాను కమతాలపైన పన్ను వేస్తే నా అంచనా ప్రకారం రు. 30—40 కోట్ల వరకు వస్తుంది. కమతాల మీద పన్ను వేయండి. ప్రభుత్వానికి డబ్బు కావాలి కదా? ఈ పీడన అనే దుర్మార్గపు సిద్ధాంతము కాదు, ఈ బానిస విధానము కాదు. స్టేట్ కు రెవెన్యూ కావాలి కాబట్టి దానిని అధికం చేసుకోడానికి శాస్త్రీయమైన పద్ధతిలో పేదప్రజలకు ఇబ్బంది కల్గించకుండా ధనవంతుల మీద, వనరులు ఉన్నవారి మీద, బాగా పంటలు పండించే వారి మీద పన్నులు వేయండి. వ్యవసాయ రంగము మీద పన్ను వేయవలసినదే. వ్యవసాయ రంగాన్ని పన్ను నుంచి మినహాయించమని కాదు. వ్యవసాయ రంగములో ద్రవ్యము మూలుగుతూ ఉంటే కాదు, అది దేశానికి ఉపయోగ పడాలి. శాస్త్రీయ పద్ధతిలో చేయమని రాజ్ కమిటీ చెప్పింది. ప్రభుత్వానికి సులభంగా శిస్తు వచ్చే విధంగా గ్రామ కరణాలు చెపితే ఖచ్చితముగా రు. 30 కోట్లు వస్తుంది అనుకుని పాతపద్ధతిని అవలంభించే విధానాన్ని కొనసాగించకుండా దీనిపైన ఆలోచన చేసి ఒక క్రొత్త పద్ధతి పెట్టండి. అలా చేస్తే ఈ ఆంధ్ర రాష్ట్రానికీ, ఈ ప్రభుత్వానికి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రీగారికి, ముఖ్యమంత్రి గారికి క్రొత్త ప్రయోగాన్ని దక్కించుకొనే పద్ధతిలో చేసి కమతాలపైన పన్ను వేస్తే సన్నకారు, చిన్నకారు రైతులకు సౌకర్యాన్ని కల్పించిన పేరు ప్రభుత్వానికి వస్తుంది. దేశానికి కూడా వస్తుంది కాబట్టి మనమంతా కలసి ఈ భూమిశిస్తు విధానములో ఒక మౌలికమైన శాస్త్రీయమైన సంస్కరణను ప్రవేశపెట్టి ఆంధ్ర రాష్ట్రం భారత దేశానికే ఆదర్శవంతం కావాలని నేను మరొకసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కేబినెట్ లో కూర్చోబోతున్నారు. ఈ సమస్యను చర్చించి పార్టీలో కూడా చర్చించండి. దీనిని ప్రజా సమస్యగా గుర్తించి శాస్త్రీయమైన

పద్ధతిలో ఈ సమస్యను న్యాయముగా పరిష్కరించి అందరికి ఆదర్శవంతము కావాలని మరొకసారి కోరుతున్నాను. ప్రతిపక్షముగా మేము చేయకలిగేది ఒక్కటే, మీకు తెలుసు. మా పోరాటాన్ని ఆఖరు వరకు కొనసాగిస్తాము. ఈ న్యాయమైన విషయాన్ని అంగీకరించమని తమ ద్వారా మరొకసారి మనవి చేస్తున్నాను.

1-30 p.m. Mr. Deputy Speaker :—Now the House stands adjourned to meet again at 8-30 a.m. tomorrow.

(The House then adjourned to meet again at 8-30 a.m. on friday the 16th February, 1979).